సంపుటము IV
నెం. 6

6 ఏప్రిల్, 1995,
గురువారము,
(శక సం. 1917,
చైత్రము -16)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక


| | | | పేజీ.నెం. |
|---|---|---|---|
| 1. | సభా కార్యక్రమము<br>ఎడ్జర్న్‌మెంటు మోషన్సును రిజక్టు చేయడం గురించి. | .. | 667 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | .. | 669 |
| 3. | సభా కార్యక్రమము. | .. | 695 |
| 4. | అర్జీల సమర్పణ | .. | 704 |
| 5. | రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకురాబడిన విషయము:<br>విశాఖ, భీమిలి సముద్ర తీరమందున్న 375 ఎకరాల భూమిని ఐ.ఎ.ఎస్. అధికారులకు విక్రయించుటను గూర్చి. | .. | 706 |
| 6. | సభా సమక్షములో ఉంచిన పత్రము | .. | 725 |
| 7. | ప్రకటన:<br>విశాఖ, భీమిలి సముద్ర తీరమందున్న 375 ఎకరాల భూమిని ఐ.ఎ.ఎస్. అధికారులకు విక్రయించుటను గూర్చి ముఖ్యమంత్రిగారి ఛాంబర్సులో సమావేశము ఏర్పాటు చేసిన విషయం గురించి. | .. | 726 |


(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.
1995.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : | శ్రీ మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి |
| | | శ్రీ ఎం. రాజయ్య |
| | | శ్రీమతి వై. సీతాదేవి |
| | | శ్రీ జి. అప్పలసూర్యనారాయణ |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. సైలాస్ |
| | | శ్రీ టి. సుబ్బారావు |
| | | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి.వి. శర్మ |
| | | శ్రీ ఎం.హెచ్. కేశవరావు |
| | | శ్రీ కె. తుల్జానంద్‌సింగ్ |
| | | శ్రీ అహమ్మద్ అతావుల్లా |
| | | శ్రీమతి టి. అంజనీబాయి |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| | | శ్రీ ఎస్. సువర్ణరాజు |
| | | శ్రీ ఖాజా మొయినుద్దీన్ |
| | | శ్రీ ఇ. నరసయ్య |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| చీఫ్ రిపోర్టర్ | | శ్రీ పి. కాశీరాజు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదవ శాసనసభ)

(రెండవ సమావేశము : పన్నెండవ రోజు)

---

గురువారము, ఏప్రిల్ 6, 1995.

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభా కార్యక్రమము

### ఎడ్జర్నమెంటు మోషన్లను రిజక్టు చేయడం గురించి

Mr. Speaker:- Question No. 174, please

(Majority of the Opposition Members stood up at a time seeking permission to speak)

Mr. Speaker:- Whatever you want to raise, you raise after Question Hour. Please all of you take your seats. Please hear me first. Take your seats.

(Shouts of "Allow the Adjournment Motion" from Opposition Members)

Mr. Speaker:- I have not allowed your Adjournment Motions Three Adjournment Motions were rejected. I will read out the three Adjournment Motions. I have disallowed all the three.

1. Adjournment Motion given notice of by Sri M. Kodanda Reddy, Dr. D.L. Ravindra Reddy, Sri D. Nagender and others, regarding Kidnap of Sri K. Subba Rao, Proddutur ..... is rejected.

2. Adjournment Motion given notice of by Sri Ch. Vittal Reddy and others regarding transfer of Commissioner, Hyderabad Municipal Corporation ..... is also rejected.

---

* An asterisk before the name indicates confirmation by the Member.

3. Adjournment Motion given notice of by Sri Ch. Vidya sagar Rao regarding declaration of dates for conducting S.S.C. Examinations immediately, ..... is also rejected.

Let us take the Question Hour now.

Sri Ch. Vidyasagar Rao:- Sir, it pertains to lakhs and lakhs of children .....

(Opposition Members still on their legs)

Mr. Speaker:- If at all you want to say, you say after the Question Hour. Now, I am not allowing. If you submit anything after Questions, I will hear but not now. Please take your seats. Any submission during Zero Hour only but not in the Question Hour. I do not allow anything during Question Hour, please sit down.

(Interruptions)

I do not hear anything. I have disallowed your Adjournment Motions. Please, if you want to say, you say after Question Hour. Take your seats. You raise in the Zero Hour.

(Interruptions)

Sorry I cannot allow. I will allow only after the Question Hour but not now. All the three Adjournment Motions have been disallowed. If you want to say, you say anything after the Question Hour. I am requesting - please take your seats. I am not allowing anybody.

(Shouts of "Home Minister is prepared to reply" from Opposition Members)

I am not allowing even the Home Minister or anybody to reply during the Question Hour. Minister for Finance, Question No. 174

(Interruptions)

Mr. Speaker:- Sorry - I cannot allow. I will allow only during the Zero Hour but not now. Adjournment Motions have been disallowed I have read out the names also, and stated they have been disallowed. If you want to say, you say anything after the Question Hour. I am not allowing ever the Home Minister or any other Minister or anybody to reply during the Question Hour. Mr. Redyanayak please ask your supplementary. Please co-operate with the Chair. After the Question Hour, if you want to say, you say. Don't interrupt the proceedings. Mr. Redyanayak, if you want to ask any supplementary, you may ask otherwise I will go to the next question. I do not allow any Minister to make a statement during Question Hour. Please co-operate with the Chair. I will allow only after Question Hour. With reference to this Question if you want to put a supplementary, you please do so Mr.. Redyanayak.

(Interruptions)

Please hear me first. Your Adjournment Motions have been disallowed. So, there is no question of allowing anything at this juncture. If you want to say anything, I will hear your submission only after Question Hour. Please take your seats. After question hour, I will give you permission to submit anything. Please don't interrupt. The samething can be asked during the Question Hour. Even if the Home Minister is prepared to reply, I am not prepared and I do not allow anybody to announce during the Question Hour. After Question Hour I will give you permission. If you want to discuss you come in another form. Mr. Redyanayak, you please put the question.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్‌కు బొగ్గు రవాణా

95-

*174-శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయవాడ థర్మల్ విద్యుత్ కేంద్రానికి (వి.టి.పి.ఎస్.) నెలకు అవసరమయ్యే బొగ్గు ఎంత;

(ఆ) వాగన్లు అందుబాటులో లేనందువల్ల బొగ్గు రవాణాలో ఏదైనా సమస్య ఉన్నదా;

(ఇ) అయినచో, నిరంతరాయంగా బొగ్గు రవాణా జరగడానికి తీసుకున్న చర్య లేమి?

ముఖ్యమంత్రి తరఫున రెవెన్యూ శాఖామంత్రి (శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు):- (అ) 6x210 మె.వాట్ల విజయవాడ థర్మల్ పవర్ స్టేషనుకు, నూటికి నూరు శాతం ప్లాంట్ లోడ్ ఫ్యాక్టర్ వంతున నెలకు 7 లక్షల, 20 వేల మిలియను టన్నుల బొగ్గు అవసరం అవుతుంది.

(ఆ) వ్యాగన్లు లభ్యంగా లేనికారణంగా బొగ్గు రవాణాలో ఎటువంటి సమస్యలు ఏర్పడటం లేదు. అయితే, ఒరిస్సా రాష్ట్రంలోని తాల్చేరి నుండి బరాంగు వరకు గల సింగిల్ ట్రాక్ ఏర్పాట్ల మూలంగా వ్యాగన్ల రాక పోకలకు కొన్ని సార్లు ఆటంకాలు ఏర్పడుతున్నాయి.

(ఇ) విజయవాడ థర్మల్ పవర్ స్టేషను అవసరాలను తీర్చడానికి వేలుగా బొగ్గు వ్యాగన్ల రవాణా సజావుగా జరిగేటట్లు చూడవలసిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థ, దక్షిణమధ్య, ఆగ్నేయ రైల్వే అధికార్లను నిరంతరాయంగా కోరడం జరుగు తున్నది

శ్రీ డి.యస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ మన దేశములోనే మంచి ఉత్పత్తి సామర్థ్యంగల థర్మల్ స్టేషన్. గత పది సంవత్సరాల నుండి ఎవార్డ్ పొందుతున్నదని గౌరవనీయ ఆర్థిక శాఖామాత్యులుగారు చెప్పడం జరిగింది. కోల్ చక్కగా ఉత్పత్తి చేస్తున్నది. విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్ ఎన్ని మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది? కోల్ అంతరాయం వల్ల విద్యుత్ ఎంత తగ్గింది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవ సభ్యులు అడిగినట్లుగా 23-2-95 వరకు ఒక్కొక్క యూనిట్ 210 మెగావాట్స్ చొప్పున 5 యూనిట్లు పని చేశాయి. 24-2-95 నుండి 6వ యూనిట్ మొదలయింది. మొత్తం కలిసి 7 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు ఉత్పత్తి 100 శాతం ఎఫిసిఎన్సీతో పని చేస్తూ వుంది. ఈ రోజు కోల్ లింకేజి కమిటీ అనేది ఒకటి వున్నది. మూడు నెలలకు ఒకసారి ఆ కమిటీ కూర్చొని ఎంతెంత కోల్ ఇవ్వాలి. మొత్తం ఫయినలైజ్ చేస్తుంది. మొదటి నెల, 2వ నెల, 3వ నెలలో ఇచ్చిన దాని ప్రకారం మొదటి నెలలో 5 లక్షల 4 వేల మెట్రిక్ టన్నులు ఇచ్చారు. 2వ నెలలో 4 లక్షల 82 వేల మెట్రిక్ టన్నులు, 3వ నెలలో 3 లక్షల 43 వేల మెట్రిక్ టన్నులు ఇవ్వడం జరిగింది.

లింకేజి వరకు ఇచ్చారు కాని కొంతవరకు ట్రాన్స్‌పోర్టేషన్ ప్రాబ్లెమ్ వుంది· అధికారులతో మాట్లాడుతున్నాము· కోల్ రాకపోవడంవల్ల ప్రొడక్షన్ మాత్రం తగ్గలేదు· ప్రొడక్షన్ యాక్టివిటీ వుంది.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు (మెట్‌పల్లి):– గౌరవ సభ్యులు రెడ్యానాయక్‌గారు ప్రశ్న వేసేటప్పుడు నిజంగా కోల్ అవసరాన్ని గురించి మాట్లాడారు· బిజినెస్ స్టాండర్డ్స్ క్రింద 17–3–95 నాడు పేపరులో స్పష్టంగా వచ్చింది· ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు, విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్, ముద్దనూరు థర్మల్ పవర్ స్టేషన్ ఈ రెండు కలకత్తా బేస్డ్ ఐ·టి·సి·కి అమ్మడానికి ఉత్తరప్రత్యుత్తరాలు జరిగాయని, ట్రాన్స్‌మిషన్ రైట్స్ డిస్ట్రిబ్యూషన్ రైట్స్ వారికి అప్పజెప్పడం జరిగిందని వార్త వచ్చిందని అన్నారు· ఇది వాస్తవమేనా? ఎందుకంటే బొగ్గు, వీరు ఇవ్వవలసిన అవసరం ఉండదు· వారి బొగ్గు వారే చూసుకుంటారు· ఇది వాస్తవమేనా? ఈ రెండు థర్మల్‌స్టేషన్స్ ప్రైవేటువారికి అప్ప చెపితే అసలు బోర్డు వారికి ఇక చేసేది ఏమీ ఉండదు· అంతేకాకుండా రాష్ట్రములో ఈ రెండు స్టేషన్స్‌ను అమ్మడం అనేది కేవలం రెండు రూపాయల కిలో బియ్యం ఖర్చు వల్ల ఈ డబ్బుతో దానిని పూర్తి చేసుకోవడం కోసం ఇవి అమ్మడం అని వారి ప్రత్యుత్తరాలలో వ్రాత పూర్వకంగా ముఖ్యమంత్రి ఎన్·టి· రామారావుగారు కలకత్తా బేస్డ్ కంపెనీకి తెలియజేసిన మాట వాస్తవమేనా? మంత్రిగారు దీనికి సమాధానం చెప్పాలి· 8·40 ఉ·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– మిత్రులు విద్యాసాగరరావుగారు ఇక్కడ హౌస్‌లో లేరు· నేను మొన్న పవర్ డిమాండ్‌లో మాట్లాడినప్పుడు స్పష్టముగా చెప్పాను· ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డువి ఏ పవర్ ప్రాజెక్టు కూడా అమ్మే పరిస్థితి ఉత్పన్నము కాదు· సభ్యులెవరికి అలాంటి అనుమానాలు పెట్టుకోవలసిన అవసరం లేదు· ఏదో పేపర్లో వచ్చిందని చెప్పడం, విద్యాసాగరరావుగారు ముఖ్యమంత్రిగారి లెటర్ చూసినట్లు అందులో రెండు రూపాయల కిలో బియ్యం కోసం ఈ ప్రాజెక్టును అమ్ముతున్నట్లు వారు చెప్పడం జరిగింది· ఆ లెటర్ చూసినట్లు మాట్లాడుతున్నారు· కాబట్టి, ఆ లెటర్ ఉంటే మాకు కూడా పంపించండి, సంతోషపడతాము· పేపర్లలో వ్రాస్తే వాస్తవాలు కాదు అని కేటగారికల్‌గా, క్లియర్‌గా గవర్నమెంటు స్టాండ్ పదే పదే చెప్పాను· ఎలాంటి అనుమానాలకు తావులేదు· రెండు రూపాయల కిలో బియ్యం కాకుండా, సంక్షేమ కార్యక్రమాలు కాకుండా ప్రొహిబిషన్ ఇంప్లిమెంట్ చేస్తూ కూడా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము· దీనిలో ఏ మాత్రం సందేహం పెట్టుకోవద్దని గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ముఖ్యమంత్రిగారు వ్రాసిన ఉత్తరాన్ని నేను చూసే అవకాశం లేదు· గౌరవనీయులు చంద్రబాబునాయుడుగారు కూడా చూసే అవకాశం లేదు· అది మా ఇద్దరికి దొరకదు· ఈ ఉత్తరం వచ్చినట్లుగా బిజినెస్ స్టాండర్డ్‌లో చాలా స్పష్టముగా రావడమే కాకుండా they have confirmed with certain authorities. ఇక్కడ ఉన్నటువంటి అథారిటీస్ కన్‌ఫర్మ్ చేయడం జరిగింది· రామగుండం బి స్టేషన్ కూడా సంఘీ గ్రూప్‌కి ఇస్తున్నట్లు కన్‌ఫర్మ్ చేసుకొనే వ్రాశారు· ఈ పేపర్లో

వచ్చినటువంటిది వాస్తవం. ఈ సమాధానం ముఖ్యమంత్రిగారు, ఎవరైతే ఉత్తరం వ్రాశారో వారు ఈ రెండు రూపాయల కిలో బియ్యంకు అయ్యే ఖర్చును భరించడం కోసం ఈ పవర్ స్టేషన్స్‌ను అమ్మడానికి సిద్ధముగా ఆఫర్ ఇవ్వడం వారు ఏక్సెప్ట్ చేయడం కూడా జరిగింది. ఈ రైట్స్ కూడా వారికి ఇవ్వడం రాయలసీమలో ముఖ్యంగా ట్రాన్స్‌మిషన్ అండ్ జనరేషన్ రైట్స్ కూడా మొత్తం ఇవ్వడం జరిగింది. మీకు నేను మనవి చేసేది ఏమిటంటే మంత్రిగారు చెప్పినటువంటి సమాధానం వారికి తెలిసినంతమటుకు సరయినదే కావచ్చు. కాని ముఖ్యమంత్రిగారు సభకు వచ్చి దీనిలో స్పష్టం చేస్తే బాగుంటుంది. మొత్తం జాతీయ పత్రికలలో, బిజినెస్ పత్రికలలో చాలా స్పష్టముగా వచ్చింది. ఈ కరస్పాండేన్స్ పడుతోంది దీనిలో ఫ్రీ బిడ్డింగ్ లేకుండా, ఇంక ఎవరికీ అవకాశం లేకుండా ఈ ట్రాన్స్‌మిషన్ లైన్స్‌తో సహా ఇవ్వడం అనేది చాలా ప్రమాదకరమైన విషయం. పవర్ అధికారులకు, మంత్రిగారికి తెలియదు. మంత్రిగారు శాసనసభలో సమాధానం ఇస్తే ఇచ్చినారు. ఈనాడు వందల, వేల మంది ఎలక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించి వివిధ రంగాలలో ఉన్న అధికారులు, అనధికారులు అన్ని క్లాసుల ఎంప్లాయీస్ ధర్నా చేస్తున్నారు. ఈ సందర్భములో మంత్రిగారి simple denial is not sufficient and I request the Hon'ble Minister. ముఖ్యమంత్రిగారి ప్రజెన్స్ సెక్యూర్ చేయండి. Let the Hon'ble Chief Minister answer to this. It is a vital question. మన పవర్ ప్రాజెక్టులు మొత్తం అప్పచేప్పే పరిస్థితి ఉంది. అది చంద్రబాబు నాయుడుగారికి తెలియక పోవచ్చును. కాని ముఖ్యమంత్రిగారి కరస్పాండెన్స్ చాలా స్పష్టముగా ఉంది. దయచేసి ముఖ్యమంత్రిగారితో జవాబు ఇప్పించమని కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విద్యాసాగరరావుగారికి అనుమానం ఏమీ అక్కర లేదు. ముఖ్యమంత్రిగారు ఒక లెటర్ వ్రాశారు జాఫర్ షరీఫ్‌గారికి. కోల్ లింకేజ్ కూడా ఉంది, ఈ ట్రాన్స్‌పోర్టేషన్‌లో చిన్న చిన్న సమస్యలు ఉన్నాయి, అవసరమైతే దీనిలో కొంత లైన్ ఎక్స్‌టెండ్ చేసి ఈ కోల్ ట్రాన్స్‌పోర్టేషన్‌కి ఉపయోగపడే విధంగా రైల్వే లైన్స్ రీఅర్గనైజ్ చేయమని ఒక లెటర్ వ్రాశారు. ఆ లెటర్‌కి విద్యాసాగరరావుగారు ఏమైనా కన్‌ఫ్యూజ్ అవుతున్నారేమో! అది కూడా మీ దగ్గర ఉన్నట్లు నాకు అనిపించడం లేదు. పేపర్లో వ్రాసినది మాత్రము అథారిటీ కాదు, అథెన్‌టిసిటీ లేదు. ఈ సభలోని సభ్యులకు కాని, ప్రజలకు కాని, ఎవరికి ఏ మాత్రం అనుమానం అవసరం లేదు. మా ముఖ్య మంత్రి ఎన్.టి. రామారావుగారు లెటర్ వ్రాయలేదు నేను క్లియర్‌గా చెప్పగలుగుతున్నాను. అంతే కాకుండా ఏ ప్రాజెక్టు కూడా ప్రైవేటు వారికి అప్పగించే ప్రసక్తి ఎరైజ్ కాదని చెప్పి క్లియర్‌గా సభ్యులకు, ప్రజలకు కూడా తెలియజేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- విజయవాడ థర్మల్ స్టేషన్ చాలా అవార్డ్స్ పుచ్చుకుంది. అన్‌ఫార్చునేట్లీ ఇటువంటి ప్రశ్నకు సరయిన సమాధానం రావాలని కోరు తున్నాను. విజయవాడ థర్మల్ ప్రాజెక్టు, ఏ ప్రాజెక్టు ఎక్కడ ఉన్నా కూడా కోల్ స్టాక్స్ వన్ మంత్ మినిమమ్ ఉండాలనే నిబంధన ఉందా, లేదా? ఇప్పుడు ఎన్ని రోజులకు సరిపడే స్టాక్స్ ఉన్నాయో దయచేసి చెప్పమని కోరుతున్నాను. ఎలక్ట్రిసిటీ ప్రాజెక్టులకి అన్నిటికి

కూడా మినిమమ్ వన్ మంత్ స్టాక్స్ ఉండాలని ఉన్నది. ఇప్పుడు ఎన్ని రోజులకు సరిపోయే స్టాక్ ఉంది?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— నాగేశ్వరరావుగారు చెప్పినట్లు వన్ మంత్ స్టాక్ పెట్టుకోవలసిన అవసరం ఉంది. అయితే పోయిన సంవత్సరం ఈ వేగన్స్ వల్ల, ఈ కోల్ వచ్చే దాని వల్ల, కొన్ని సమస్యల వల్ల తాల్చేరి నుంచి రావలసిన కోల్ 3.74 లక్షల మెట్రిక్ టన్నులు మనకు రాలేదు. అదే మాదిరిగా సింగరేణి కోలరీస్ నుంచి 35 వేల మెట్రిక్ టన్నులు రాలేదు. అందువల్ల ఈ రోజు ఏ రోజుకు ఆ రోజు మనము తెప్పించుకోగలుగుతున్నాము. ఆ విధంగా స్టాక్ మొత్తం ఎగ్జాస్ట్ అయింది అయితే ఎఫిషియన్సీ మీరు చూస్తే 94–95లో కూడా 85.24 ఎఫిషియన్సీతో మనము రన్ చేశాము. అదే మామూలుగా సింగరేణి కోలరీస్ 85, 83 ఆ ప్రాంతములో ఎఫిషియన్సీతో రన్ చేస్తున్నాము. వారు ఇచ్చినది మాత్రము మనకు ఎఫిషియన్సీ కాకుండా 80 శాతం ఆ ప్రాంతములో ఇస్తున్నారు ఏది ఏమైనప్పటికి కూడా అన్ని చర్యలు ఏవిధంగా తీసుకోవాలో ఆ విధంగా తీసుకుంటున్నాము. ఇది తాల్చేరు కోల్ మైన్స్‌తో, పోట్లాడుకుంటూ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో టేకప్ చేస్తున్నాము అదే విధంగా వేల్తే ప్రైవేటు కోల్ ఇంపోర్ట్ చేసుకుంటే ఎట్లా ఉంటుందనేది ఆలోచిస్తున్నాము దీనివల్ల అడ్వాంటేజేస్ ఉన్నాయి రేటు మీరు ఆలోచిస్తే ఒక మెట్రిక టన్ను రేటు మనది అయితే రూ. 838 పడుతంది. అయితే లాండెడ్ కాస్ట్ వచ్చి ఇంపోర్ట్ అయితే రూ 2088 పడుతుంది. అందులో కొన్ని ఎడ్వాంటేజెస్ కొన్ని డిజెడ్వాంటేజెస్ ఉన్నాయి. వోలటైల్ మేటర్ అంటే ఇండియాది అయితే 24 శాతం ఉంది, డస్ట్ కాని, ఇవన్నీ కూడా ఉన్నాయి. అదే ఇంపోర్టెడ్ అయితే 3.4 శాతం ఉంటుంది. అంతేకాకుండా డబల్ కెపాసిటీ ప్రొడక్షన్ ఇంపోర్టెడ్ కోల్ అయితే రెండు సార్లు పవర్‌వచ్చే అవకాశం ఉంది. ఇవన్నీ చూస్తే కొంత ఎకనామిక్‌గా కనపడుతోంది. రెండు కూడా సేమ్ రేటు పడే అవకాశాలు ఉన్నాయి. దీనిని కూడా ఎగ్జామిన్ చేస్తున్నాము. అవసరం అయితే కొంత ఇంపోర్టెడ్ కోల్ తెప్పించి ఈ ప్రాబ్లమ్‌ను అధిగమించడానికి అన్ని చర్యలు తీసకుంటున్నామని మనవి చేస్తున్నాము.

శ్రీ పి. నాగేశ్వరరావు:— మంత్రిగారు అల్టిమేట్‌గా ఒక రోజుకు సరిపడే స్టాక్స్ ఉన్నాయని చెప్పారు. ఇది చాలా ప్రమాదకరమైన విషయం. ట్రాన్స్‌పోర్టేషన్ బిల్లుల చెల్లించకపోవడం వల్ల సింగరేణి కోలరీస్ నుంచి బొగ్గు అందించడం లేదనేది ఉంది. దానికి ఏమైనా సరయినటువంటి చర్యలు తీసుకుంటారా? ఇన్‌టైములో బిల్లులు చెల్లిస్తారా, లేదా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:— ట్రాన్స్‌పోర్ట్ బిల్లుల వల్ల అని నేను అనుకోవడం లేదు. ఏది ఏమైనా మా దృష్టికి తెచ్చారు. తప్పకుండా ఏక్షన్ తీసుకుంటాను.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి (నక్రెకల్):— మంత్రిగారు ఇచ్చిన సమాధానములో నెలకు 7 లక్షల 20 వేల మిలియన్ టన్నుల బొగ్గు అవసరమని చెప్పారు. కాని సప్లయి అవుతున్నది 5 లక్షల మిలియన్ టన్నులు ఒక నెలలో, 4 లక్షల మిలియన్ టన్నులు

ఒక నెలలో, 3 లక్షల మిలియన్ టన్నులు ఒక నెలలో అని చెప్పారు. అంటే అవసరాని కంటె సగం వస్తోంది. అసలు తక్కువ వస్తున్నప్పుడు అది ఎట్లా మెయిన్‌టెయిన్ చేయ బడుతోంది? వచ్చిన బొగ్గులో కూడా అసలు లో క్వాలిటీ రావడం వల్ల కరంట్ ఉత్పత్తి తగ్గిపోతున్నదన్న విషయం ప్రభుత్వం గమనించిందా? గమనిస్తే హై క్వాలిటీ బొగ్గు కోసం ఏమైనా ప్రయత్నం చేస్తోందా? ఈ తాల్చేరు నుంచి ఒక లైన్ ఉంది కొంత దూరం అని చెపుతున్నారు. ఇది మనకు రోజూ అవసరమైన ప్రాసెస్. రెండవ లైన్ కోసం కేంద్ర ప్రభుత్వాన్ని కోరారా? కోరితే వచ్చిన సమాధానం ఏమిటి? ఇది రెగ్యులర్ ప్రాసెస్ కాబట్టి రెండవ లైన్ కోసం జరిగిన ప్రయత్నం ఏమిటి?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– గౌరవసభ్యులు చెప్పినట్లు బొగ్గు వల్ల ఇంత వరకు మనము మేనేజ్ చేయగలుగుతున్నాము. కోల్ వల్ల ప్రొడక్షన్ తగ్గలేదు. ప్రొడక్షన్‌ను పీక్‌లో మనము చేయగలుగుతున్నాము. అయితే మన దగ్గర ఉండే క్వాంటిటీ మాత్రమే చాలదు. అన్ని చర్యలు తీసుకొని ఎక్కువగా స్టాక్ పెట్టుకోడానికి ప్రయత్నం చేస్తున్నాము, అది చేస్తామని తెలియజేస్తున్నాను. అంతేకాకుండా ఈ రోజు ఒక్క తాల్చేరు కాకుండా సింగరేణి కోలరీస్ నుంచి ఎక్కువ బొగ్గు ఇవ్వవలసిందిగా అడుగుతున్నాము.
3.50 ఆ వివరాలు ఈ విధంగా ఉన్నాయి. సింగరేణి కాలరీస్‌నుంచి విజయవాడలోని వి.టి.పి.
ఉ. ఎస్.కు అదేవిధంగా కొత్తగూడెం, ముద్దనూరు, రామగుండం, నెల్లూరులోని ఎస్.టి.ఎస్., అదేవిధంగా ఎన్.టి.పి.సి. సూపర్‌థర్మల్ పవర్‌స్టేషన్ వీటికి సింగరేణికాలరీస్ నుంచి బొగ్గుసప్లయి చేస్తున్నారు. ఇవేకాకుండా కర్నాటకలోని రాయచూర్‌కు, మహారాష్ట్ర లోనిన పర్లీకు కూడా సింగరేనికాలరీస్ నుంచి ఇస్తున్నారు. ఒక్కొక్క నెలకు 17 లక్షల 40 వేల మెట్రిక్ టన్నుల కోల్ లింకేజీ పెట్టుకోవడం జరిగింది. సింగరేణి కాలరీస్‌నుంచి మనకు కావలసిన బొగ్గు ఇస్తే అది మనకు చాలా దగ్గరగా ఉంది కాబట్టి ట్రాన్స్‌పోర్టేషన్ ఖర్చు చాలా తగ్గుతుంది. ఒక్కొక్క మెట్రిక్ టన్నుకు ట్రయిన్ ద్వారా అయితే సుమారు 150 రూపాయల చొప్పున ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు తగ్గే అవకాశం ఉంది. ముందుగానే రాయచూర్‌కు మహారాష్ట్రలోని పర్లీకు కమిట్ అయ్యారు కాబట్టి మనకు తాల్చేరునుంచి ఇస్తామంటున్నారు. ఏమైనప్పటికీ ఫిబ్రవరిలో వచ్చేది కూడా మనకు సింగరేణి కాలరీస్ నుంచే వస్తుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని ఇంకా ఎక్కువ ఇవ్వవలసిందిగా కోల్ లింకేజ్ కమిటీని అడుగుతున్నాం. అది కూడా వస్తుందనే ఆలోచన ఉంది, అది వస్తే కొంతవరకు ఉపయోగపడుతుందని తెలియజేస్తున్నాను.

**Mr. Speaker:-** Question No. 96 (417) s postponed at the request of the Member.

### రిజిష్టర్ చేయబడిన యువజన సంఘాలకు గ్రామీణాభివృద్ధి పనులు

97–

*157– శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- పంచాయితీ రాజ్, గ్రామీణాభి వృద్ధి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కాంట్రాక్టర్లకు మారుగా రిజిస్టర్ చేయబడిన యువజన సంఘాలకు గ్రామీణాభివృద్ధి పనులను ఇవ్వాలని ప్రభుత్వం యోచించుచున్నదా.

(ఆ) అయినచో, అందుకు కారణములేమి;

(ఇ) యువజన సంఘాలకు ఇవ్వదలచిన పనుల స్వభావం. విలువ ఎంత?

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి (శ్రీ కరణం రామచంద్రరావు):— (అ) లేదండి.

(ఆ, ఇ) ఈ ప్రశ్నలు ఉత్పన్నం కావు.

శ్రీ వంకా సత్యనారాయణ.— అధ్యక్షా, గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టే పనులను కాంట్రాక్టర్లకు ఇవ్వడం వల్ల కనీసం 30 పర్సెంట్ అయినా దుర్వినియోగమవుతోంది అలాంటప్పుడు గ్రామాలలో రిజిస్టరు కాబడి వున్న యువజన సంఘాల ద్వారా ఆ పనులు చేయిస్తే సక్రమంగా జరిగే అవకాశం ఉంది. ఈ విషయమై గత ప్రభుత్వం ఆలోచించినట్లు పేపర్లలో వచ్చింది. అందువల్ల దాని గురించి ఇప్పుడు పునరాలోచిస్తారా?

శ్రీ కరణం రామచంద్రరావు:— అధ్యక్షా, ఈ వర్క్సును కాంట్రాక్టర్లకు ఇవ్వడం జరగడం లేదు జి.ఓ.ఎం.ఎస్.నెం 589, డేటెడ్ 29.9.89లో క్లియర్‌గా రూల్స్ గురించి తెలియజేయడం జరిగింది. 35 పర్సెంటుకంటే ఎక్కువ కాంట్రిబ్యూషన్ వున్న చోట ఆ పనులను విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీలకు గానీ, గ్రామ పంచాయతీలకు గానీ ఎంట్రస్టు చేయడం జరుగుతోంది 35 పర్సెంట్‌కంటే తక్కువ వున్నచోట, 5 లక్షల పనులు వుంటే వాటిని లేబర్ కాంట్రాక్టు కోఆపరేటివ్ సొసైటీలకు ఇవ్వడం జరుగుతోంది. అలాగే మైనర్ ఇరిగేషన్ వర్క్సు వుంటే ఆయకట్టు దారులకు లేదా గ్రూప్ ఆఫ్ ఆయకట్టుదారులకు ఇవ్వడం జరుగుతోంది. ఇక పి.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ ఐతే డిపార్ట్‌మెంట్ వారు ఎగ్జిక్యూట్ చెయ్యడం గానీ లేక గ్రామ పంచాయతీలకు ఇవ్వడం గానీ జరుగుతోంది.

## రాయలసీమ పేపరు మిల్సును తిరిగి తెరుచుట

98—

*343— సర్వశ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కర్నూలులోని శ్రీ రాయలసీమ పేపరు మిల్సును తిరిగి తెరిచేందుకు ఏదైనా ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, ఎప్పుడు?

ముఖ్యమంత్రి తరఫున ఉన్నత విద్యాశాఖామంత్రి (శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు) :- (అ) అవునండీ. పారిశ్రామిక, ఆర్థిక పునర్నిర్మాణ మండలివారు ఈ కంపెనీని పునరుద్ధరీకరించేందుకు పథకాన్ని పరిశీలిస్తున్నారు.

(ఆ) ముసాయిదా పునరావాస పథకాన్ని తయారు చేయడం జరిగింది. తుది పథకం అందవలసి వుంది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇది చాలా ప్రధానమైన ప్రశ్న. ఎందుకంటే కర్నూలులో ఇప్పటికే అనేక పరిశ్రమలు మూతపడి ఉన్నాయి. రాయలసీమ పేపర్ మిల్ 1989 లో మూతపడింది. దీనిని పునరుద్ధరించేందుకు ఇప్పటికి మూడు సార్లు పథకాలు తయారయ్యాయి. బి.ఐ.ఎఫ్.ఆర్. వారు ఇప్పటికి మూడుసార్లు పునరుద్ధరణ స్కీమ్స్ తయారుచేశారు. కాని గత ప్రభుత్వం కేవలం రాజకీయ కక్షలతో పునరావాస పథకానికి తుది రూపం ఇవ్వలేదు. ఈ ప్రభుత్వం వచ్చాక వీరూ అదే చెపుతున్నారు. ఇప్పుడు మీ ద్వారా నేను అడగదలచుకొన్నది ఏమిటంటే బి.ఐ.ఎఫ్.ఆర్.లో తయారైన పథకానికి అడ్డు కొట్టడం కోసం మళ్లీ ఇప్పుడు ఏ.ఐ.ఎఫ్.ఆర్. తగాదా లేవదీస్తున్నారు. అందువల్ల మన ప్రభుత్వం తరఫున ఒక ప్రతినిధి వర్గాన్ని బి.ఐ.ఎఫ్.ఆర్. మరియు ఎ.ఐ.ఎఫ్.ఆర్ లో పెట్టి అవసరమైతే సెంట్రల్ గవర్నమెంట్ వద్దకు పోయి ఈ ఫ్యాక్టరీని పునరుద్ధరించడానికి తగిన చర్యలు తీసుకొంటారా? ఎందుకంటే 5 వేల మంది కార్మికులు దీనిమీద ఆధారపడి ఉన్నారు. ఇప్పటికే 50 మంది ఆకలితో చనిపోయారు, ఈ ఫ్యాక్టరీలోని వారు 12 మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఈ ఫ్యాక్టరీలో 200 కోట్ల రూపాయలు ప్రజా ధనం నిరుపయోగంగా పడివుంది. అందువల్ల ఈ కంపెనీని తక్షణం తెరవడానికి ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకొంటుంది? ఇక మరొక విషయం ఏమిటంటే గత యాజమాన్యం డబ్బును దుర్వినియోగం చేసిందని బ్యాంకులే చెపుతున్నాయి. కాబట్టి దానిపై విచారణ జరిపించి దుర్వినియోగానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొంటారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఇప్పుడు బి.వి. సత్యసాయి ప్రసాద్ అండ్ ఎసోసియేట్స్‌కు దీనిని బి.ఐ.ఎఫ్.ఆర్. మరియు ఇండస్ట్రియల్ బ్యాంక్‌వారు అప్పజెప్పడం జరిగింది. దాదాపు 142 కోట్ల 77 లక్షలతో దీనిని రివైవ్ చేయడానికి సత్యసాయి ప్రసాద్‌గారికి అప్పగించడం జరిగింది. ఇందులో ప్రమోటర్‌గా వున్న వసంతగుప్తాగారు మళ్లీ అప్పీలుకు పోవడం జరిగింది. ఆ అప్పీలు పరిశీలనలో వుంది. దానిని త్వరలోనే డిస్మిస్ చేసి సత్యసాయి ప్రసాద్‌గారికి అప్పగించడం జరుగుతుంది. సత్యసాయి ప్రసాద్‌గారు కూడా 8 కోట్ల రూపాయలు డిపాజిట్ చేసి డిసెంబరులో ఎంప్లాయీస్‌కు 50 లక్షల రూపాయల మేరకు పేమెంట్స్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యలను తీసుకొంటున్నాం. ఈనాడు సత్యసాయి ప్రసాద్‌గారు ముందుకు వచ్చారు కాబట్టి, రివైవల్ స్కీమును వారు ఒప్పుకొన్నారు కాబట్టి వారికి అప్పజెప్పేందుకు ప్రభుత్వ పరంగా ఏమేమి చర్యలు తీసుకోవాలో తీసుకోవడం జరుగుతోందని గఫూర్‌గారికి తెలియజేస్తున్నాను. ఎందుకంటే లోక్ సభ ఎన్నికలప్పుడు ఎంప్లాయీస్, వర్కర్స్ ఇబ్బందులు

వారూ, నేను స్వయంగా చూశాం. వారు చెప్పిన విషయాలు వాస్తవమే. ప్రభుత్వపరంగా ఏమేం చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకొనేందుకు ప్రభుత్వం వెనుకాడదని తెలియ జేస్తున్నాను.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):— అధ్యక్షా, రాయలసీమ పేపర్ మిల్ ఎప్పుడు మూత పడింది? అందులోని కార్మికులకు ఎన్ని నెలల జీతాలు ఇవ్వవలసి ఉంది? కార్మికులు నష్టపోకుండా ఆ పేపర్ మిల్‌ను తిరిగి తెరవడానికి మీరు ప్రయత్నిస్తున్నప్పుడు, వారి కుటుంబాలకు మీరు చెల్లించవలసిన బకాయీలు చెల్లిస్తారా? ఇక దీని వ్యవహారం ఆర్థిక పునఃనిర్మాణ మండలికి ఎప్పుడు పంపించారు? దీని పునరుద్ధరణ గురించి ఎంత కాలం నుంచి పరిశీలన చేస్తున్నారు? ఇక మేనేజ్‌మెంట్ వారు డబ్బు దుర్వినియోగానికి పాల్పడడం జరిగింది, మిస్‌యూజ్ అయిన ఆ ఎమౌంట్‌ను ఆ వ్యక్తుల నుంచి రాబట్టడానికి మీరు ఎటువంటి చర్యలు తీసుకొన్నారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:— అధ్యక్షా, మిల్లు 1989 నవంబరులో మూత పడింది. ఇక వారు చెప్పినట్లు ఇంతకుముందు ఎంప్లాయిస్‌కు చెల్లించవలసిన డ్యూస్ 2 కోట్ల 25 లక్షల రూపాయలు వుంటే క్రొత్తగా వచ్చినతను డిసెంబరులో 50 లక్షలు ఇచ్చారు. ఆఫీసర్స్‌కు, సూపర్‌వైజర్స్‌కు ఇవ్వలేదు, కాని వర్కర్స్‌కు మాత్రం డిసెంబరులో 50 లక్షలు ఇచ్చారు. ఆర్థిక, పునఃనిర్మాణ సంస్థ, బి.ఐ.ఎఫ్.ఆర్ వారు 26—10—89న ఒక పర్యాయం మీట్ అయ్యారు, మళ్లీ ఐ.డి.బి.ఐ. వాళ్లను ఆపరేటింగ్ ఏజెన్సీగా 26—10—89న పెట్టారు. ఫస్ట్ స్కీమ్ బల్లాపూర్ ఇండస్ట్రీస్‌కు 25—3—92న శాంక్షన్ అయింది. అయితే వసంత గుప్తాగారు అప్పీలుకు పోయినందువల్ల లేట్ అయిన కారణంగా వారు వెనక్కుపోయారు. మళ్లీ 1994 సెప్టెంబరు 30వ తేదీన రీఅడ్వర్‌టైజ్ చేసి వీరికి, అంటే సత్యసాయి ప్రసాద్‌గారికి దీనిని అప్పగించడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):— అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో ఈ సమస్యను తొందరగా పరిష్కారం చేస్తామన్నారు. గతంలో ఈ మిల్లు పునరుద్ధరణ కోసం ఆందోళన జరిగితే తెలుగుదేశం పార్టీ భాగం పంచుకొన్న విషయం మీకు తెలుసు.. గఫూర్‌గారు పరిస్థితి తీవ్రతను చెప్పారు, కొందరు చనిపోయారని కూడా చెప్పారు. పరిస్థితి అంత తీవ్రంగా వుంది. అందువల్ల నేను అడిగేది ఎప్పటిలోగా ఈ మిల్లును పునః ప్రారంభిస్తారు? బి.ఐ.ఎఫ్.ఆర్.కు గాని, ఎ.ఐ.ఎఫ్.ఆర్.కు గాని మన ప్రతినిధి ఇన్ టైంలో పోవడం లేదు. తొందరగా ఆ మిల్లును తెరిపించడానికి ప్రయత్నించడం లేదు. గతంలో ప్రధాన మంత్రిగారు వచ్చినప్పుడు ఈ మిల్లు విషయంలో వాగ్దానం చేశారు, అయినప్పటికీ ఆ ప్రభుత్వం పోయేవరకూ ఏమీ జరగలేదు. మళ్లీ మీరువచ్చి మూడు మాసాలకు పైగా అయింది. ఈ సమస్య పరిష్కారానికి ఒక ప్రతినిధిని కేటాయిస్తారా? బి.ఐ.ఎఫ్.ఆర్.తో సంప్రదించి, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో ఒత్తిడి చేసి ఈ సమస్య త్వరగా పరిష్కారం చెయ్యడానికి గాను ప్రతినిధిని ఎప్పటిలోగా కేటాయిస్తారు?

9-00 ఉ.

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:– వారు చెప్పింది వాస్తవమే. గఫూర్‌గారు, నేను 15 రోజులు అక్కడ తిరిగాము. ఆ ఎంప్లాయీస్‌ను కలుసుకున్నాము. వారు చెప్పినట్లు ఆకలి చావుల విషయం వాస్తవమే. అందులో పొరపాటు లేదు. అవసరమైన చర్యలు తీసుకుంటున్నాము. సత్యసాయి ప్రసాద్ రు. 8 కోట్లు డిపాజిట్ చేశారు. రు. 50 లక్షలు పేమెంట్ చేశారు. వారు కూడా మాస్తున్నారు. ప్రభుత్వపరంగా ఒక ఆఫీసర్‌ను పంపి కూడా బి.ఐ.ఎఫ్.ఆర్., ఎ.ఐ.ఎఫ్.ఆర్‌ను సంప్రదించి, త్వరగా రీఓపెన్ చెయ్యడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటాము.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):– అధ్యక్షా, సత్యసాయి ప్రసాద్ అనే వ్యక్తికి ఉన్న ఇండస్ట్రియల్ బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? అతనికి ఇస్తే మళ్ళీ యూనిట్ సిక్ అయ్యే ప్రమాదం ఉందా?

శ్రీ కె. ముద్దుకృష్ణమనాయుడు:– అతను ఇచ్చిన స్కీమును బి.ఐ.ఎఫ్.ఆర్. వారు, ఎ.ఐ.ఎఫ్.ఆర్ వారు ఒప్పుకొన్నారు. రు. 8 కోట్లు డిపాజిట్ చేసి ముందుకు వచ్చారు కనుకు రు. 142 కోట్లు రైయిజ్ చెయ్యాలి. న్యూ ప్రమోటర్స్ అండ్ అసోసియేట్స్ నుంచి రు. 20 కోట్లు, పార్ట్‌లీ కన్వర్టబుల్ డిబెంచర్స్ నుంచి రు. 70 కోట్లు, ఇంటర్నల్ అప్రూవల్స్ ద్వారా రు. 52.77 కోట్లు ఉంటుంది. ఇంకొక రు. 12 కోట్లు అతను పెట్టాలి. పెట్టే సామత కూడా ఉంది. డిపాజిట్ చెయ్యడానికి వసంతగుప్త, సత్యసాయి ప్రసాద్‌లకు ఇస్తే, వసంతగుప్త రాలేకపోయారు. సత్యసాయిప్రసాద్ ముందుకు వచ్చి రు. 8 కోట్లు డిపాజిట్ చేశారు.

శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):– గత ప్రభుత్వం శ్రద్ధ తీసుకోలేదనడం వాస్తవం కాదు. మీకు తెలియనిది కాదు.

(ఇంటరప్షన్స్)

ఇట్లా అడ్డుపడితే ఎట్లా? వారు మాట్లాడినప్పుడు మేము గొడవ చేశామా? గత ప్రభుత్వం చర్య తీసుకున్నది కాబట్టే ఈ స్థాయికి వచ్చింది. అటువంటి పరిశ్రమలు మూత పడినప్పుడల్లా డబ్బు ఉన్న వారు, అనుభవం ఉన్నా, లేకున్నా ఆస్తిపాస్తులు కాజేయడానికి ముందుకు వస్తున్నారు. ఏదేమయినా దీనిని ప్రారంభించాలి. నడవాలి. దీనిలో అనుమానాలు కూడా ఉన్నాయి. ముఖ్యమంత్రిగారి స్థాయిలో ఒక సమావేశం ఏర్పాటు చేసి, త్వరగా ఫ్లోర్ లీడర్స్‌ను పిలిచి, ఈ ఫ్యాక్టరీని తెరిపించడానికి శ్రద్ధ తీసుకుంటారా? ఎన్ని రోజులలో సమావేశం ఏర్పాటు చేస్తారు?

శ్రీ టి. ముద్దుకృష్ణమనాయుడు:– కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందన్నారు. అయితే అనుమానం ఎందుకు? క్రెడిట్ వారికి కావాలి. మొత్తం తమకే కావాలి అంటే ఏమిటి? సమావేశం అవసరం లేదు. ఎ.ఐ.ఎఫ్.ఆర్‌లో ఉంది. సత్యసాయిప్రసాద్‌కు హ్యాండోవర్ చేశాము. క్లియర్ అవుతుంది. అతనికి ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, రాయలసీమలో అది పెద్ద ఫ్యాక్టరీ. బ్యాక్‌వర్డ్ ఏరియా కనుక పునరుద్ధరించవలసిన అవసరం ఉంది. ఇది జాయింట్ వెంచర్. ఫైనాన్స్ కార్పొరేషన్ డబ్బు దీనిలో చాలా ఉంది. ఇచ్చిన అవకాశాన్ని ఆనాటి మేనేజింగ్ డైరెక్టర్ వసంత గుప్త దుర్వినియోగం చేశారు. ఆయన నుంచి డబ్బు వసూలు చేసే కార్య క్రమం ప్రారంభించారా? ఇందుకు ప్రధాన కారణం ఆయనే కనుక ఏం చర్యలు తీసు కున్నారు?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– అధ్యక్షా, షేర్స్ అమ్మారు అనే అనుమానంతో ఎ.పి.ఐ.డి.సి. వారు నెలకు రూ. 1 లక్ష ఇచ్చి, ఒకరిని పెట్టారు. ఇటువంటి అవక తవకలు నివారించడానికి ఎ.పి.ఐ.డి.సి. వారు చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, గత ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవడం వల్ల తొందరగా జరిగిందని ఆనాటి ప్రభుత్వ పక్షంలో గల కోదండరెడ్డిగారు అన్నారు. ఇది ఏ రకంగానూ వాస్తవం కాదు. సత్యదూరం. నేను స్వయంగా రాయలసీమ మిల్లులో నిరాహార దీక్ష చేస్తున్న కార్మికులను పలకరించమని కార్మిక శాఖ మంత్రిగారిని రిక్వెస్ట్ చేసినా పలకరించలేదు. అన్ని పార్టీల వారూ హామీ ఇచ్చిన తరువాత విరమించారు. ప్రధాన మంత్రిగారు నియోజకవర్గానికి వచ్చిన సందర్భంలో ఇంటర్వ్యూ అడిగితే ఐదుగురికి ఇచ్చి, ఇద్దరిని మాత్రమే రానిచ్చారు. ఆ సందర్భంగా స్పష్టంగా చెప్పాము. కానీ ఏ చర్యా తీసుకోలేదు. కాంగ్రెస్ పార్టీ వారు చివర చివరలో అరకొరగా చేశారు. శ్రద్ధ తీసుకొని ఉంటే ఈ మిల్లు ఎప్పుడో తెరవబడేది. ప్రభుత్వానికి దగ్గరగా గల మేనేజిమెంటు కోట్లాది రూపాయలు ప్రక్కదారి పట్టిస్తున్నా కళ్లప్పగించి చూశారు. రాజకీయ కక్ష కాదు. ఆ కార్మికులకు ఒక నెల జీతం ఇవ్వమని స్వయంగా సి.ఎం. గారికి చెప్పినా ఆయన మనసు గ్రహించలేదు. ఇది రాజకీయ కక్షతో చెప్పింది కాదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, ఆల్ పార్టీ మీటింగ్ పెట్టినప్పుడు .

మిస్టర్ స్పీకర్:– మీటింగ్‌కు మినిస్టర్‌గారు ఒప్పుకోలేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– జరిగిందేదో జరిగింది. ఆల్ పార్టీ మీటింగ్‌లో కోదండరెడ్డిగారినీ, జనార్ధనరెడ్డిగారినీ కూడా పిలుస్తారా? కక్షలు, కార్పణ్యాలు వదిలి పెట్టి మిల్లు తెరిపించే మార్గం చూడండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, కోదండరెడ్డిగారు, జనార్ధన రెడ్డిగారి పంచాయితి కాదు ఇది. అయిదు వేల వర్కర్స్‌కు సంబంధించినది. 5 వేల కుటుంబాలు వీధిన పడి కూడు లేక బాధపడుతున్నారు. చేసిందేమీ లేదు. వెనకటికి ఒకాయన ఇంటికి బంధువు వచ్చాడట. అన్నం తిని లేచిన తరువాత నాకు నూనె వేసి బంధువుకు నెయ్యన్నా వెయ్యలేదు అన్నాడట. ఆయనకు నూనె అన్నాడు. నాకు నెయ్యి అన్నాడు అంటూ బంధువు సంతోష పడ్డాడట. అట్లా వారూ చెయ్యలేదు. వీరు చెయ్యలేదు. 50 మంది చనిపోయారు. 5 వేల

కుటుంబాల వారు వీధిన పడ్డారు. కోదండరెడ్డిగారి ప్రభుత్వానికి పట్టలేదు, ఈ ప్రభుత్వం కూడా ప్రయత్నం చెయ్యడం లేదు. ఎప్పటికి చేస్తారు?

శ్రీ జె. రంగారెడ్డి (మిర్యాలగూడ):– వేలాది మంది కార్మికులకు సంబంధించిన సమస్య. కార్మికులకు చాలా మందికి తినడానికి తిండి లేక చనిపోతున్న పరిస్థితులు కూడా చూస్తున్నాము. గత ప్రభుత్వం లోపాల వల్ల ఆ కార్మికులు చాలా విధాలుగా ఇబ్బంది పడ్డారు. మంత్రిగారు చర్యలు అన్నారు. ఎన్ని రోజులలో పరిష్కారం అవుతుంది? ఎంత కాలంలో అన్నది స్పష్టంగా చెప్పాలి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– కోదండరెడ్డిగారు మాట్లాడారు. వసంతగుప్త ఆయన పార్టీనే. వారు కేసు విత్‌డ్రా చేసుకుంటే సరిపోతుంది. ఇన్ని మాటలు అక్కర లేదు. అతను అప్పీల్ చేశాడు. కేసు డిస్‌పోజ్ చేయించే విధంగా ప్రయత్నం చేస్తాము. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించినది కాదు. సెంట్రల్ గవర్నమెంట్ ఏజెన్సీ. డిపార్ట్‌మెంటల్ అధికారులను పంపి త్వరగా కేసు వేకేట్ చేయించే ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– నా నియోజకవర్గంలో డి.బి.ఆర్. మిల్లు ఉంది. ప్రయివేటు వ్యక్తికి ఇస్తే ఈ రోజుకి తెరవలేదు. దీనిలో లోతుపాతులు డిస్కస్ చెయ్యాలి. రాఘవరెడ్డిగారన్నట్లు నూనె కాదు, నెయ్యి కాదు తేనే దొరికింది. కానీ సమస్య అది కాదు. రాజకీయం కాదు. లోతుపాతులు చర్చించి చెయ్యాలి. మాకు అనుభవముంది. తెలుగుదేశం గతంలో అధికారంలో ఉన్నప్పుడు డి.బి.ఆర్. మిల్లు మూతపడింది. ఇప్పటి వరకూ తెరువలేదు. వారం రోజుల్లో సమావేశం ఏర్పాటు చేసి, చర్చించి, తెరిపించే ప్రయత్నం చెయ్యాలి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, గత ప్రభుత్వం ఏం చేసిందో కానీ మీటింగ్ పెడితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధికారులు హాజరు కావడం లేదు. సెంట్రల్ గవర్నమెంట్ అధీనంలో ఉంది. వారు పెద్ద ఇంట్రెస్ట్‌గా లేరు. ప్రత్యేక ప్రతినిధిని పంపి, పరిశీలన చేయిస్తారా, లేదా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:– రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అనుమానం అవసరం లేదు.

## కోటప్పకొండప్కు ఘాట్‌రోడ్డు

99–

9.10 ఉ. *74–సర్వశ్రీ కోడెల శివప్రసాదరావు (నర్సారావుపేట), వంకా సత్యనారాయణ:– రోడ్లు, భవనాలు మరియు ఒకరేవుల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కోటప్పకొండపై ఘాట్‌రోడ్డు నిర్మాణం పూర్తి అయిందా;

(ఆ) లేనిచో, పూర్తికావడానికి ఎంతకాలం పడుతుంది; ఆలస్యానికిగల కారణాలేవి;

(ఇ) నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డుపై గల రైల్వే క్రాసింగుపై రైల్వే ఓవరు బ్రిడ్జి నిర్మాణం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదా;

(ఈ) అయినచో, నిర్మాణపు పనిని ఎప్పుడు చేపడతారు; ఎప్పటిలోగా పూర్తి చేస్తారు?

రోడ్లు, భవనాలు, ఓడరేవుల శాఖమంత్రి (శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు):– (అ) లేదండీ.

(ఆ) రిజర్వు అటవీ భూమిని సేకరించడంలో జాప్యం జరిగినందుమూలంగాను, అంతేకాకుండా కాంట్రాక్టరు పనులు నెమ్మదిగా కొనసాగిస్తున్నందువల్లనూ నిర్మాణం పనిలో జాప్యం జరిగింది. 1996–97 సంవత్సరంలో పూర్తి చేయడం జరుగుతుంది.

(ఇ) అవునండీ.

(ఈ) రైల్వే భద్రతా పనుల క్రింద ఈ పనిని రైల్వే పనుల కార్యక్రమంలో చేర్చేందుకు రైల్వే శాఖ అంగీకరించిన తరువాత, ఈ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరుగుతుంది. ఈ నిర్మాణం పూర్తి అయ్యేందుకు పనిని ప్రారంభించిన తేదీ నుంచి సుమారు రెండు సంవత్సరాలు పట్టవచ్చు.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, "కాంట్రాక్టరు పనులు నెమ్మదిగా చేస్తున్నందు వల్ల" అంటే నెమ్మదిగా చెయ్యడానికి ఎలవ్ చేశారా? త్వరగా పూర్తి చెయ్యడానికి ఏమైనా వార్నింగ్ ఇచ్చారా? త్వరగా చెయ్యడానికి ఏం చర్యలు తీసుకున్నారు? రైల్వే శాఖ అంగీకరించిన తరువాత బ్రిడ్జి నిర్మాణం జరుగుతుంది అన్నారు. పని ప్రారంభించిన తేదీ నుంచి సుమారు 2 సంవత్సరాలు పట్టవచ్చు అన్నారు. ఇదేం సమాధానం? రైల్వే శాఖను కాంటాక్టు చేశారా? వాళ్ళు అంగీకరించడం జరిగిందా? చాలా యాక్సిడెంట్స్ జరుగుతున్నాయి. చెప్పే సమాధానం న్యాయసమ్మతంగా ఉండాలి. ఏదో ఇస్తే నమ్ముతారు అనుకుంటే ఎట్లా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:– అధ్యక్షా, ఘాట్‌రోడ్డు పొడవు 4.8 కి.మీ. టెక్నికల్ శాంక్షన్ రు. 66.48 లక్షలు. 1988లో కాంట్రాక్టుకు అగ్రిమెంట్ అయింది. కానీ ఫారెస్టు డిపార్టుమెంట్ స్థల సేకరణలో జాప్యం వల్ల, 1988లో అగ్రిమెంట్ చేసినా 1991లో పని ప్రారంభించడమైంది. 1991 నుంచి 1993 వరకూ కేవలం రు. 32 లక్షల

పని మాత్రమే చేసి, కాంట్రాక్టరు రేట్స్ తేడా ఉందని పని చెయ్యకుండా వదిలివెళ్ళాడు. ప్రభుత్వం 60 (ఎ) ప్రకారంగా కాంట్రాక్టరుపై చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతా పని ఈ సంవత్సరం టేకప్ చెయ్యాలని నిర్ణయించడం జరిగింది. 1988లో శాంక్షన్ చేసేటప్పుడు కేవలం రు. 66 లక్షలతో ఎస్టిమేట్ చేశాము. ఇప్పుడు జాప్యం వల్ల రు. 66 లక్షలతో కేవలం 2 కి.మీ. రోడు పనే జరుగుతుంది. మిగతా 2 కి.మీ. ఇప్పటి రేట్స్ ప్రకారంగా సుమారు రు. 1.20 లక్షలకు క్రొత్తగా ఎస్టిమేషన్ వెయ్యాలి. త్వరగా ఎస్టిమేట్ చేయించి శాంక్షన్ చేయించి, వెంటనే పని పూర్తి చేస్తాము. రైల్వే ఆర్.ఒ.బి. గురించి అడిగారు. 1988–89లో ఆర్.ఒ.బి. నిర్మాణం చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. అప్పటి నుంచి రైల్వేతో కరస్పాండెన్స్ జరుగుతోంది. వారు వచ్చి ఆర్.వొ.బి. పని టేకప్ చెయ్యాలి. బ్రిడ్జి నిర్మాణం వరకూ వారు చెయ్యాలి. తరువాత రోడ్డు నిర్మాణం రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. రైల్వే వారు అంగీకరించిన వెంటనే బ్రిడ్జి పని టేకప్ చెయ్యడం జరుగుతుంది. బ్రిడ్జి కాస్టు రు. 5 కోట్ల 88 లక్షలు అవుతుందని 1988లో అంచాన వేశారు. ఇప్పుడు వారు ఒప్పుకుంటే రు. 10 కోట్లు కావచ్చని అంచనా.

శ్రీ వంకా సత్యనారాయణ:– సమాధానం వివరంగా చెప్పినా లేట్ చెయ్యడం వల్ల నాలుగు రెట్లు ఖర్చు పెరిగింది. ప్రజాధనం ఈ రకంగా దుర్వినియోగం అయితే ఎట్లా? దయచేసి దీనిని ఆమోదించడానికి తగిన చర్య తీసుకుని పని ప్రారంభించడానికి మంచి కాంట్రాక్టర్లా కాదా చూసి ఇవ్వండి. బ్లాక్‌లిస్టులో లేకుండా ఉన్న వారికి ఇచ్చి చేయిస్తారా?

శ్రీ సిహెచ్. అయ్యన్నపాత్రుడు:– అధ్యక్షా, కాంట్రాక్టరు జాప్యం వల్ల జరిగింది వాస్తవమే. 60 (ఎ) క్రింద అతడి మీద చర్య తీసుకుంటున్నాము. క్రొత్త కాంట్రాక్టరుకు ఇచ్చి పని పూర్తి చేయిస్తాము. రైల్వే వారితో కాంటాక్ట్ చేసి త్వరలో ఆర్.ఒ.బి. నిర్మాణం చేసే దానిపై చర్య తీసుకుంటాము.

**హైదరాబాదు మరియు దాని చుట్టుపక్కల ప్రాంతాలలో నకిలీ వైద్యుల ప్రాక్టీసు**

100–

*14 – శ్రీ డి. విజయ రామారావు (గజ్వేల్):– ఆరోగ్య, వైద్యవిద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాదు మరియు దాని చుట్టుప్రక్కల ప్రాంతాలలో ముఖ్యంగా పారిశ్రామిక ప్రాంతాలలో అర్హతలు లేకుండా ప్రాక్టీసు చేస్తున్న నకిలీ వైద్యుల సంఖ్య ఎంత;

(ఆ) నకిలీ వైద్యుల ప్రాక్టీసును అరికట్టడానికి తీసుకున్న చర్యలేమి?

ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ· మాధవరెడ్డి).– (అ) అట్టి కేసులు ఏవీ ప్రభుత్వ దృష్టికి రాలేదండి·

(ఆ) అనధికృతంగా వైద్య వృత్తి నిర్వహిస్తున్న వారిని గుర్తించి, వారిని బుక్ చేయించవలసిందిగా జిల్లా వైద్య, ఆరోగ్య అధికారులను ప్రభుత్వం ఆదేశించింది·

Dr. G. Vijaya Rama Rao:- Mr. Speaker Sir, the medical facilities we are providing particularly in the urban areas and in the industrial belts are inadequate. So, every street in the industrial area has got one quack and there are several cases of deaths where the treatment has been given by the quacks. The deaths were also reported in the Press. The cases are also being reported in the Police Stations. The Minister for Health says no such cases have come to the notice of the Government. In the (b) part of the answer the Minister is kind enough to give some scope for asking one more question. The District Medical & Health Officers are being directed to identify these people. I want to ask the Minister as to what are the modalities? How many cases have come to the notice of the District Medical and Health Officers in various districts of the State, particularly in the industrial areas like Jeedimetla, Bolaram, Kukutpally and Balanagar?

శ్రీ ఎ· మాధవరెడ్డి:– అధ్యక్షా, కొందరు ప్రజలు కంప్లయింట్స్ ఇస్తున్నారు· దాని మీద ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతోంది· 28·2·92న డాక్టర్ రామ చంద్రగౌడ్, మెట్‌పల్లి ఫేక్ డాక్టర్ అని కంప్లయింట్ ఇచ్చారు· అతని సర్టిఫికేట్ కరెక్టు అవునా, కాదా నిర్ధారించి పోలీసులకు ఇచ్చారు· కేసు రిజిస్టర్ అయింది· 1993లో పోకూరి శ్రీనివాసరెడ్డి, సిద్దిపేట మీద కంప్లయింట్ వస్తే ఎంక్వయిరీ చేసి కేసు బుక్ చేశాము· ఎక్కడయితే ప్రజలు కంప్లయింట్ ఇస్తున్నారో దాని మీద సర్టిఫికేట్లు కరెక్టు అవునో కాదో అని నిర్ధారించి, తప్పుడు సర్టిఫికేట్లయితే సంబంధిత అధికారులు పోలీసు స్టేషన్‌లో కేసు రిజిస్టర్ చేసి చర్య తీసుకోవడం జరుగుతున్నది· కొన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి· ఇండియన్ మెడిసిన్ డాక్టర్స్, మిగతా డాక్టర్స్ రిజిస్టర్ చేసుకోవలసిన అవసరం ఉంది· రాష్ట్రంలో ఎ·పి· మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్ చేసుకున్న డాక్టర్లు సుమారు 30 వేల మంది ఉన్నారు· ఇండియన్ మెడిసిన్ క్రింద రిజిస్టర్ చేసుకున్న వారు 2295 మంది, ఆయుర్వేదిక్ వారు 2366 మంది, హోమియో క్రింద 945 మంది రిజిస్టర్ చేసుకున్నారు. రిజిస్టర్ చేసుకోకుండా ఫేక్ డాక్టర్లు ఎంత మంది ఉన్నారో ప్రభుత్వం దృష్టికి తెచ్చే

తప్పకుండా చర్య తీసుకోవడం జరుగుతుంది. మిగతా ఏరియాలలో వైద్యసదుపాయాలకు ప్రభుత్వపరంగా పి.హెచ్.సి.లను ఏర్పాటు చెయ్యడమే కాకుండా ఇ.ఎస్.ఐ. హాస్పటల్స్ కూడా ఉన్నాయి. ప్రత్యేకంగా ఎక్కడయినా ఉంటే నా దృష్టికి తెస్తే చర్య తీసుకుంటాను.

శ్రీ జి. బాబూరావు (చీపురుపల్లి):– అధ్యక్షా, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో నకిలీ వైద్యుల ప్రాక్టీసు ఎక్కువగా ఉంది. ఆ జిల్లాలలో ఏమయినా శ్రద్ధ తీసుకుంటున్నారా? నకిలీ వైద్యులే కాకుండా నాటు వైద్యుల ప్రమాదం కూడా ఉంది. వెనుకబడిన ప్రాంతాల ప్రజల మూఢ నమ్మకాలను ఆధారంగా చేసుకుని చిల్లంగి, వాతలు పెట్టడం అనే పేరుతో, పసర్లు పోయడం, అమ్మవారికి మొక్కులు పేరుతో నాటు వైద్యం చేస్తారు. చిన్నపిల్లలకు సైతం, 10వ రోజు పిల్లలకు కూడా కణతల మీద వాతలు పెట్టడం, చిల్లంగి అంటూ చెయ్యడం జరుగుతోంది. ఆ రెండు జిల్లాలలో నాటు వైద్యుల మీద వెంటనే చర్య తీసుకుంటారా?

9.20 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, ఏవయినా కంప్లయింట్స్‌రానిదే ప్రభుత్వపరంగా డి.ఎం.హెచ్.ఓ.లు అక్కడకుపోయి ఏమి విచారణ చేస్తారు? కంప్లయింట్స్ వస్తే తప్పకుండా దాని మీద చర్య తీసుకుంటాము. విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ఇలాంటివి జరుగుతున్నప్పుడు ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే చర్య తీసుకుంటాము. ఎవరు కంప్లయింట్స్ ఇచ్చినా చర్య తీసుకుంటాం.

Sri K.R. Suresh Reddy (Balkonda):– Mr. Speaker, Sir, it is a known fact that quacks are operating all over the State. ఇప్పుడు మంత్రిగారు ఏమి చెప్పారంటే వారి నోటీసుకు వస్తే చర్య తీసుకుంటామని చెప్పారు. ఈ రోజు ఈ క్వాక్స్ ఆపరేషన్ చేయడానికి ముఖ్య కారణం ఏమంటే ఇండస్ట్రీస్ ఏరియాలో లేకుంటే రూరల్, సెమీ అర్బన్ ఏరియాల్లో ఎక్కువ పాపులేషన్ వున్న ఏరియాల్లోని గవర్నమెంట్ హాస్పటల్స్‌లో డాక్టర్లు లేని కారణం చేత అక్కడ క్వాక్స్ ఆపరేషన్ చేస్తున్నారు. అక్కడి ప్రజలు ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చినా కూడా ప్రభుత్వం అక్కడ డాక్టర్స్‌ను వేయకపోవడం వలన మరల ఆ ప్రజలు ఈ క్వాక్స్ దగ్గరకే వెళ్ళవలసి వస్తున్నది. Some treatment is better than no treatment అనే వుద్దేశ్యంతో వారు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం లేదు. అందువలన ఎస్పెషల్లీ ఇండస్ట్రియల్ ఏరియా మరియు రూరల్ ఏరియాలలో డాక్టర్ పోస్టులు వేకెంట్‌గా వున్నాయి. ఇవన్నీ ఫిలప్ చేస్తే మాత్రం ఈ సంవత్సరం 90 శాతం తగ్గే అవకాశం వున్నది. కాబట్టి దాని పైన ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– ఈ మధ్యనే శాసనసభలో చెప్పడం జరిగింది. వేకెన్సీలు ఈ మధ్య పూర్తి చేశాము. అయినప్పటికి అనాథరైజ్డ్ ఆబ్సెంట్ కానీ, లేకపోతే కొందరు పోస్టింగ్స్ ఇచ్చినప్పటికి కూడా జాయిన్ కాకపోవడం వల్ల కానీ ఏవయితే వేకెన్సీలు వున్నాయో అవన్నీ కూడా త్వరలోనే పూర్తి చేస్తాము. దానికి రిక్రూట్‌మెంట్ ద్వారా కొద్దిగా

రూల్స్‌ను కూడా ఛేంజ్ చేయాలని అనుకుంటున్నాం. ఎందుకంటే చాలా మంది డాక్టర్స్ పోస్టింగ్స్ ఇచ్చిన తరువాత కూడా అక్కడకు వెళ్లి పని చేయడం లేదు. అందుకనే వాళ్ల అసోసియేషన్ తోటి చర్చించడం జరిగింది. ఎవ్వరయితే పి.హెచ్.సి.లో పని చేయగలుగుతారో వాళ్లకే అప్పాయింట్‌మెంట్స్ ఇస్తే బాగుంటుందనే ఉద్దేశ్యంతో చర్చించాము. త్వరలోనే ఇవన్నీ ఫిలప్ చేయడం జరుగుతుంది.

శ్రీ కె.ఎర్రన్నాయుడు:- అధ్యక్షా, చాలా సందర్భాలలో ఈ సభలో నకిలీ డాక్టర్ల గురించి చర్చ వచ్చింది. నేను ఆ రోజు కూడా చెప్పాను. ఎందుకంటే చాలా మంది రిజిస్ట్రేషన్ లేకపోయినా సరే రిజిస్ట్రేషన్ అయిందని చెప్పి ప్రజలను నమ్మించి చిన్న చిన్న బోర్డులు పెడుతున్నారు. నేను మనవిచేసేది ఏమిటంటే ఎం.ఆర్.ఒ కార్యాలయం దగ్గర మండల్ రెవిన్యూ పరిధిలో వున్న రిజిస్టర్డ్ డాక్టర్స్ జాబితాకు లిస్టు అక్కడ హ్యాంగ్ చేస్తే బాగుంటుంది ఎవరు రిజిస్టర్ చేసుకుని తర్ఫీదు పొందిన వాళ్ళు అనేది ప్రజలకు తెలియాలంటే ఆ ఎం.ఆర్.ఓ. ఆఫీసులో ఎం.బి.బి.ఎస్. డాక్టర్స్ కానీ లేకపోతే ఆర్.ఎం.పి. డాక్టర్స్ కానీ, హోమియోపతి డాక్టర్స్ కానీ వారి లిస్టు హ్యాంగ్ చేస్తే మిగతా వారు నకిలీ క్రింద వస్తుంది. అలాంటప్పుడు ప్రజలు ఫిర్యాదు చేయడానికి అవకాశం వుంటుంది. ఆ ఆలోచన ప్రభుత్వం చేస్తుందా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎ.పి. మెడికల్ కౌన్సిల్‌లో రిజిస్టర్డ్ చేసుకున్న వారు 35 వేల మంది వున్నారు. అదే విధంగా ఇండియన్ మెడిసిన్‌లో రిజిస్టర్ చేసుకున్న వారు 5,690 మంది వున్నారు. అది గాకుండా ఆర్.ఎం.పి. డాక్టర్స్ వున్నారు. గత 20 సంవత్సరాల క్రితం ముగ్గురు మెంబర్స్‌తో ఒక కమిటీ వుండినది. ఆర్.ఎం.పి. డాక్టర్స్ కూడా రిజిస్టర్ చేసుకోవడం జరిగింది. అదే విధంగా ఈ రోజు మన గౌరవ శాసనసభలో అడిగినట్లుగా ఎం.ఆర్.ఓ. ఆఫీసులో రిజిస్టర్ చేసుకున్న వాళ్ల లిస్టు పెట్టడానికి ఆలోచిస్తాము.

### ప్రయివేటు ఆసుపత్రులకు రాయితీలు

101-

*407- శ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్):- ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అపోలో, సి.డి.ఆర్., మెడ్విన్, మెడినోవా, మెడిసిటీ మొదలగు ప్రయివేటు ఆసుపత్రులకు భూములను సమకూర్చడంలోనూ, పరికరాలను దిగుమతి చేసుకోవడానికి డ్యూటీ ఫీ విషయంలోనూ రాయితీలను ఏవైనా ప్రభుత్వం ఇచ్చినదా;

(ఆ) అట్టి రాయితీలను పొందుటకు నిర్ణయించిన ప్రమాణాలు ఏమి?

ఆరోగ్య, వైద్య విద్యాశాఖ మంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) అవునండీ. 15 శాతం పడకలను పేదలకు ఉచితంగా కేటాయించాలన్న షరతుపైన ఒక్కటే వైద్య కేంద్రం (అపోలో ఆసుపత్రికి) షేక్‌పేట్ గ్రామంలో 30 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది.

(ఆ) ఇతర విషయాలతోపాటు, కొన్ని పరికరాలను దిగుమతి చేసుకోవడంలో కస్టమ్స్ సుంకం మినహాయింపు కోసం అపోలో, సి.డి.ఆర్., మెడినోవా, మెడ్విన్, మెడిసిటి వారు చేసుకొన్న విజ్ఞప్తి గురించి రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఇతర విషయాలతోపాటు నెలకు రూ. 500/– ల కంటే తక్కువ ఆదాయం కలిగిన 40 శాతం మంది బయటిరోగులకు, 10 శాతం మంది లోపలి రోగులకు ఉచితంగా చికిత్స చేయాలన్నది ముఖ్య ప్రమాణంగా వుంది.

శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, హైదరాబాద్‌లోను, రాష్ట్రంలో మొత్తం మీద ప్రయివేట్ హాస్పటల్స్ ఫైవ్‌స్టార్ హోటల్స్ కంటే ఎక్కువ కాస్ట్లీ అయిపోయాయి. మరి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇచ్చింది. మంత్రిగారు చెప్పినట్లుగా ఒక హాస్పటల్‌కు 30 ఎకరాల భూమి బంజారాహిల్స్‌లో యివ్వడం జరిగింది. ఇదే విధంగా మిగతా హాస్పటల్స్‌కు ఎన్నో సౌకర్యాలు యిచ్చారు. ఈ హాస్పటల్స్‌లో మంత్రిగారు చెప్పినట్లుగా 15 శాతం పడకలు కానీ, లేకపోతే తక్కువ ఆదాయాన్ని బట్టి స్కానింగ్ కానీ, ఇంకా ఇతర పరీక్షలు కానీ, 40 శాతం బయిటి వాళ్ళకు, 10 శాతం లోపలి వాళ్ళకు జరుగుతున్నాయా? ప్రభుత్వం ఆ విధంగా జరిగేటట్లు ఏవయినా ఆదేశాలు ఇచ్చిందా? అవి సక్రమంగా అమలు జరుగుతున్నట్లుగా ప్రభుత్వం దగ్గర ఏమయినా సమాచారం వున్నదా? ఈ వివరాలన్నీ ఎంతవరకు సేకరించారు? గతంలో కూడా చాలా సందర్భాలలో గాంధీ, ఉస్మానియా హాస్పటల్స్‌లో పేద వాళ్ళకు సక్రమంగా స్కానింగ్ జరగడం లేదు. ఎప్పుడయినా అవసరం వస్తే ఇలాంటి పేద వాళ్ళకు వసతులు కల్పించడానికి పేద వాడు అంటే కొలమానం ఏమిటి? ఏ రకంగా పేద వాడని గుర్తిస్తారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, 1–3–1988వ సంవత్సరం నుంచి 1–3–1994 వరకు కస్టమ్స్ డ్యూటీ ఎగ్జంప్షన్ కొరకు 29 ఇన్‌స్టిట్యూషన్స్ నుంచి 38 ధరఖాస్తులు ప్రభుత్వానికి ఫార్వర్డ్ చేయడం జరిగింది. అదే అపోలో విషయానికి వచ్చినప్పుడు 30 ఎకరాల భూమిని ఇచ్చాము. ఆ రోజు కూడా కండిషన్స్‌లో 15 శాతం ఫ్రీ ట్రీట్‌మెంట్ యివ్వాలనే ల్యాండ్ యివ్వడం జరిగింది. ఇప్పుడు కోదండరెడ్డిగారు చెప్పినట్లు వాస్తవానికి ప్రభుత్వం నుంచి 40 శాతం ఔట్ పేషంట్స్‌కు, 10 శాతం ఇన్‌పేషంట్స్‌కు దారిద్రరేఖకు దిగువన వున్న వాళ్ళకు నెలకు రు. 500 ల కంటే తక్కువ ఆదాయం వున్న వాళ్ళకు ఈ వసతి కల్పించాలనేదే ప్రభుత్వ ఉద్దేశ్యం. కస్టమ్స్ డ్యూటీ అని చెప్పి రు. 40 కోట్లు, రు. 50 కోట్ల వరకు ఈ రాష్ట్రంలో కార్పొరేట్ హాస్పటల్ కానీ, ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్ కానీ లాభం పొందడం జరిగింది. మేము ఎన్నోసార్లు, ఎన్నో సందర్భాలలో కూడా ప్రభుత్వపరంగా వాళ్ళను మొత్తం సమాచారం యివ్వమంటే కూడా ఇంతవరకు ఇవ్వలేని పరిస్థితులు వున్నవని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కోదండరెడ్డిగారు అన్నట్లుగా నాకు కూడా చాలా బాధాకరంగా వున్నది. ఎందుకంటే ప్రభుత్వం నుంచి ఇన్ని రాయితీలు పొందుతూ సరైన పద్ధతులలో అవి అమలుచేసే పరిస్థితులు కూడా లేకపోవడం, వాళ్ళకు సహకరించకపోవడం కూడా జరుగుతూ వున్నది. గత సంవత్సరం సంబంధిత అధికారులకు డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. ప్రతి నెల ఇన్‌స్పెక్ట్ చేయాలని, నిజంగా బీద వారికి సేవ చేస్తున్నారా లేదా అనేది చూడవలసిన అవసరం వున్నదని కూడా అధికారులకు

ఇన్‌స్ట్రక్షన్స్ యివ్వడం ........ కేంద్ర ప్రభుత్వం నుంచి వాళ్ళకు ఎగ్జంప్షన్ ఎంత ఇచ్చారు, ఎంత ఎమౌంట్ ఇచ్చారు, ఏ ఎక్విప్‌మెంట్‌కు ఇచ్చారు అనేది ఇంతవరకు వివరాలు కావాలంటే మనకు డైరెక్టర్ జనరల్ ఆఫ్ కౌన్సిల్ నుంచి రావాలి. హాస్పటల్స్ నుంచి కూడా మొత్తం సమాచారం గ్యాదర్ చేయాలని ఈ మధ్యన చెప్పడం జరిగింది. నా ఉద్దేశ్యంలో కూడా పకడ్బందీగా ప్రభుత్వం ఏ ఉద్దేశ్యంతోటి, ఏ నమ్మకంతోటి, ఏ విశ్వాసంతోటి అయితే కార్పొరేట్ హాస్పటల్స్‌కు, ప్రయివేట్ నర్సింగ్ హోమ్స్‌కు ఎక్సైజ్ డ్యూటీ విషయంలో ఎగ్జంప్షన్ ఇస్తున్నామో అదే విధంగా సాధ్యమయినంతవరకు చిత్త శుద్ధితో బీద వారికి వసతులు కల్పించే విషయంలో ఆలోచిస్తామని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, అపోలోగాని, నిడిఆర్‌గాని, మెడ్విన్‌గాని 9.30
ఏవి అయితే ఏర్ కండిషన్ హాస్పిటల్స్ ఉన్నాయో అందులో ఒకటి అయిన అపోలోకు 30 ఉ.
ఎకరాలు ఇచ్చారని మంత్రిగారు చెప్పారు. ఒక సంవత్సరములో ఎంత మంది పేషంట్సుకు బిలో పావర్టీ లైన్సు వున్న వారికి లేదా వైట్ కార్డు హోల్డర్స్‌కు గాని, రు. 500 లోపల ఆదాయం వున్నవారికి గాని అటువంటి వారికి ఎంతమందికి ట్రీట్‌మెంటు యిచ్చారో చెప్ప గలుగుతారా? రెండవది – ఈ బీద వారిని ఆ హాస్పిటల్స్‌లో గుర్తించడానికి మీరు, మెడికల్ అండ్ హెల్తు డిపార్టుమెంటు నుంచి ఏదైనా ఆదేశం గాని వున్నదా? వుంటె, సభ ముందు వుంచుతారా? మూడవది – గాంధీ హాస్పిటల్, ఆర్థోపెడిక్ హాస్పటల్స్‌కు సర్కారు దవఖానాలు అన్న పేరు వుంది కాని పేదవారికి ట్రీట్‌మెంటు జరగడం లేదు. కొంతమంది జిల్లాలలో ఉన్న డాక్టర్సుకు మేనేజ్‌మెంటతో సంబంధం వుండడం వల్ల వారికి పర్సెంటు – కమీషన్ వస్తుంది వందల కేసులు రెఫర్ చేయడం జరుగుతుంది. స్కానింగు టెస్టుగాని, ఏ టెస్టు గాని చేసుకునే వారు వేలాది రూపాయలు చెల్లిస్తున్నారు. ఈ విషయం గురించి ఆలోచించారా? గాంధీ, ఉస్మానియా, నిమ్స్ హాస్పిటల్స్‌ను మెరుగుపరచడానికి ఏమైన ప్రయత్నం చేస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– శ్రీ విద్యాసాగరరావుగారు అన్నట్లుగా వాస్తవానికి వారు పూర్ పీపుల్‌కు ట్రీట్‌మెంటు యిచ్చే ఉద్దేశ్యంతో భూమి యివ్వడం జరిగింది. అది ఇంప్లి మెంటు చేస్తున్నారా లేదా ఇంప్లిమెంటు చేయాలని నేను అడిగాను. నేను ఆ సమాచారం యివ్వమని అంటే కూడా యివ్వలేదు. కార్పొరేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్ వారు సమాచారం యివ్వలేదు. ఈ మధ్య నేను ఒక నిర్ణయం తీసుకున్నాను. కార్పొరేట్ హాస్పిటల్స్‌ను టీచింగు హాస్పిటల్స్‌కు ఎటాచ్ చేస్తూ పీపుల్‌కు ప్రయోజనం కలిగే వుద్దేశ్యంతో నిర్ణయం తీసుకున్నాము. ఆ విధంగా ఇంప్లిమెంటు చేయాలనే ఆలోచనతో వున్నది. ఇప్పటి వరకూ అది జరగలేదు. అది జరగడానికి ప్రభుత్వం తప్పకుండా తగిన చర్య తీసుకుంటుంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నా సప్లిమెంటరీ సార్ – 15 పర్సెంటు బెడ్స్ బీద ప్రజలకు రిజర్వు చేయాలనే షరతు మీదనే ఇచ్చారని మంత్రిగారు చాలా స్పష్టంగా

చెప్పారు. కాని వారు చేయడం లేదు లెక్క చేయడం లేదు. అయినప్పటికీ కూడా 30 ఎకరాలు ఇచ్చారు. యిది లాలూచీ కాదాయని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఈ 30 ఎకరాలను ప్రభుత్వం క్యాన్సిల్ చేయాలి, ఇతర సంబంధిత హాస్పిటల్స్‌కు రాయితీలు యిచ్చారు. బీద ప్రజలకు సహాయం లేకుండానే వారు నడుపుతున్నారు. వెంటనే నిలుపుదల చేయడానికి 30 ఎకరాలు క్యాన్సిల్ చేయడానికి మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– నేను వారు చెప్పిన వాస్తవాలను ఒప్పుకున్నాను. వారు ఇంప్లిమెంటు చేయడం లేదు నేను ఆ ల్యాండును యివ్వలేదు. 1981లో యివ్వడం జరిగింది. ఆ ల్యాండు యిచ్చినప్పుడు కండిషన్ పెట్టారు. 15 పర్సెంటు ఫ్రీ ట్రీట్‌మెంటు అని వున్నది. సమాధానం పంపించే పరిస్థితిలో లేరు. వాస్తవాన్ని నేను ఒప్పుకుంటున్నాను. అన్ని విషయాలు రెవ్యూ చేయడం జరిగింది. కార్పొరేట్ హాస్పిటల్స్, నర్సింగ్ హోమ్స్ ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయలు లాభం పొంది, యీ రోజు పేద ప్రజలకు వైద్య సదుపాయాలు అందించడం లేదు. ఇంప్లిమెంటు చేయాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. ఇప్పటివరకు వారు ఇంప్లిమెంటు చేయడం లేదు. చేశారా లేదాయని ఇన్‌ఫర్‌మేషన్ అడిగితే ఇవ్వలేని పరిస్థితిలో వున్నది. దానిపై ఏమి చర్య తీసుకోవాలో ఆలోచిస్తున్నాము.

(ఇంటరప్షన్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– 1981లో వారికి కండిషనల్‌గా ల్యాండును యివ్వడం జరిగిందని, ఇతర రాయితీలు యివ్వడం జరిగిందని మంత్రిగారు సమాధానంలో చెప్పారు. కేంద్ర ప్రభుత్వం యిచ్చిన రాయితీల సంగతి మనకు తెలియదు అని ఒప్పుకున్నారు. ఏది అయితే కండిషనల్‌గా, 15 పర్సెంటు పేద వారికి ఫ్రీ ట్రీట్‌మెంటు చేయాలని ఒక మంచి ఉద్దేశ్యంతో ఇచ్చామో, అది వారు నిర్వర్తించడం లేదు అని వారు ఒప్పుకోవడం జరిగింది. కాబట్టి, దీనిపై సత్వర చర్య తీసుకోవలసిన అవసరం వున్నది. ఏమి చేస్తాము అనే విధానంలో కాకుండా 14 సంవత్సరాల తరువాత యీ రోజు రెవ్యూ చేస్తున్నాము. ఇటు వంటప్పుడు–పేద ప్రజలకు వైద్య సదుపాయం కల్పించకుండా, చేయకుండా పోవడమే కాకుండా బీద ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. బీద ప్రజలు 5–6 ఎకరాలు అమ్ముకుని బిల్లు కట్టి, చివరికి డెడ్ బాడీనో, పేషంటునో తీసుకుని పోయే పరిస్థితి వున్నది. దీనిపై, ఇంకా ఆలస్యం చేయకుండా ఒక హౌసు కమిటీని వేయండి? ఏ విధంగా చేస్తే దీన్ని మెరుగుపరచవచ్చో తెలుసుకోవడానికి ప్రభుత్వం ముందుకు రావాలని హౌసు కమిటీని వేయాలని కోరుతున్నాను. హౌసు కమిటీని వేయాలని మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– సార్, నేను వాస్తవాలను చెప్పాను. ఇది ఇంప్లిమెంటు చేయాలనే చిత్తశుద్ధితో ప్రభుత్వం వున్నది. హౌసు కమిటీ వల్ల లాభం జరుగుతుందని అనుకోవడం లేదు. ఇంకా, సంబంధిత డిఎంవో, మిగతా ఆఫీసర్లతో ఎంక్వయిరీ చేసి తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ వంకా సత్యనారాయణ:– 15 సంవత్సరాలుగా, గవర్నమెంటు హామీ ప్రకారం పేద వారికి ఫ్రీ ట్రీట్‌మెంటు చేయలేదని మంత్రిగారి యొక్క ప్రస్తావన వల్ల అర్థమవు తోంది. మళ్లీ టైమ్ ఇస్తామంటున్నారు – అలా కాకుండా యీ 15 ఏళ్ళ ట్రీట్‌మెంటు చేయనందుకు. 15×15 శాతం వైద్య సదుపాయం వారు చేయడానికి తగిన చర్య తీసుకుంటారా? తీసుకోరా? ఒప్పుకోకుంటె 30 ఎకరాలు తీసుకుని వారికి యిచ్చిన లీజును క్యాన్సిల్ చేయడానికి ఎందుకు వెనుకాడుతున్నారో సెలవు ఇస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:– అధ్యక్షా, 15 సంవత్సరాలు అయింది. కాని హాస్పిటల్ స్టార్టు అయి 15 సంవత్సరాలు కాలేదు. ల్యాండు తీసుకుంటున్నారా, ఏమి ఏక్షన్ తీసుకుంటున్నారని అడిగారు. లీగల్‌గా ఎలాంటి అవకాశం వుంటే అలాంటి ఏక్షన్ తీసుకుంటాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– హైదరాబాదు సిటీలో సిడిఆర్, అపోలో, మెడిసిటి, మెడ్విన్ హాస్పిటల్స్‌లో ఫ్రీ ట్రీట్‌మెంటు లేకపోగా ఎక్కువ ఛార్జెస్ వసూలు చేస్తున్నారు. అందులో పేద వారికి 15 పర్సెంట్ పడకలు అంటున్నారు. వారు ఒక పర్సెంటు కూడా యివ్వలేని పరిస్థితి గతంలో వుండె. గతంలో రోశయ్యగారు ఆరోగ్య మంత్రిగా వున్నప్పుడు మీరు ఇక్కడ నుంచి పోరాటం చేశారు ఈ ఇష్యూ వచ్చినప్పుడు కాబట్టి, మీ ద్వారా కోరేది ఏమిటంటే, పేద ప్రజలకు 15 పర్సెంటు సదుపాయం ఏదయితే వుందో దాన్ని రిజర్వు చేయడానికి ఇక్కడ నుంచి మీరు క్రొత్తగా ఉత్తర్వులు ఏమైనా జారీ చేస్తారా దీని గురించి అడ్వర్టయిజ్ చేయాలి. ప్రభుత్వం పబ్లిక్‌కు తెలియచేయాలి. ఈ రకంగా పేద ప్రజలకు 15 పర్సెంటు బెడ్స్ యివ్వవలసి వుందని ఒక బోర్డు వ్రాసి పెట్టడం చాలా మంచిది. ఆ చర్య తీసుకుంటారా? రెండవది ఇండియన్ మెడికల్ కౌన్సిల్ నుంచి ఏమీ వివరాలు రాలేదని మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. మీరు మంత్రిగా అయిన తరువాత ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌కు ఏమైన ఈ హాస్పిటల్ రాయితీల విషయంలో లెటరు వ్రాశారా? అదేరకంగా అపోలోకు 30 ఎకరాలు ఇచ్చారు. సిడిఆర్‌కు, మిగతా వారికి కూడా ఏమైనా ఖాళీ స్థలం యిచ్చారా. ఆ విషయం తెలుపలేదు, తెలుపగలరని నేను కోరుతున్నాను.

శ్రీ ఎ. మాదవరెడ్డి:– సార్, అపోలో హాస్పిటల్‌కు 30 ఎకరాలు, ఎల్.వి. ప్రసాద్ ఐ హాస్పిటల్‌కు 10 ఎకరాలు ఇచ్చాము. మిగతా వాటికి ల్యాండు యివ్వలేదు. ఎక్విప్‌మెంటు ఇంపోర్టు చేసుకోవడానికి ఎక్సైజు డ్యూటీ ఎగ్జంప్షన్ యివ్వడం జరిగింది. 38 ఇన్స్‌టిట్యూషన్స్ యొక్క అప్లికేషన్స్ వుంటే, 29 కేంద్ర ప్రభుత్వానికి ఫార్వార్డు చేశారు. ఈ సందర్భంలో కార్పొరేషన్ హాస్పిటల్స్‌లో, నర్సింగ్ హోమ్‌లలో డిఎంవో అధికారులను పంపించి ఏమేమి ఇంపోర్టు చేసుకున్నారో తెలుసుకుంటాము. వారు చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. డైరెక్టరు జనరల్‌గారిని ఢిల్లీకి పంపించాము. ఇంపోర్టు చేసుకున్నారు – ఎంతెంత ఎగ్జంప్షన్ ఇచ్చారంటే, ఆ సమాచారం మా దగ్గర లేదని వ్రాశారు. సమాచారం తెప్పించుకోవడానికి తగిన చర్య తీసుకుంటాము. చట్టరీత్యా ఏమి చర్యలు తీసుకోవాలో వాటిని తీసుకుంటాము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్, మీ దృష్టికి తేదలచుకున్నాను. మంత్రిగారు చాలా స్పష్టంగా చెప్పారు. కాని, శాసనసభ ముందు ఒక జవాబు మంత్రిగారు చెప్పేటప్పుడు 30 ఎకరాలు యివ్వడం జరిగిందన్నారు. కండిషన్ ఏమిటంటే, 15 పర్సెంటు ఫ్రీ ట్రీట్‌మెంటు యివ్వాలి. యివ్వలేదు. మిగతా హాస్పిటల్స్‌కు ట్యాక్సు ఎగ్జంప్షన్ ఇచ్చారు. సమాచారం గురించి మంత్రిగారు నోటీసు యిచ్చినా దానికి జవాబు లేదు ఏమి లేదంటున్నారు. ఏమి జవాబు లేకుంటే, మనం పెట్టిన కండిషన్‌ను ఉల్లంఘించినప్పటికీ 30 ఎకరాలు ఎందుకు యివ్వాలి? అది ఎవరి జాగీరు కాదు. యిది చాలా పొరపాటు జరిగింది. దీన్ని ఎంక్వయిరీ చేయడానికి దీనిపై హౌసు కమిటీ వేయండి? దీంట్లో వున్న కుంభకోణం బయటపడడమే కాకుండా, పేద ప్రజలకు ఫ్రీ ట్రీట్‌మెంటు వచ్చే అవకాశం వుంది. వారు ఏర్ కండిషన్, చల్లని గదుల్లో కూర్చుని దోపిడీ చేస్తున్నారు. ఇటువంటివి జరగకుండా వుండాలంటే హౌసు కమిటీని వేయండి. పేద ప్రజలకు ట్రీట్‌మెంటు యిచ్చే అవకాశం వుంటుంది. ల్యాండు, ఆస్తిపోయే అవకాశం వుంది. ఇది పేదప్రజల ఆరోగ్యానికి సంబంధించిన సమస్య. మంత్రిగారే ఒప్పుకుంటున్నారు. హౌసు కమిటీ అంటే భయపడుతున్నారు నాకు అర్థం కావడం లేదు. హౌసు కమిటీని వేయండి – చాలా అవసరం. స్పీకరుగారు డైరెక్టు చేయాలి. మీరు ప్రభుత్వానికి చెప్పాలి.

9.40 ఉ. శ్రీ ఎం. కోదండరెడ్డి:– అధ్యక్షా, ఏ ప్రభుత్వం అయినాకూడా పేదల గురించి ఆలోచిస్తుంది. ఇందులో ముఖ్యంగా పేదలను దృష్టిలో వుంచుకుని ఇన్ని రాయితీలు ఇచ్చారు. ఈ హాస్పిటల్స్ ప్రాపర్టీ ట్యాక్స్‌లు కట్టకుండా కొన్ని లక్షల, కోట్ల రూపాయలు బాకీ వున్నాయి. ప్రభుత్వం ఏమో హాస్పటల్స్‌కు వసతులు చాలా కల్పించింది. డాక్టర్స్‌కు వేతనాలు కూడా సరిగ్గా యివ్వడం లేదు. ఇందులో ఎన్నో అక్రమాలు జరుగుతున్నాయి. మంత్రిగారేమో వారి అసక్తతను తెలిపారు. వాస్తవాలను సభ ముందు వుంచారు. మంత్రిగారు ప్రయత్నం చేస్తూ వున్నా ఆ ప్రయత్నాలు సఫలం కావడం లేదనేది, అధికారులు సహకరించడం లేదనే మాట స్పష్టం అయింది. అందుచేత హౌస్ కమిటీని వేసి ఇక ముందు అయినా పేదలకు న్యాయం జరిగే రకంగా ఈ నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– కోదండరెడ్డిగారు అన్నట్లుగా వాస్తవానికి ల్యాండ్ అప్పుడు ఇచ్చాము. కానీ హాస్పటల్ మాత్రం ఈ మధ్యనే కన్‌స్ట్రక్షన్ చేసిన సంగతి వారికి తెలుసు. తరువాత ఎక్సైజ్ డ్యూటీ ఎగ్జంప్షన్ కూడా 1988వ సంవత్సరం నుంచి 1994వ సంవత్సరం వరకు ఇచ్చాము. అసక్తత అని చెప్పవలసిన అవసరం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వారు 5 సంవత్సరాలు పట్టించుకోని దానికి ఇప్పుడు ఈ రోజు నేను సమాధానం చెబుతున్నాను. వాస్తవాలను చెబుతున్నాను. అదేవిధంగా విద్యాసాగరరావుగారు అన్నట్లుగా నేను భయపడే వాడిని కాదు. దేనికయినా సిద్ధంగా వుంటాను. కానీ ప్రజలకు లాభం జరగాలనేదే నా ఆలోచన. హౌస్ కమిటీ వేస్తే లాభం జరుగుతుందా, లేకపోతే సీనియర్ ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ ద్వారా విచారణ చేయిస్తే లాభం జరుగుతుందా, లేకపోతే మా డిపార్ట్‌మెంట్ ద్వారా విచారణ చేయిస్తే లాభం జరుగుతుందా అనేది ఆలోచించి తప్పకుండా ఈ కార్పొరేట్ హాస్పటల్స్‌లో సామాన్య ప్రజానీకానికి వైద్య సదుపాయం కల్పించడానికి కృషి చేయడం జరుగుతుంది.

శ్రీ ఆర్. దామోదరరెడ్డి (తుంగతుర్తి):– అధ్యక్షా, అపోలో హాస్పటల్‌కు, ప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్‌కు రెండిటికి ఇచ్చామని మంత్రిగారు చెప్పారు. మెడిసిటీకి కూడా ప్రభుత్వం భూమి ఇచ్చినట్లు మా దగ్గర సమాచారం వున్నది. మంత్రిగారి దగ్గర సమాచారం లేకపోవచ్చు. మరొకసారి అధికారులతో సమాచారం తెప్పించుకోవచ్చు. ఈ మూడు హాస్పటల్స్‌కు ఇచ్చిన భూమి ఎన్ని కోట్ల రూపాయల విలువ గలది? కండిషన్స్ పెట్టుకుని కొన్ని కోట్ల విలువగల ప్రభుత్వ భూమి ఇచ్చినప్పుడు ఆ కండిషన్స్‌కు ఒప్పుకుని కూడా ఇంప్లిమెంట్ చేయడం లేదని చెప్పారు. దాని పైన సీరియస్‌గా చర్య తీసుకోవాలి. అందుచేత హౌస్ కమిటీని వేసి విచారణ జరిపి బీద వారికి వైద్య సదుపాయం కల్పించాలని కోరుతున్నాను.

శ్రీ ఓ. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. ప్రభుత్వం నుంచి అన్ని రాయితీలు పొందుతూ పేద వాళ్లకు అవసరమైన చికిత్స చేయని హాస్పటల్స్ పైన ప్రభుత్వ బాధ్యత ఏ రకమైన బాధ్యతో నాకు అర్థం కావడం లేదు. అందుకని దీని పైన సమగ్రమైన సమాచారం రావాలని, దీనికి న్యాయం జరగడానికి హౌస్ కమిటీని వేయాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:– దామోదరరెడ్డిగారు అన్నట్లు మెడిసిటీకి ల్యాండ్ ఇచ్చిన సమాచారం ఎక్కడా లేదు ఎక్విప్‌మెంట్ ఇంపోర్ట్ చేసుకున్నారు. అదే విధంగా జూబ్లీ హిల్స్‌లో దామోదరరెడ్డిగారికి ఇల్లు వున్నందున అక్కడి భూమి విలువ వారికి బాగా తెలుసు. నాకు మాత్రం ఆ విషయం అంతగా తెలియదు. ప్రభుత్వం ఎకరం రు. 8,500 కు ఇచ్చింది. మరి 30 ఎకరాలకు ఎన్ని కోట్లు అవుతుంది, 10 ఎకరాలు ఎన్ని కోట్లు అవుతుందనేది వారే చెప్పాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి (శ్రీకాళహస్తి):– అధ్యక్షా, ఇది చాలా తీవ్రమైన సమస్య. ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం ద్వారా వంద కోట్ల రూపాయల రాయితీలు పొందిన ఈ కార్పోరేట్ హాస్పటల్స్‌కు మనం కోట్ల రూపాయల విలువచేసే పొలం ఇచ్చాము. 14 సంవత్సరాల తరువాత కూడా వారు కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయలేదనే సంగతి తెలుస్తున్నది. కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేయని వాటిని క్యాన్సిల్ చేయవలసిన అవసరం ఎంతయినా వున్నది. అది రివ్యూ చేయాలంటే హౌస్ కమిటీ అవసరం ఎంతయినా వున్నది. దానిని మెరుగు పరచే విధానంలో 5 సంవత్సరాలు కావచ్చు. ఈ 14 సంవత్సరాలుగా వాళ్లు ఏ విధంగా చేస్తున్నారనేది పరిశీలించడానికి హౌస్ కమిటీని వేస్తే మంచిది. ఇంత ధైర్యంగా సమాధానం చెప్పిన మంత్రిగారు మరి హౌస్ కమిటీని వేసే విషయంలో ఎందుకు వెనక్కు పోతున్నారో అర్థం కావడం లేదు. దయచేసి హౌస్ కమిటీకి ఒప్పుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారిని అన్ని పక్షాల వాళ్లు ఒక హౌస్ కమిటీ కావాలని కోరుతున్నారు. గ్రాస్ నెగ్లిజెన్స్ వున్నదనేది అర్థం అవుతున్నది. పేద వాళ్లకు వైద్యం అందుబాటులో వుండాలనే అభిప్రాయంతో కన్సెషన్స్ తీసుకుని, వారికి

వైద్యం చేయడంలో విఫలం అయినట్లు అర్థం అవుతున్నది. దయచేసి అన్ని ఫ్యాక్ట్స్ బయటకు రావడానికి హౌస్ కమిటీని క్యాన్స్టిట్యూట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పెన్నా నాగేశ్వరరావు (పిఠాపురం):– ఈ విషయంలో హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. శేషగిరిరావు (బాపట్ల):– అధ్యక్షా, కండిషన్స్ ఇంపోజ్ చేసినప్పుడు ఆ కండిషన్స్‌ను వయలేట్ చేస్తే ఏమి చర్య తీసుకునేది ఆ అగ్రిమెంటులో వున్నదా? ఒక వేళ వుంటే ఆ ప్రకారంగా చర్య ఎందుకు తీసుకోలేదు? ఇప్పుడయినా సరే ఆ వయలేషన్ క్రింద ఏమి చర్య తీసుకుంటారు?

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:– అధ్యక్షా, పేద వాళ్లకు మేలు జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ ప్రయివేట్ హాస్పిటల్స్‌కు ప్రభుత్వం ఎన్నో రాయితీలు ఇచ్చి, భూములు ఇచ్చినా కూడా అవి దుర్వినియోగం చేసినట్లు, దీని వలన అర్థం అవుతున్నది. అందుకోసం ఈ హాస్పిటల్స్‌లో జరిగే అవకతవకలు కూలంకషంగా బయటకు రావాలంటే హౌస్ కమిటీ తప్పనిసరిగా వేసి దాని పూర్వాపరాలను తెలుసుకుంటే బాగుంటుంది.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:– అధ్యక్షా, కొన్ని హాస్పటల్స్‌కు ల్యాండ్ ఇచ్చాము. కొన్ని హాస్పటల్స్‌కు రాయతీలు ఇచ్చాము. మంత్రిగారు చెప్పినట్లు ఆ 15 శాతం పేద వారికి న్యాయం జరగడం లేదు. అందుకోసం హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ వంకా సత్యనారాయణ:– అధ్యక్షా, మంత్రిగారు న్యాయసమ్మతమైన డిమాండ్‌ను ఆమోదించడం లేదు. మరి ఎందుకో అర్థం గావడం లేదు. పేద వాళ్లకు 15 శాతం ఫ్రీగా వైద్యం చేయాలని కండిషన్స్ పెట్టినా కూడా ఈ 15 సంవత్సరాల నుంచి ఈ పెద్ద హాస్పటల్స్ కోటానుకోట్ల రూపాయలు సంపాదిస్తూ పేద వాళ్లకు వైద్యం చాలా దూరంగా పెట్టారు. ప్రభుత్వ డైరెక్షన్‌ను వయలేట్ చేసి మనం ఇచ్చిన సౌకర్యాలను అనుభవిస్తున్నారు కాబట్టి దీని మీద హౌస్ కమిటీని వేయాలి. భవిష్యత్తులో ఇలాంటి తప్పులు జరగకుండా వుండడానికి పేద వాడికి న్యాయం జరగడానికి హౌస్ కమిటీ కొన్ని నిర్ణయాలు చేస్తుంది గనుక హౌస్ కమిటీని వేయాలి. దీనికి మంత్రిగారు ఎందుకు వెనకాడుతున్నారు?

శ్రీ పి. వెంకట కృష్ణారావు (కొవ్వూరు):– అధ్యక్షా, అపోలో హాస్పటల్ చాలా పెద్ద హాస్పటల్. దీనికి ప్రభుత్వం స్టేట్ నుంచి రాయతీలు యివ్వడం జరిగింది. వారు పేదలకు 15 శాతం ఫ్రీ ట్రీట్‌మెంటు చేయాలి. అది వారు ఫుల్‌ఫిల్ చేయలేకపోతున్నారు. కాబట్టి హౌస్ కమిటీని వేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. చందర్‌రావు (కోదాడ):– అధ్యక్షా, పేద ప్రజలకు న్యాయం చేయడానికి 15 శాతం ఫ్రీగా వైద్యం చేయాలనే కండిషన్స్ పెట్టినా అవి ఫుల్‌ఫిల్ చేయనందువల్ల పేద

ప్రజలకు 15 సంవత్సరాల నుంచి నష్టం జరుగుతున్నది కాబట్టి స్వపక్ష, ప్రతిపక్ష పార్టీలన్నీ హౌస్ కమిటీ వేస్తే బాగుంటుందని కోరుతున్నారు. వెంటనే పరిశీలించి హౌస్ కమిటీ తప్పకుండా వేయాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సాధారణ డిమాండ్స్ మీద ఓటింగ్ పెడితే కొందరు యస్ అంటారు, కొందరు నో అంటారు. కానీ ఇప్పుడు అత్యధిక సభ్యులు యస్ అంటున్నారు కాబట్టి తమరు హౌస్ కమిటీకి ఆదేశాలు ఇవ్వాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, హౌస్ కమిటీని వేయమన్నారు. రెండవది, ప్రయివేట్, హాస్పిటల్స్ రూల్స్‌ను వయలేట్ చేస్తే, ఏమి యాక్షన్ తీసుకొంటారని అన్నారు. రూల్స్‌ను వయలేట్ చేసినట్లయితే-

(a) Invoking of the Bank Guarantee and issuing a notice in the form of demand to pay the entire excise duty to forgo with the interest Sir.

(b) Black-listing the institution for 5 years from any further import of equipment.

ఇకపోతే, హౌస్ కమిటీ వేయమని గౌరవసభ్యులు అడిగారు. హౌస్ కమిటీ వేయడం వల్ల ఎంతవరకు న్యాయం జరుగుతుందో మీరు ఒకసారి ఆలోచించండి. నన్ను ఆలోచించమంటే ఎట్లా?

(ఈ దశలో కాంగ్రెస్, సి.పి.ఐ. మరియు సి.పి.ఎం. సభ్యులు అభ్యంతరం తెలిపారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:- మమ్మల్ని ఆలోచించమంటారేమిటి సార్? ప్రభుత్వంలో ఉంది వారా, మేమా?

(ఇంటర్‌ప్షన్స్)

Mr. Speaker:- I am not going to allow anything. Please take your seats.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- సార్, కోదండరెడ్డి, దామోదర్‌రెడ్డిలు ఇప్పుడు మాట్లాడు తున్నారు. కాని వారు చేసింది ఏమిటి? మా ప్రభుత్వం దేనికైనా సిద్ధమే. చిత్తశుద్ధిగా పనిచేసే శక్తి, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉంది. మీరు ఏ కమిటీ వేయమన్నా, వేయడానికి సిద్ధమే. ఎవరి మీద ఎంక్వయిరీ కమిటీ వేయమన్నా చేయడానికి సిద్ధమే. అయితే మీలాగా భయపడిపోయి పారిపోమని చెబుతున్నాను. మీరు ఎన్నోసార్లు, ఎన్నో సందర్భాల్లో

పారిపోయారు. హౌస్ కమిటీకి, ఎంక్వయిరీ కమిటీలు వేయడానికి శాసనసభను వదిలిపెట్టి పారిపోయారు. కాబట్టి ఈ విషయం మీద హౌజ్ కమిటీని వేస్తున్నాం సార్.

(ఇంటర్ప్షన్స్)

Mr. Speaker:- The Government has agreed for a House Committee. Please take your seat.

'సిస్టాస్'చే ఎన్నికల సర్వే

102-

*35-సర్వశ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్), పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- సమాచార, పౌర సంబంధాల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో, 1994వ సంవత్సరంలో జరిగిన ఎన్నికలకు ఎన్నికల సర్వే జరుపు పనిని ప్రభుత్వం సిస్టాస్ అనే ప్రైవేటు అడ్వర్‌టైజింగు సంస్థకు అప్పగించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో రాష్ట్ర ఖజానాకు అయిన వ్యయం ఎంత?

సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి (శ్రీ దాడి వీరభద్రరావు):- (అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- అధ్యక్షా, సిస్టాస్‌ను ఒక అడ్వర్టైజ్‌మెంట్ ఏజన్సీగానే కాకుండా, ప్రభుత్వానికి సంబంధించిన ప్రచారానికి కూడ నియమించారు. రూల్స్‌కు విరుద్ధంగా నియమించారు. ఈ సంస్థే కాకుండా, అనేక పెద్ద పెద్ద రెప్యూటెడ్ సంస్థలు ఉన్నాయి. వాటి నుండి కొటేషన్స్ కాల్ ఫర్ చేయకుండా, లక్షలాది రూపాయలను ఈ సంస్థ లాభం పొందే విధంగా అవకాశం కల్పించారు. రెండవది, కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలలో గెలుస్తుందా, లేదా, ఎన్ని సీట్లు వస్తాయి అనే విషయాన్ని కూడ సర్వే చేయవలసిందిగా ఈ సంస్థకు అప్పగించడం జరిగింది. కాంగ్రెస్‌కు 105 సీట్లు వస్తాయని ఈ సంస్థ ఇన్ఫర్మేషన్ ఇవ్వడం వల్ల ఈ సంస్థకు కోట్ల రూపాయల ఆదాయాన్ని కల్పించిన మాట వాస్తవమేనా? తరువాత అధ్యక్షా, ఈ విషయాలపై ప్రభుత్వం జీ.ఓ.ఎం.ఎస్. నంబర్ 15, తేదీ 17-1-1995వ ఉత్తర్వుల ద్వారా జస్టిస్ జీ. రాధాకృష్ణారావు అధ్యక్షతన ఎంక్వయిరీ కమిటీ వేసిన మాట వాస్తవమేనా? ఈ సప్లిమెంటరీస్ అన్నీ వాస్తవం అయితే, మీరు ఎన్ని కోట్ల రూపాయలు సిస్టాస్ సంస్థకు చెల్లించారు?

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, రమారమి రూ. 1,58,35,782 లు అడ్వర్టైజ్‌మెంట్స్ నిమిత్తం చెల్లించడం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రచారం చేసే నిమిత్తం ఆనాడు మూడు దరఖాస్తులు రాగా, ప్రిన్సిపాల్ సెక్రటరీ, ఎస్.రే.గారి అధ్యక్షతన ఏర్పడిన కమిటీ ఆ దరఖాస్తులను స్క్రూటినీ చేసి, సిస్టాస్ ప్రయివేట్ లిమిటెడ్‌కు వర్క్‌ను అప్పగించడం జరిగింది. అంతే కాకుండా యాంటీ అరక్ విషయంపై మూడు జిల్లాల్లో సర్వే చేయడానికి గాను రూ. 1,71,000 లు ఈ సంస్థకు శాంక్షన్ చేయడం జరిగింది. కాని ప్రభుత్వం మాత్రం ఎన్నికల సర్వే నిమిత్తం ఏ విధమైన పని అప్పగించలేదు. అయినప్పటికీ ఆ ఆరోపణ ఉంది కాబట్టి జస్టిస్ జి. రాధాకృష్ణారావు కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ పరిధిలో ఈ విషయాన్ని కూడ చేర్చడం జరిగిందని మీ అందరికీ తెలియచేసుకొంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ప్రైమా-ఫేసి కేసు ఉంది కాబట్టి, దీనికి సంబంధించిన అధికారులను ట్రాన్స్‌ఫర్ చేయకపోతే ఎట్లా? అసలే ఇన్‌ఫర్మేషన్ డిపార్టు మెంట్. అంతే కాకుండా అధిక ప్రచారం లేని పత్రికలకు కూడా అడ్వర్టయిజ్‌మెంట్స్ ఇచ్చారు. కమీషన్ యొక్క టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో ఈ అంశాన్ని కూడ చేర్చండి. డైరెక్టరును గాని, డిప్యూటీ డైరక్టరును గాని ట్రాన్స్‌ఫర్ చేస్తేనే ఎంక్వయిరీ నిష్పక్ష పాతంగా జరుగుతుంది. లేకపోతే మళ్లీ ఇర్రెగ్యులారిటీస్ జరిగే ప్రమాదం ఉంటుంది. కాబట్టి ఆఫీసర్స్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడానికి చర్యలు తీసుకొంటారా?

శ్రీ దాడి వీరభద్రరావు:- కమీషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. డైరక్టరును మరియు ఇతర సంబంధిత అధికారులను వారం రోజుల్లోగా ట్రాన్స్‌ఫర్ చేయడం జరుగు తుంది.

Mr. Speaker:- Question Nos. 103 (222) and 104(105) are postponed at the request of the Members.

## సభా కార్యక్రమము

శ్రీ ఎం. కోదండరెడ్డి:- అధ్యక్షా, మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం.

Mr. Speaker:- That has been rejected. You can raise the same subject in the Zero Hour.

శ్రీ డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- అధ్యక్షా, నేను ఇచ్చిన అడ్జర్న్‌మెంట్ మోషన్ విషయం ఏమైంది?

Mr. Speaker:- That Adjournment Motion has been rejected, but you can raise the same thing in the Zero Hour.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్ శ్రీ కామిశెట్టి సుబ్బారావుగారిని నిన్నటి రోజున పట్టపగలు, వారు తన ఇంట్లో కూర్చొని పేపర్ చదువుకొంటూ ఉండగా, లింగారెడ్డి, రమేష్ రెడ్డి అనే *** ఇంకా కొంతమంది ***

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- బాంబులు వేసి, జీపులో ఎత్తుకొని పోయారు...

Mr. Speaker:- The words may be expunged from the record. Last time also, in a similar situation, I told that the words may be expunged.

శ్రీ ఎం. కోదండరెడ్డి:- సార్ గతంలో అనేకసార్లు *** అని తెలుగుదేశం పార్టీ వారు చెప్పడం జరిగింది.

Mr. Speaker:- Last time also, I told that the words may be expunged. I am not allowing such words.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సార్ నా అడ్జర్న్‌మెంట్ మోషన్ ....

Mr. Speaker:- I am going to come to that later.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సార్, నిన్నటి రోజు పట్టపగలు బాంబులు వేసి ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్‌ను ఎత్తుకొని పోయారు. ఈ రోజు పేపర్లో కూడ వచ్చింది. ముఖ్యమంత్రి రామారావుగారు చాలా స్పష్టంగా చెప్పారు. మా ప్రభుత్వం న్యాయానికి, ధర్మానికి నిలబడుతుంది అని. మరి అటువంటి ప్రభుత్వం వారి గుండాలతో ఒక మంచి వ్యక్తిని, సంఘ సేవ చేసే వారిని ఎత్తుకొని పోయారు. అతను చేసిన తప్పు ఏమిటయ్యా అంటే కాంగ్రెస్ పార్టీ గుర్తు మీద ప్రొద్దుటూరు మున్సిపల్ ఛైర్మన్‌గా ఎలక్టు కావడమే. ప్రొద్దుటూరు పట్టణంలో ఎన్నో మతాలతో కులాలతో బాగా ఉండే వ్యక్తి, చాల మంచి వ్యక్తి, సంఘంలో మంచి పేరున్న వ్యక్తి అయిన ఈ వ్యక్తిని అతి దారుణంగా తీసుకొని వెళ్ళిపోవడం చాల అన్యాయం. అసలు అతను బ్రతికి ఉన్నాడా, లేకపోతే చంపారా? అతని పరిస్థితి ఏమిటో దయచేసి Sir, let the Home Minister make a statement immediately on this issue.

** Expunged as ordered by the Chair.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, it is unfortunate that in our state factional politics are taking place .....

(ఇంటర్‌ప్షన్స్)

It is very unfortunate that factional politics have taken undermocratic dimensions. Sir, Smt. Ramalakshmamma, an independent candidate, a councillor was abducted, and consequently again some anti-social elements abducted Sri K. Subba Rao, the Chairperson of the municipality.

శ్రీ డి. నాగేందర్:- అతను బ్రతికి ఉన్నాడో లేదో చెప్పమనండి అధ్యక్షా.

Mr. Speaker:- Mr. Nagendar, please take your seat.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, a detailed answer will be given by the Home Minister after sometime. It seems he has just now arrived to give his answer. Sir, this type of undemocratic activity by anybody has to be condemned. We are discouraging such type of activity.

(ఇంటర్‌ప్షన్స్)

Mr. Speaker:- I am not allowing. Please take your seats The Home Minister is going to make a statement.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- స్పీకర్ సార్, కడపజిల్లా ప్రొద్దుటూరు నియోజకవర్గంలో 10.00
ఈ నెల 3వ తేదీన రాత్రి 11 గంటలకు రామలక్ష్మమ్మ అనే తెలుగుదేశం ఎస్.సి. కౌన్సిలర్‌ను కొందరు కాంగ్రెసు పార్టీకి సంబంధించిన వ్యక్తులు కిడ్నాపు చేయడం జరిగిందని మరునాడు 4వ తేదీ ఉదయం 11 గంటలకు తెలుగుదేశం సానుభూతిపరులు, కౌన్సిలర్ బావమరిది శ్రీ ఓబులేసు ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీసు స్టేషన్‌లో కంప్లయింటు యిచ్చారు. కంప్లయింటులో రామచంద్రారెడ్డిగారు, వరదరాజులురెడ్డిగారి అల్లుడు మరి ఏడుగురు కలిసి కౌన్సిలరును కిడ్నాపు చేయడం జరిగిందని చెప్పడం జరిగింది. పోలీసులు ఎఫ్.ఐ.ఆర్. 2895, అండర్ సెక్షన్ 365 ఐ.పి.సి. కేసు నమోదు చేయడం జరిగింది. అదే విధంగా సంఘటనకు సంబంధించి మరుసటిరోజు 4వ తేదీన పోలీసు కంప్లయింటు యిచ్చేక 5వ తేదీ ఉదయం 9 గంటలకు ఎం. లింగారెడ్డి, అడ్వకేట్ అండ్ అదర్స్ కలిసి శ్రీ కామిసెట్టి సుబ్బారావు, ఛైర్మనుగారిని యింటినుండి తమ జీపులో తీసుకువెళ్ళారని అక్కడ ఉన్న కామిసెట్టి సుబ్బారావుగారి కుమారుడు కృష్ణమూర్తి ప్రొద్దుటూరు పోలీసు

స్టేషనులో ఫిర్యాదు యివ్వడం జరిగింది. దీనిని పురస్కరించుకుని పోలీసులు 2995 కేస్ నెంబరు; అండర్ 147, 148, 365, 149 ఐ.పి.సి. కేసుబుక్ చేయడం జరిగింది. అంతేకాకుండా ఎక్స్‌ప్లోజివ్స్ యాక్టు 3, 5 సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. ప్రొద్దుటూరు ఛైర్మనుగారిని కిడ్నాపు చేశారన్న సంగతి తెలియగానే గౌరవ ముఖ్యమంత్రిగారు ఇక్కడ ఉన్న అడిషనల్ డి.జి.పి. దొరగారిని కడప జిల్లాకు పంపించడం జరిగింది. నిన్న వారు అక్కడకు చేరుకోవడం జరిగింది. కడప జిల్లా పోలీసు క్యాంపులను 3 పార్టీలుగా విభజించి పంపించాము మాకు అందిన సమాచారం ప్రకారం ఛైర్మనుగారు జమ్మలమడుగు ప్రాంతంలో ఉన్నారని విశ్వసనీయవర్గాలు పోలీసులకు సమాచారం పంపడం జరిగింది. ఆయన సురక్షితంగా వున్నట్లు తెలుస్తోంది ఎం.ఎల్.ఏ. వరదరాజులురెడ్డిగారి ప్రకటన ప్రకారం కౌన్సిలర్ రామలక్ష్మమ్మ దంపతులిద్దరూ అక్కడ భద్రంగా వున్నారని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. వారు ఆళ్ళగడ్డ ప్రాంతంలో ఉన్నారని పోలీసులకు అందిన సమాచారం ప్రకారం గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. సభ్యులు ఆందోళన చెందనక్కర లేదు. పోలీసులను 3 టీములుగా విభజించి, ఛైర్మనుగారిని కౌన్సిలర్‌గారిని యిరువురినీ సురక్షితంగా తమ తమ ప్రాంతాలకు తీసుకురావడానికి, గాలింపు చర్యలు తీసుకుంటున్నారు. ఇలాంటి చెడు సంప్రదాయాలను అందరూ ఖండించాలి. కిడ్నాపుల ద్వారా రాజకీయాలు నడపడం తెలుగుదేశ ప్రభుత్వం సమర్థించదు. దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం. అందరూ ఖండించాల్సిన అవసరం వుంది.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:- To some extent it has been answered by the Home Minister. If you want further discussion on this, bring it in another form, but not like this. Please take your seats.

Sir Ch. Vidyasagar Rao:- Sir, I have given an Adjournment Motion...

Mr. Speaker:- Your Adjournment Motion has been rejected. You have given 304 also. It is under consideration.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈవేళ అసెంబ్లీలో కూడా పదవ తరగతి పరీక్షల గురించి చర్చకు వచ్చింది. ఈనాడు 8 లక్షల మంది విద్యార్థులు 10 వ తరగతి వ్రాసే వారున్నారు. గతంలో అవకతవకలు జరిగినప్పుడు ముద్దుకృష్ణమనాయుడుగారు రాజీనామా చేశారు. ఇప్పుడు కూడా మంత్రిగారు రాజీనామా చేయాల్సిన అవసరం ఉంది. శాసనసభలో యింత చర్చ జరిగేక కూడా తిరిగి పరీక్షలు ఎప్పుడు కండక్టు చేస్తారో చెప్పలేదు. అనేక మంది ప్రైవేటుగా వెళ్ళేవారున్నారు. అనేకమంది యిక్కడ యిళ్ళు అద్దెకు తీసుకుని వుంటే, కొందరు హాస్టల్సులో వుంటున్నారు. కోట్లాది రూపాయల భారం పసిపిల్లల మీద పడుతోంది. ఆ పసి పిల్లలను దృష్టిలో వుంచుకుని చెప్పండి, మీరు శాసనసభలోనూ, బయటా ఎక్కడా చెప్పలేదు. ఈ హౌస్ అడ్జర్న్ అయ్యే లోపు పరీక్షల తేదీ చెప్పండి. డేటు ప్రకటిస్తే సరిపోతుంది. చంద్రబాబునాయుడుగారు కూడా వున్నారు. Let him announce a date on which the examinations would be conducted.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇమ్మీడియేట్‌గా డిపార్టుమెంటుతో మాట్లాడి మీకు చెబుతాను. మళ్ళీ మీకు చెబుతాను.

శ్రీ ఎం· కాశిరెడ్డి (కనిగిరి):- తేదీ· 28-3-95న డాక్టర్ ఎల్·వి·రెడ్డి అనే ఆంధ్రా కేడర్ ఐ·ఎ·ఎస్· అధికారిని కొహిమా పట్టణంలో నాగా విద్రోహులు కాల్చి చంపిన విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను·

Mr. Speaker:- In what way are we concerned with it?

శ్రీ ఎం· కాశిరెడ్డి:- ఆ విషయాన్ని సభ దృష్టికి తెస్తున్నాను· ఆంధ్రాకు చెందిన ఒకే బ్యాచ్‌కి చెందిన కృష్ణయ్యను కూడా చంపడం జరిగింది గతంలో· చిత్తశుద్ధి, నిజాయితీ కలిగిన, రాష్ట్రం కాని రాష్ట్రంలో 10 సంవత్సరాలు అక్కడ నిజాయితీతో వ్యవహరించి పని చేసిన యిటువంటి అధికారిని చంపడం జరిగింది· వారి కుటుంబానికి నైతిక స్థైర్యం కలిగించడానికి నాగాలాండ్ ముఖ్యమంత్రిగారిని మన ముఖ్యమంత్రిగారు సంప్రదించి, వారిపై ఒత్తిడి తెచ్చి, కృష్ణయ్యగారికి బీహారు ప్రభుత్వం కల్పించిన ఆర్థిక సహాయం మాదిరిగా ఎల్·వి·రెడ్డిగారి కుటుంబానికి కూడా ఆర్థిక సహాయం చేయాలని కోరుతున్నాను· ప్రాంతీయ తత్వం, దురభిమానంతో ఎల్·వి·రెడ్డిగారిని హతమార్చడం జరిగింది· ఇలా కుటుంబాలను విడిచి, యితర రాష్ట్రాలలో పని చేసే అధికారులకు ప్రత్యేక మైన రాయితీలు కల్పించవలసిందిగా కూడా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను·

శ్రీ డి· నాగేందర్:- అధ్యక్షా, ఇది మునిసిపల్ మినిస్టరుగారికి సంబంధించిన విషయం· ఇప్పుడు వున్న ఆర్థికపరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, డబ్బు ఏ విధంగా వొగు చేయాలి అని ఫైనాన్స్ మినిస్టరుగారు ఆలోచిస్తున్న ఈ తరుణంలో హైదరాబాద్‌లోని ఒక పెద్ద బిల్డరు "లిబర్టీ ప్లాజా" అనే బిల్డింగు కనస్ట్రక్షన్ చేస్తున్నారు· వారికి 33 వేల చదరపు అడుగులకు మాత్రమే అనుమతి ఇచ్చినా, 53 వేల చదరపు అడుగులలో కట్టు కోవడం జరిగింది· దీనికి జన్నత్ హుస్సేన్ అనే ఆనెస్ట్, సిన్సియర్ ఆఫీసర్ వ్యతిరేకించారు· ప్రస్తుతం వారు కట్టిన 53 వేల ఎస్·ఎఫ్·టి·కి ప్రభుత్వం అంగీకరిస్తే, ప్రభుత్వానికి ఇంకా 80 లక్షల రూపాయల ఆదాయం వారినుండి వస్తుంది· కమీషనర్ అయిన జన్నత్ హుస్సేన్ దానిని వ్యతిరేకిస్తే, గౌరవనీయులైన మునిసిపల్ మంత్రిగారు అలాంటి సిన్సియర్ ఆఫీసర్‌ను బదిలీ చేయడం జరిగింది· ఆ కాపీ ఒకటి మీకు పంపుతున్నాను· ఆ బిల్డరు వద్ద నుండి రావలసిన డబ్బు తీసుకొనే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, లేదా అని మీ ద్వారా అడుగుతున్నాను·

10·10 ఉ·

Sri P. Ashok Gajapathi Raju:- The point is noted and appropriate action will be taken.

శ్రీ డి· నాగేందర్:- చిన్న క్లారిఫికేషన్ సార్·

Mr. Speaker:- This is Zero Hour. No clarification is allowed.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, అఖండ గోదావరి నదికి కాటన్ బ్యారేజ్ వద్ద, వ్యాలీరీచ్‌లో డ్రాఫ్ట్ దిగిపోయింది. దీనివలన బ్యారేజ నుండి వాటర్ లీక్ అయి, అది రోజురోజుకు పెరిగిపోతోంది. డ్రాఫ్ట్ కూడా క్రమక్రమంగా క్రిందకు దిగిపోతోంది. ఏ సమయంలోనయినా ఆ బ్యారేజి పతనమయ్యే ప్రమాదం ఉంది. గత పది సంవత్సరాలనాడు ఈ బ్యారేజి కట్టేటప్పుడే ఇందులో లోపం ఉందని అసెంబ్లీలో ఈ విషయం ప్రస్తావించడం జరిగింది. అదేచోట ఇప్పుడు బ్యారేజి లీక్ కావడంవలన సెంట్రల్ డెల్టా నాశనం అయ్యే ప్రమాదం ఉంది. ఇంతేకాక ఈస్టరన్ డెల్టా వెస్టరన్ డెల్టాలోని సేద్యానికి కూడా ప్రమాదం ఏర్పడే పరిస్థితి ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఎక్స్‌పర్ట్సును పంపి, లీకేజి ఏ కారణం చేత జరుగుతోంది? మొత్తం బ్యారేజి కొట్టుకుపోతుందా అనేది పరిశీలన చేయాలి. అక్కడ గత మూడు మాసాలుగా, రూల్సుకు వ్యతిరేకంగా 6 టన్నుల బరువు వున్న లారీలను బ్యారేజి మీదకు ఎలౌ చేయడంవల్లనే ఇటువంటి పరిస్థితి ఏర్పడింది. దీని వలన మహా ప్రమాదం రాబోతుంది. రాష్ట్రంలో దుర్భిక్షం వస్తుంది. ప్రభుత్వం తక్షణమే కదిలి, ఎంక్వయిరీ చేసి తగు చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Which barriage please?

శ్రీ వంకా సత్యనారాయణ:- అఖండ గోదావరి వ్యాలీ రీచ్ వద్ద.

శ్రీ ఎన్. రామమోహనరావు (మంగళగిరి):- అధ్యక్షా, కొద్దిరోజుల క్రితం నర్సరావుపేటలో ఒక విద్యార్థి కాపీ కొడుతుంటే ఒక లెక్చరర్ పట్టుకున్నారు. ఆ విద్యార్థి అమానుషంగా ఆ లెక్చరర్‌ను కత్తితో పొడిచిచంపడం జరిగింది. దాని గురించి ఇంతవరకు ఏ యాక్షనూ తీసుకున్న పాపాన పోలేదు. అక్కడి లెక్చరర్లు అందరూ ఆందోళన చెందు తున్నారు. దానికి సమాధానం చెప్పాలని మంత్రిగారిని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ పి. ఇంద్రారెడ్డి:- గుంటూరుజిల్లాలో పరీక్షలు నిర్వహిస్తున్న సందర్భంలో ఈ సంఘటన జరిగింది. సంబంధిత అధికారులు 4 రోజుల క్రితమే ఖచ్చితమైన చర్య తీసుకోవడం జరిగింది. ఈ సంఘటనకు సంబంధించి ఇప్పటివరకు 6 మందిని అరెస్టు చేయడం జరిగింది. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రామమోహనరావు:- నష్ట పరిహారం చెల్లిస్తారా?

Mr. Speaker:- This is Zero Hour. There is no question of direction. Please take your seat.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్పీకర్ సర్, ఇంతకు మునుపు ఒక ప్రశ్నకు సప్లిమెంటరీ వేసే సందర్భంలో ఇది మంత్రిగారి దృష్టికి తేవడం జరిగింది. విజయవాడ, ముద్దనూరు, థర్మల్ పవర్‌స్టేషన్లను ఐటిసి వారికి అమ్ముతున్నారనీ, ఆ అమ్మడంవలన

వచ్చిన డబ్బుతో కిలో రెండు రూపాయల బియ్యం పథకానికి ఖర్చుచేస్తారని చెప్పడం జరిగింది. ఇదే సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం సంతకం చేసిన మెమొరాండం ఆఫ్ అండర్ స్టాండింగ్ వలన వచ్చిన 21 కోట్ల రూపాయలు వీరు ఫలానా బ్యాంకులో వేశారని అభియోగం. ఈ డబ్బు ఏ బ్యాంకులో వేశారో చెప్పాలి. లేకపోతే డిన్యై చేయాలి. గతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం మీద హైకోర్టులో కేసులు పెట్టడం, అందులో కొన్ని రుజువు కావడం, తరువాత ప్రభుత్వం పోవడం జరిగింది. ప్రభుత్వం అధికారపరంగా certain allegations were made about the functioning of the Government. I am telling it in the interest of the Government కాబట్టి దీనిపై స్టేట్‌మెంట్ ఇవ్వకుండా డిన్యై చేయడం భావ్యం కాదు. ఇప్పుడు ఎర్రన్నాయుడు, అశోక్ గజపతిగారు ఎందుకు నిలబడ్డారో నాకు తెలుసు. శాసనసభ నడుస్తున్నప్పుడు ఏదన్నా అభియోగం ప్రభుత్వం మీద వచ్చినప్పుడు ఒక స్టేట్‌మెంట్ ద్వారా శాసనసభలో డిన్యై చేయాల్సిన అవసరం ఉంది. దీనివలన ఏదో ఉందని అనుమానాలు వచ్చే ఆస్కారం ఉంది. మరి ఇక్కడ చెన్నారెడ్డిగారు వుంటే పర్మిషన్ ఇచ్చేవారేమో. వారు ఇక్కడ లేదు. అది వేరే విషయం. ఇది కలకత్తా బిజినెస్ పేపర్లో వచ్చింది. ఒక ముఖ్యవ్యక్తి తమిళనాడులో ఎలిగేషన్స్ చేయడం జరిగింది. We are all in the State and when certain allegations are made on the Government, the Government should deny it and come out with a statement on the Floor of the House. Somebody is denying that is not the case, but you (Government) are not denying anything.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, Even in the Finance Minister's budget speech, it has been categorically stated that A.P. State Electricity Board is not going to be privatised. That part, he has made very, very clear to this august House.

The second is about allegations. Any one whatever may be his position, can allege. We are not bothered about that. This Government is working for the interest of the people of this State and will continue to work so irrespective of the allegations comingup. If Hon'ble Member wants to raise ...

(Interruptions)

Mr. Speaker:- This is Zero Hour.

Sri Ch. Vidya Sagar Rao:- Certain allegations were made about the functioning of the Government. Let the Hon'ble Chief Minister deny it.

Mr. Speaker:- Please come to the point.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చంద్రబాబునాయుడుగారు డిన్పై చేయవచ్చు. చంద్రబాబునాయుడుగారు ట్యాక్స్డ్ బడ్జెట్ అని చెబుతుంటే, ముఖ్యమంత్రిగారి సన్నిహితులు ట్యాక్స్‌లెస్ బడ్జెట్ అని చెబుతున్నారు. There is a controversy.

Sri P. Ashok Gajapathi Raju:- There is no controversy at all. Why the Member is trying to create confusion? In the Budget Speech itself the Hon'ble Finance Minister has stated that Rs. 211.00 there is going to be taxation of Rs. 211.00 crores.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ట్యాక్స్డ్ బడ్జెట్ అన్నారు. ట్యాక్స్‌లెస్ బడ్జెట్ అని పేపర్లో వచ్చింది. కాంట్రవర్సీ ఉంది కాబట్టి, ఈ ఎం.వో. యూస్ మీద గానీ, ప్రైవేటైజేషన్ మీద గానీ ప్రస్తుతం ఉన్న అనుమానాలను ముఖ్యమంత్రిగారు క్లియర్ చేయాల్సిన అవసరం ఉంది.

Sri P. Ashok Gajapathi Raju:- With regard to the Memorandum of Understandings, the State Government has definitely entered into M.O.Us.... There are no two things about it. If the Hon'ble Member comes in another form then it can be discussed. The Government is not going back on it. But the Government is not going to keep answering to every irresponsible allegation that has been made.

Sri Ch. Vidya Sagar Rao:- Speaker Sir, ....

Mr. Speaker:- No, I am not allowing further. If you want to say anything, you come in another form.

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్ (చాంద్రాయణగుట్ట):- స్పీకర్ సర్, ఇది చాలా ఇంపార్టెంట్ విషయం లిబర్టీ కనస్ట్రక్షన్ బిల్డర్స్‌కు 33 వేల ఎస్.ఎఫ్.టి. నిర్మాణానికి మాత్రమే పర్మిషన్ ఇస్తే వారు 55 వేల ఎస్.ఎఫ్.టి. వరకు కట్టడం జరిగింది. దీనిపై మునిసిపల్ కమీషనర్ జన్నత్ హుస్సేన్, ఓఎస్‌డి వీరభద్రరావు, ఈ ఇద్దరు ఐఎఎస్ ఆఫీసర్లు ఆ బిల్డర్స్‌పైన 80 లక్షల జుర్మానా వేస్తే కూడా వారు కట్టలేదు. పైగా ఎంతో సిన్సియర్, ఆనెస్ట్ ఆఫీసర్లయిన ఈ ఇద్దరిపైన, వారు బాగా లంచం తీసుకున్నట్లుగా
10.20 ఉ. ఓపెన్‌గా పేపర్లో వచ్చింది. ఈ రోజు పేపర్ చూస్తే ఈ న్యూస్ అంతా అందులో ఉంది. దాని గురించి గవర్నమెంట్ ఇమేజ్ పోతుంది. సి.ఎం.గారు ఇట్లా పేపర్స్‌లో స్టేట్‌మెంట్లు

వస్తూ ఉంటే, అసెంబ్లీలో ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి. What is that? What is the story? ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ ఇవాళ పేపర్లో ఇంకొకటి కూడా వచ్చింది. నంద మూరి బసవతారకం ట్రస్టుకు లిబర్టీ బిల్డర్స్ రు. 20 లక్షలు డొనేషను ఇచ్చినట్లు కూడా పేపర్లో వచ్చింది. ఈ మునిసిపల్ అడ్మినిస్ట్రేషను - ఐ.ఎ.ఎస్. ఆఫీసరుగారి గురించి మాకు జవాబు రావాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, Whatever information the Hon'ble Member has, let him come up in proper form. The Government is prepared to answer every thing. During Zero Hour if you insist for an answer, how can I give it?

శ్రీ మహమ్మద్ అమానుల్లా ఖాన్:- పేపర్లో వచ్చింది మీరు అన్సర్ ఇవ్వకుంటే ఎట్లా? గవర్నమెంటు దీనిపైన ఒక స్టేట్‌మెంట్ ఇవ్వాలి.

Mr. Speaker:- If you want to discuss it, you come in another form.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- దీని మీద 304 ఈవాళ అడ్మిట్ చేయండి.

Mr. Speaker:- Give a Notice. I will look into it. Don't interrupt the House.

Sri Asaduddin Owaisi (Charminar):- Hon'ble Speaker Sir, I fully support your view, but regarding the transfer of Municipal Commissioner, the concerned I.A.S. Officer has been abused.

Mr. Speaker:- You must know the Rule. During Zero Hour, if any Member raises particular issue, on the same point other Members are not supposed to speak.

(At this juncture, Sri Amanullah Khan again wanted to raise the issue)

Under whatever Rule you wanted to raise it, give a Notice. I will look into the matter.

Sri Asaduddin Owaisi:- I totally agree with you, Sir. I have already submitted a 304 notice. Sir, in my constituency

for places like Kalapattar, Nawab Kunta, Misti Gunj for the last five days, the power is being cut donw for 7-8 hours ever day. I have a simple solution for this. I request through you to the Hon'ble Government, that the Government allow atleast 2-3 Ministers to stay in the Old City. My personal experience as revealed that whatever the Minister are staying there is no power cut. Then how can they understand the problems which the common man is facing? Sir, One more thing. There is one sub-station office in my constituency But there is nobody to receive complaints. I request the Government to examine the issue...

## అర్జీల సమర్పణ

శ్రీ గాదె వెంకటరెడ్డి (పరుచూర్):- అధ్యక్షా, జయరాముగారు అనే వ్యక్తి. ఎం.ఎ., బి.ఇడి., చదువుకున్నారు, టీచరుగా పనిచేస్తున్నారు. అతని మీద చాలాసార్లు ఎటాక్ జరిగింది. క్యాస్ట్ పరంగా హరిజనుడని అతనిని చాలా ములకన చేయడం జరిగింది. అతను బడిలోకి వెళ్ళడం కూడా చాలా కష్టం అయిపోతోంది. ఎన్ని పిటిషన్లు అతను పెట్టినా, గవర్నమెటు చర్య తీసుకోలేదు. హోమ్ మినిస్టర్‌గారు దీని మీద ఎంక్వైరీ చేసి, 107 ప్రొసీజర్ అయినా లాంచ్ చేస్తే బాగుంటుందని అనుకుంటున్నాను. అతనికి రక్షణ లేదు. గవర్నమెంటు యాక్షను తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను సభాపతికి పంపించిరి)

మిస్టర్ స్పీకర్:- మెంబర్స్ ఎవర్కైనా ఒక రిప్రజెంటేషన్/పిటిషన్ డైరక్టుగా ఇచ్చినట్లయితే, దానిని మేము కన్సిడర్ చేసి గవర్నమెంటుకు పంపిస్తాము. అది సంబంధిత డిపార్టుమెంటుకు చేరడం జరుగుతుంది. కాని మీరు ఒక కవరింగ్ లెటర్‌తో కనుక పంపించినట్లయితే that vill be referred to the Petitions Committee otherwise petitions cannot be referred to the Petitions Committee. They will be forwarded to the concerned Departments.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the Petitions are to be addressed to the Assembly. It is not ...

Mr. Speaker:- That is why, I have already clarified. There are two types one in the form of Representations, which will be forwarded to the concerned Departments and the other form is submission of representations with a covering letter

of the M.L.A. and they will be referred to the Petitions Committee.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, The petitions that are coming here, according to our Rules must be addressed to the Assembly. The Members should send petitions relating to matters of definite public importance and not relating to matters of routine administrative nature.

Mr. Speaker:- That is why, we are scrutinising the petitions sent by the Members.

Sri P. Ashok Gajapathi Raju:- If it is like that, there is no problem.

శ్రీ టి.ఎం.ఎస్.వి. ప్రసాద్ (తాడికొండ):- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో జాయింట్ డైరక్టర్ ఆఫ్ ఎడ్యుకేషను దగ్గర ఒక మీటింగు జరిగినప్పుడు, సీతారామ శాస్త్రి అనే వ్యక్తి డి.ఇ.ఒ. ఆఫీసులో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నటువంటి ఆయన, కులం పేరుతో అక్కడ ఉన్న షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారిని ఇన్‌సల్ట్ చేయడం, తిట్టడం జరిగింది. అదే సందర్భంలో గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారిని కూడా సెక్రటేరియట్‌లో కొట్టారు, మీకు దిక్కులేదు, అని చాలా దుర్భాషలు ఆడడం జరిగింది. జిల్లా షెడ్యూల్డు కులాల వెల్‌ఫేర్ అసోసియేషను వారు కలెక్టరుగారికి, మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి, అందరికి పిటీషన్లు ఇవ్వడం జరిగింది. డి.ఇ.ఒ.గారు దాని మీద వ్రాసిన రిపోర్టు కూడా ఉంది. దీని మీద ప్రభుత్వం వెంటనే యాక్షను తీసుకోవాలని కోరుతున్నాను.

(పిటీషను సభాపతికి పంపించారు)

Sri K.R. Suresh Reddy:- Speaker Sir, I present a Petition signed by Mohd. Raffiq. This is regardng contract labour working with A.P. State Electricity Board in the Generating Stations for the past 17 years. There are almost 2500 workers who need to be regularised. An assurance was given on the Floor of the House. I request you to kindly to pass it on to the Petitions Committee.

(పిటీషనును సభాపతికి పంపించారు)

శ్రీ సిహెచ్. రాంరెడ్డి (మంథని):– 31–3–1995 వ తేదీన గోదావరి ఖని, 2 టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని సింగరేణి కాలరీస్, ఆర్.టి. 111 సెక్యూరిటీ ఆఫీసులో ఆఫీసర్లు కూర్చునే రూమ్‌లో మానవ లోకం సిగ్గుతో తలవంచుకునే ఒక సంఘటన జరిగింది మిట్ట మధ్యాహ్నం 2.30 – 3.00 గంటల మధ్య సెక్యూరిటీ ఆఫీసు రూమ్‌లో గొల్లపల్లి చిన్నమ్మ అనే 42 సంవత్సరాల వయసు గల మహిళ రేప్ చేయబడి, చంపబడ్డది. ఆ రూమ్‌లో ఫైల్స్ అన్నీ చిందర వందరగా పడి ఉండడం, ఆమె చీర ఆమె మెడకు చుట్టబడి చంపబడడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. అక్కడ సెక్యూరిటీ ఆఫీసరు బాలయ్యపై, ఇంత జరిగినప్పటికీ, పోలీసులు ఎటువంటి చర్య తీసుకోవడం లేదు. సింగరేణి కాలరీల అధికారులు గాని, పోలీసులు కాని, బాలయ్యపై ఇంతవరకు ఏమీ చర్య తీసుకోలేదు. కాబట్టి బాలయ్యను అరెస్టు చేసి, అతనిపై చర్య తీసుకోవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(పిటీషన్‌ను సభాపతికి పంపించారు)

శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):– అధ్యక్షా, ఈ రాష్ట్రంలో దాదాపు 10 లక్షల కల్లు గీత కార్మిక కుటుంబాలున్నాయి. వారు చెట్లు ఎక్కుతుండడం పలు సందర్భాలలో చెట్లపైనుంచి క్రింద పడి, తీవ్రమైన దెబ్బలు తగలడం, ఒక్కొక్కసారి మరణించడం జరుగుతున్నది. ప్రభుత్వం నుంచి వారికి ఎటువంటి నష్టపరిహారం రాక వారు చాలా ఇబ్బంది పడతున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిగారు నష్టపరిహారాన్ని పెంచుతామని వాగ్దానం చేశారు. అది వస్తుందని వారు ఎంతో ఎదురు చూసి రాక చాలా బాధపడుతున్నారు. వారికి నష్టపరిహారం మొత్తం పెంచి, అది వెంటనే చెల్లించబడేటట్లు చూడవలసిందిగా ఎక్సైజు శాఖామంత్రిగారిని కోరుతూ, ఈ పిటీషన్ పంపిస్తున్నాను.

(పిటీషన్‌ను సభాపతికి పంపించారు)

**రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన విషయము: విశాఖ, భీమిలి సముద్ర తీరమందున్న 375 ఎకరాల భూమిని ఐ.ఎ.ఎస్. అధికారులకు విక్రయించుటను గూర్చి**

10.30 ఉ. శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):– అధ్యక్షా, విశాఖపట్టణం జిల్లా, భీమిలీ సముద్రతీరం వద్ద నేరెళ్లవలస గ్రామంలో 375 ఎకరాల భూమి అక్కడి కలెక్టర్‌గారి ఆదేశాల ప్రకారం తహశీల్దారు 1980లో భీమిలీ సహకార భవన నిర్మాణం సొసైటీకి అధీనం చేశారు. ఈ సొసైటీని అక్కడ ఉన్న ఐ.ఎ.ఎస్. అధికారులు, న్యాయమూర్తులు,

గ్రామంలో ఉన్న ప్రధానమయిన వ్యక్తులు మొదలైనవారు సుమారు 30 మందితో మొదలు ప్రారంభించారు. ప్రభుత్వ ఆదేశాలు ఏమీ లేవు, కానీ కలెక్టర్‌గారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. బలహీన వర్గాలకు, భూములు లేని పేదలకు ఇవ్వవలసిన ఆ భూమిని ఈ విధంగా కొంత మంది కాజేశారు. 1980వ సంవత్సరంలో కలెక్టర్‌గారు వారికి దాఖలు చేయడం జరిగింది. తరువాత రాను రాను ఈ సొసైటీలో 700 మంది సభ్యులు చేరారు. అది ఎంత విలువయిన భూమి అనేది అర్థం చేసుకోవచ్చు. ఇది 1980లో జరిగిన వ్యవహారం. అప్పటి నుండి ఇప్పటివరకూ జరుగుతూ ఉంది. అప్పటి ప్రభుత్వం కళ్ళు మూసుకుందా అని అడుగుతున్నాను. 1983లో తెలుగుదేశ ప్రభుత్వం వచ్చింది. ఆ ప్రభుత్వం ఏమి చేసింది. తరువాత మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, వారు ఏమి చేశారు, ఇప్పుడు ఈ ప్రభుత్వం వచ్చింది, వీరు ఏమి చేస్తారో? ఇది ఎంతో విలువయిన భూమి. హైకోర్టు తీర్పు కూడా ఇవ్వడం జరిగింది, అందులో ఎటువంటి నిర్మాణ పథకాలు చేపట్టకూడదు. ఎవరయినా చేపట్టి ఉంటే తాత్కాలిక ఉత్తర్వులు తొలగించవలసిందిగా అంటే కనస్ట్రక్షన్ చేసినా కూడా తొలగించవలసిన అధికారం ఉడాకి ఇవ్వడం జరిగింది. వారు మౌనం వహించడం జనరిగింది. తరువాత ప్రభుత్వానికి రేటు నిర్ణయించే అధికారం ఉన్నదని హైకోర్టు తీర్పు ఇవ్వడం జరిగింది. మంత్రిగారి స్టేట్‌మెంట్ చూసినట్లయితే అందులో ఉన్నది నేను చదువుతున్నాను. (11వ పేరా) "ప్రభుత్వ భూమి కేటాయింపు ప్రతిపాదనను ప్రభుత్వమే మంత్రి మండలి ఆమోదంతో మంజూరు చేయవలసి ఉంది. అయినప్పటికీ విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ప్రభుత్వం పూర్వామోదం పొందకుండానే 1980 సంవత్సరంలో ఈ సంఘానికి ఈ భూమిని స్వాధీనం చేశారు. సంఘానికి భూమి కేటాయింపును మంజూరు చేస్తూ లేదా భూమి కోసం మార్కెటు విలువ నిర్ణయిస్తూ ఇప్పటివరకు ప్రభుత్వం ఏ విధమయిన ఉత్తరువు జారీ చేయలేదు." ఇదంతా చాలా స్పష్టంగా ఉంది. ఇదంతా ఐ.ఎ.ఎస్. అధికారులు తమ చేతుల్లోని అధికారాన్ని ఏ విధంగా దుర్వినియోగం చేస్తున్నారో అర్థమవుతోంది. అంతేకాకుండా రేటు కూడా నిర్ణయించడం జరిగింది. మొత్తం లక్షన్నర ఎకరాలు ఖాతరు చేయకుండా ఎకరా ఒక్కంటికి రు. 3,000/- చొప్పున సిఫారసు చేయడం జరిగింది. ఇందులో ఎంతో మంది ఐ.ఎ.ఎస్. అధికారులు, ఇతర అధికారులు, పాలకవర్గానికి చెందినవారు, ప్రతిపక్షానికి చెందినవారు సభ్యులుగా ఉన్నారు. అందరి పేర్లు మంత్రిగారు బయటపెట్టవలసిన అవసరం ఉందని తమ ద్వారా కోరుతున్నాను. ఇంతకుముందు జరిగిన విషయాన్ని ఇప్పుడు గుర్తుకు తెస్తాను. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ అపోజిషన్ పార్టీగా ఉన్నప్పుడు భూమికి సంబంధించిన ఒక ఇష్యూలో పెద్ద కుంభకోణం జరిగినప్పుడు చంద్రబాబునాయుడుగారు దానిమీద హౌస్ కమిటీ వేయమని కోరడం జరిగింది. దానిమీద ఎన్నో సార్లు బాధపడ్డారు, చివరకు స్పీకర్ పోడియం వద్ద కూడా బైఠాయించారు. ఆనాడు న్యాయం జరగాలని వారు ఆ విధంగా కోరారు. ఈనాడు ఇది కూడా చాలా పెద్ద కుంభకోణం ఇష్యూ. 375 ఎకరాలకు సంబంధించి కోట్లాది రూపాయలు సుమారు 50 కోట్ల రూపాయల వరకూ ఆదాయాన్నిచ్చే

విషయం. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ భూమి విషయాన్ని బయటకులాగాలన్న తమ అధీనం లోకి తీసుకోవాలని నేను డిమాండ్ చేస్తున్నాను. హౌస్ కమిటీకి అంగీకరించినట్లయితే, కమిటీ వారు వెళ్లి విచారణ జరిపి ప్రభుత్వానికి రిపోర్ట్ అందించగలరని, తదుపరి ప్రభుత్వం చర్య తీసుకునే అవకాశం ఉంటుందని, చంద్రబాబునాయుడుగారు ఈ డిమాండ్‌ని అంగీకరిస్తారని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ఉంటే వారు హౌస్ కమిటీకి అంగీకరించేవారు, వారు ఎన్నో సందర్భాలలో అంగీకరించడం జరిగింది. ఇప్పుడయినా రెవెన్యూశాఖామాత్యులు హౌస్ కమిటీని అంగీకరిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తమ ద్వారా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి):- అధ్యక్షా, ఈ విషయంలో గత ప్రభుత్వం కానివ్వండి, ఏ ప్రభుత్వమయినాగాని నిర్లక్ష్యంతో వ్యవహరించిందని మనవిచేస్తున్నాను. ఎంత లోపభూయిష్టమయిందో తెలుస్తున్నది. ఎఫ్లుయంట్ సొసైటీకి భూపరిమితి చట్టం ప్రకారం కానీ, ఏ చట్టం ప్రకారం అయినా భూమి ఇవ్వాలి అని ఎక్కడా నిర్ణయించి లేదు. ఈనాడు ల్యాండ్‌లెస్‌పూర్ ఏదయినా నిర్మాణం చేయాలంటే వారి ల్యాండ్‌కి సంబంధించి రాదాపు పది, ఇరవై సంవత్సరాల వరకూ కోర్టులో పెండింగ్‌లో ఉండి ఏమీ చర్య లేకుండా ఉంటే ఎలా? ఈనాడు కోర్టుని అడ్డం పెట్టుకొని ఈ విధంగా చేయడం అక్రమం. నిజంగా విఠల్‌రెడ్డిగారు చెప్పినట్లు హౌస్ కమిటీని వేయాలి. కానీ మొత్తం లక్షన్నర రూపాయలని అన్నారు. ప్రెజెంట్ మార్కెట్ వాల్యూ చూస్తే సెంట్ రు. 20,000/-. ఈ రోజు లక్షన్నర రూపాయలకిచ్చి 15 శాతం ఇంట్రెస్ట్ అంటె ఎంత తక్కువో ఆలోచించవలసిన

10.40 ఉ. అవసరం ఉంది. The affluent society can get away with it ఇది చాలా అన్యాయం. గట్టిగాచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా రేటు ఫిక్సేషన్ కోర్టు నిర్ణయం. కోర్టు ఇవ్వడం అంటూ జరిగితే .... otherwise you put it in auction and sell it. ఈ రకంగా చేయడం సరైనది కాదు. సరైన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వం ఇచ్చిన నోట్‌పరిశీలించినట్లయితే ఈ నేరెళ్లవలస గ్రామంలో సర్వే నెం.49/1లో ఇచ్చినటువంటి 375 ఎకరాలకు సంబంధించి ఒక కుంభకోణం జరిగినదని అర్థమౌతోంది. మొట్టమొదట ఈ భూమి కేటాయించిన సమయంలో సర్వే నెం 49/1 కేటాయించారని దాని తరువాత నావికాదళం వారు ఈ భూమి మాకు కావాల్సి ఉంటుందని కోరిన తరువాత 49/1లో గల భూమి 1180 ఎకరాల 63 సెంట్ల విస్తీర్ణంతో ఎం.సి. క్షేత్రముగా ఉంది. ఈ భూమిని పోరంబోక్ ఇసుక దిబ్బలుగా వర్ణీకరించడమయ్యింది సర్వే నెం. 49/1 లో సంఘం వారు మొదట ధరఖాస్తు చేసుకున్నారు. 655 ఎకరాల విస్తీర్ణానికి దక్షిణ వైపున ఉంది. సంఘం వారు, సర్వే

నెం.49/1 లోని ఉత్తరం వైపునగల 373 ఎకరాల భూమిని వీరికి కేటాయించారు. ఇది రాజుని మించిన రాజభక్త పరాయుణిడిగా క్రింది అధికారులు దీని విలువని ఎకరం 250 రూపాయలు ఇది మరీ తక్కువగా ఉందని చెప్పి పరిశీలించి మూడు వేల చొప్పున సిఫారసు చేస్తే దానిని ఆర్.డి.ఓ.గారు పరిశీలించి దానిని వెయ్యి రూపాయలకు తగ్గించారు. ఈ సంఘం వారు దాదాపు 13 సంవత్సరాలు అభివృద్ధి చర్యలు తీసుకోలేదు. దీనిపైన ప్రభుత్వం సంఘానికి షో కాజ్ నోటీసులు జారీ చేసింది. అనంతరం సంఘం వారు హైకోర్టుకి వెళ్లినప్పుడు దీనిపైన రేటు నిర్ణయించే హక్కు ప్రభుత్వానికి ఉందని హైకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేశారు. అలా రేటు నిర్ణయాధికారం ప్రభుత్వానికి సంక్రమించిన తరువాత అక్కడ ఉన్న కలెక్టర్‌గారు దాని విలువ లక్షా ఏభై వేల రూపాయలు నిర్ణయించినారు. దానిని వారు ఆ రకంగా చెల్లించకుండా, హైకోర్టులో కేసు వీగిపోయిన తరువాత ప్రభుత్వ కార్యదర్శిని పట్టుకొని ప్రభుత్వ ఉత్తర్వుల ద్వారా దానిని మూడు వేల రూపాయలుగా నిర్ణయం చేసి ఆ మూడు వేల రూపాయలకు 15 శాతం వడ్డీగా 1980వ సంవత్సరంలో ఉన్న రేటు ఆధారంగా చేసుకొని నిర్ణయం చేయాలని - ఆ రకంగా వీరు ఒక డైరెక్షన్ ఇస్తే దాని ఆధారంగా ముఖ్య కార్యదర్శి, సి.ఎస్., రెవిన్యూ కమీషనర్‌లు ఇచ్చిన ఆదేశాల మేరకు - దానికి మూడు లక్షల డెభ్బై అయిదు వేలు చెల్లించవలసిన అవసరం ఉంటుందని డైరెక్షన్ ఇచ్చారు. అత్యంత విలువైన భూమిని ఆమోదించాల్సి వస్తే మంత్రి మండలి ఆమోదించిన తరువాత దానికి చట్టపరమైన అధికారం వస్తుంది. అలా అని స్పష్టంగా ప్రభుత్వ నిబంధనలు కూడా ఉన్నాయి. మరి మంత్రి మండలి ఆమోదం లేకుండానే ఆ రకంగా ముఖ్య కార్యదర్శిగారు చెప్పడం అన్నది చాలా అన్యాయం. దీని వెనుక పలుకుబడి కల వ్యక్తులు ఉన్నారన్నది అర్థమౌతోంది. అందుకని ముఖ్యమంత్రిగారు దానిని తాత్కాలికంగా నిలిపివేశారు. దానిని చౌక రేటుకు ఇవ్వడానికి వీలులేదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. దానిని ఆమోదించవద్దు. కోటానుకోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉన్న ఈ భూమిని కేవలం 15 వేలకు ఇవ్వమని చెప్పడం అన్నది ఆనాటి ప్రభుత్వంలో ఉన్న పాలక పార్టీ వ్యక్తులు, ప్రభుత్వం కూడా దాని వెనుక ఉండడం వల్లనే జరిగినదని నా అభిప్రాయం. అందుకని ఏ రకంగా కూడా కేటాయించడానికి వీలు లేదని చెపుతున్నాను. ఈ మొత్తం వ్యవహారం బయటకు రావాలంటే ఒక సభా సంఘాన్ని వేయాలి. ప్రతి విషయానికి మేము సభా సంఘం కోరడం లేదు. ఆ రకంగా సభా సంఘం వేయడం వల్ల దాని వెనుక ఉన్న వ్యక్తులు బయటకు రావడానికి వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అధ్యక్షా, ఈ వ్యవహారంలో చాలా మంది ఐ.ఎ.ఎస్. అధికారులు, ఐ.పి.ఎస్. వారు, రాజకీయ నాయకులు, రిటైర్డ్ జడ్జీలు, affluent persons in the society belonging to Visakhapatnam were involved. అనేక ప్రాంతాల వారు కూడా ఉన్నారు. ఈ డి.ఓ.లు ఎవరు ఇస్యూ

5 ఏప్రిల్, 1995. | రూలు – 304 క్రింద ప్రభుత్వం దృష్టికి తీసుకురాబడిన విషయము: విశాఖ, భీమిలి సముద్ర తీరమందున్న 375 ఎకరాల భూమిని ఐ.ఎ.ఎస్. అధికారులకు విక్రయించుటను గూర్చి.

వేశారు ఎందుకు వేశారు, ఏ ప్రభుత్వం ఇచ్చింది అని ఎవర్నీ తప్పుపట్టడం లేదు. A G.O. was issued on 6.3.1995 which was kept in abeyance on 21.3.95. ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్., రాజకీయ నాయకులలో మంచి వారు ఉన్నారు. అదే విధంగా చెడ్డ వారు ఉన్నారు. దాదాపు 30 సంవత్సరాల క్రితం ఐ.ఎ.ఎస్. ఆఫీసర్స్ సిన్సియర్‌గా కష్టపడి పని చేస్తున్నారని, వారికి ప్రభుత్వం తక్కువ ధరలో భూమి ఇస్తే లోన్ తీసుకొని ఇల్లు కట్టుకొంటారన్న ఉద్దేశ్యంతో మొట్టమొదటి సారి హైదరాబాదులో ఇండ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. అలాగే ఐ.పి.ఎస్. వారికి, రాజకీయ నాయకులకు, జడ్జీలకు ఇచ్చారు. ఇండ్ల స్థలాలు ఇవ్వడంలో తప్పు లేదు కానీ, ఎంత మంది ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. రాజకీయ నాయకులకు ఎన్ని ప్రాంతాలలో, ఎన్ని సహకార సంఘాలలో సభ్యత్వాలు ఉన్నాయి? ఎన్నిసార్లు వారు స్థలాలు తీసుకొన్నారు అనే విషయం ఇప్పుడు ముఖ్యంగా చర్చించుకోవాలి. దాదాపు 10 సంవత్సరాల నుంచి విశాఖపట్టణం ఇండస్ట్రియల్‌గా అభివృద్ధి చెందుతున్నది. గత శాసనసభలో కూడా ఒక అనుమానం తెలియజేశాము. ఎంత మంది కాంగ్రెస్ మంత్రులకు, మాజీ మంత్రులకు విశాఖ పట్టణంలో ప్రభుత్వ స్థలాలు ఉన్నాయో అని అనుమానం వెలిబుచ్చారు. ఇది పత్రికలలో కూడా వచ్చింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆలోచించాలని కోరుతున్నాను. ఒక శాసనసభ్యునికి ఒక స్థలము కానీ ఒక ఇల్లు కానీ ప్రభుత్వం ఇచ్చింది. అది పెట్టుకొని ఇక్కడ శాసనసభను తప్పు దోవ పట్టించి నాకు మళ్ళీ హైదరాబాదులో స్థలం కావాలని, నాకు ఇల్లు లేదని అప్లయి చేసుకొన్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఇవి అందరికీ తెలుసు. I… is not find fault with any particular section of the society like IAS, IPS or judicial officials. దయచేసి ఈ విషయంలో ఒక హౌస్ కమిటీని వేయండి. ఎంత మంది శాసనసభ్యులకు, హైదరాబాదులో కానీయండి మిగతా ప్రాంతాలలో కానీయండి ఎన్నెన్ని స్థలాలు ఉన్నాయి అనేది తెలుస్తుంది. అలాగే ఐ.ఎ.ఎస్. వారికి వివిధ నగరాలలో వివిధ సహకార సంఘాలలో సభ్యత్వం ఉంది. తద్వారా వారు పొందిన స్థలం ఎంత? అటువంటివన్నీ క్షుణ్ణంగా పరిశీలన చేయవలసిన అవసరం ఉంది. సామాన్యుడు తల దాచుకోవడానికి ఒక చిన్న స్థలంలో గుడిసె వేసుకొంటే పోలీసులు వారిని తన్ని బయటకు పంపిస్తారు. శాసనసభ్యులకు ఇచ్చే స్థలాల్లో కూడా కొన్ని సమస్యలు తలెత్తినాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని మీరు ఒక హౌస్ కమిటీని వేసి దర్యాప్తు జరపాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ విషయంలో ప్రభుత్వం వారు వివరమైన స్టేట్‌మెంటు ఇచ్చారు. బహుశా రాష్ట్ర శాసనసభ చరిత్రలోనే ఇంత వివరమైన స్టేట్‌మెంటు ఎప్పుడూ ఇవ్వలేదు. ఎంత వివరంగా ఇచ్చారంటే దాని ఉద్దేశ్యం చాలా సుదూరంగా ఉంది. ఇక్కడ నుంచి విశాఖపట్టణం వరకు అంత స్పష్టంగా ఉంది. ఈ భూమి ఎవరికైతే

ధారాదత్తం చేయాలనుకొంటున్నారో ఏ ప్రభుత్వంలో ఉన్న శాసనసభ్యులైనా, అధికారులైన ఎవరైనా ఉండవచ్చు. నేను ఆ డీటేల్స్‌లోకి పోవడం లేదు. చాలా మంది ధనికులు ఈ విషయంలో ఉన్నారని మీరిచ్చిన స్టేట్‌మెంటు ప్రకారం తెలుస్తోంది. మొట్టమొదటగా అస్సైన్‌మెంటు ప్రపోజల్స్ ఇనీషియేట్ చేయడం జరిగిందని ఇందులో చెప్పడం జరిగింది. అదేవిధంగా దాని తరువాత నావల్ ఆఫీసరు ఒకరు ఈ సొసైటీలో పెట్టుకున్న ఈ నాలుగు వందల ఎకరాల భూమినీ సర్వేనెంబరు 49 ప్రకారం వారికి కాకుండా తమకు ఈయ 10·50 వలసిందిగా కోరారు. అయితే ఈ విషయంలో కోర్టువారు కొన్నిఅబ్జెక్షన్స్ పెట్టడం ఉ. జరిగింది. ఏది ఏమైనా ధనవంతులు, శాసనసభ్యులు, ఐ.ఏ.ఎస్. అధికారులు, ఇతర పార్టీలకు చెందిన వారు అందరూ కలసి మెలసి చాలా హృదయ పూర్వకంగా ఈ కుంభకోణంలో పాలుపంచుకున్నారు. అందుకే యింత కరెస్పాండెన్సు హైకోర్టు వారు, కోర్టువారు అంతా క్షణాలమీద చకచకా నడిపించారు. ఇంతటి సుదీర్ఘమైన సమస్యకు సవివరమైన వివరాలను మీరు మాకు అందించారు. ఈ విషయంలో నావల్ ఆఫీసరు తమ అబ్జెక్షనును తెలిపినప్పుడు నాటి కలెక్టరుగారు ఈ సొసైటీవారిని వేరే ఆల్టర్నేట్ ల్యాండును తీసుకోవలసిందిగానూ, సర్వే నెంబరు, 49 ల్యాండును తీసుకునేందుకు వీలు లేదనీ 19.12.1979లో ఆర్డర్స్ పాస్ చేసినట్లు, వారి ఆదేశానుసారం 31.8.1971నలో సర్వే నెంబర్. 49/1 లోని 400 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకున్నట్లుగానూ ఫైలులో వుంది. అయితే 19వ డిసెంబరు, 1979లో మళ్లీ ఆల్టర్నేట్ కోసం చూడవలసిందిగా అడిగినట్లుగానూ వుంది. ఇదంతా కాంట్రాడిక్టరీగా వుంది. ఇదంతా ఇల్లీగల్‌గా వున్నట్లు స్పష్టంగా వుంది. ఈ విధంగా మంత్రులు, ఇతర అధికారులు, సంపన్నులు అంతా కూడా భూములను తాము స్వాధీనం చేసుకోవడం కొరకు కోర్టులనుంచే స్టే ఆర్డర్స్ పొంది, అధికారులను, చివరకు కోర్టునూ కూడా ఉపయోగించుకోవడం జరిగింది. ఒక దశలో ఈ భూముల్లో నిర్మాణం చేపట్టలేదు కనుక వారి నుండి తిరిగి ఆయా భూములను స్వాధీనం చేసుకోబోతున్నట్లుగా యివ్వబడిన నోటీసులు జారీ చేయబడినట్లు, అందుకోసం తిరిగి ఆ సొసైటీలోని పెద్దలందరూ కోర్టులనాశ్రయించి స్టే ఆర్డర్స్ తీసుకున్నట్లు కూడా ఈ ఫైల్‌లో వుంది. సంవత్సరాలు గడుస్తున్నా ఈ వ్యవహారం తేలలేదు. దానాదీనా యిప్పుడు మార్కెట్ వాల్యూ పెరిగింది గనుక ఆ వాల్యూకు తగినంత పే చేయగలిగిన వారు భూములను తీసుకోండి, ప్రభుత్వం యివ్వడానికి సిద్ధంగా వుంది అని ప్రభుత్వం యొక్క రిప్లై కావచ్చు. అయితే నా సబ్మిషను ఏమంటే, అసలీ సొసైటీలో చేరిన సభ్యులంతా ఈ భూమిని పొందడానికి అనర్హులు. అందులోని వారంతా సంపన్నులే, ఎవరికీ వైట్ కార్డ్సు లేవు. భూమిలేని పేదలు లేరు. కనుక వారినందరినీ అనర్హులుగా ప్రకటించి, ఇందులో సభ్యత్వం పొందిన వారి పేర్లను చెప్పినట్లయితే బాగుంటుంది. బహుశా యిందులో చంద్రబాబు నాయుడిగారి పేరు లేదనుకుంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నా పేరే కాదు. మీ పేరు కూడా లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ప్రభుత్వం వెంటనే తగు నిర్ణయం తీసుకుని ఈ భూమిని యివ్వకుండా క్యాన్సిల్ చేయాలి. నావల్ ఆఫీసరుగారి అబ్జెక్షను ఎలాగూ వుంది, అతి తొందరగా అభివృద్ధి చెందుతున్న పట్టణాలలో ఈ విశాఖపట్టణం ఒకటి. ఇది ప్రపంచం లోని 5వ అత్యంత సుందరమైన పట్టణంగా పేరుగాంచినది. పొల్యూషన్ ఎక్కువ కాకుండా వుండాలంటే యిలాంటి సొసైటీలకు ఇళ్ళ నిమిత్తం స్థలాలను కేటాయించకూడదు. కనుక ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలి. చట్టపరమైన హక్కులు అంటూ వారు కోర్టులకు పోవడం జడ్జిమెంట్లు ఎలాగూ వున్నాయి. ఈ విషయంలో గవర్నమెంటు ప్లీడరు వారికి తన సంపూర్ణ మద్దతును యిచ్చినట్లు చాలా సందర్భములలో కనపడుతున్నది. ఇందులో వున్న పూర్వాపరాలను పరిశీలించాల్సి వుంది. అందుకోసం మీరు ఈ విషయమై ఒక హౌస్ కమిటీని వేసి, పూర్తి విచారణ జరిపి, దీనిని క్యాన్సిల్ చేసి, విశాఖ పట్టణ అభివృద్ధి కోసం ఆ 400 ఎకరాల భూమిని మీరు ఉపయోగించుకోవచ్చు. కనుక వెంటనే హౌస్ కమిటీని వేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- గౌరవ సభ్యులు చాలామంది మాట్లాడారు. విద్యా సాగరరావుగారు యిచ్చిన వివరాలు డిటేల్డ్‌గా వున్నాయన్నారు. నేను ఏ మాత్రం విషయా లను దాచకుండా, ఎటువంటి దాపరికం లేకుండా, అరమరికలు లేకుండా క్రొనలాజికల్‌గా ఏమి జరిగిందన్న వాస్తవాలను మీ ముందుంచడం జరిగింది. వారు సభ్యుల పేర్లు అడిగారు. అవి మొత్తం 3,771 పేర్లున్నాయి. వాటిని మీకు యివ్వడం జరుగుతుంది. అందులో ఐ.ఎ.ఎస్.లు ఎంత శాతం, ఐ.పి.ఎస్. ఎంత శాతం అన్న వివరాలు యివ్వడం జరుగుతుంది. నేను సంపూర్ణ వివరాలను మీకు యివ్వడం జరిగింది. ఈ విషయంలో ఏ మాత్రం జాప్యం జరగకుండా మనమంతా ఈ విషయమై సమగ్రంగా చర్చించుకుందాము. దీనిపై మీ అమూల్యమైన సూచనలు మాకు అవసరం. నేనే ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా వున్నాను. కనుక ఆర్థిక సమస్యల గూర్చి సత్వర చర్యలు చేపట్టాల్సి వుంది. మనకు డబ్బులు చాలా అవసరం. ప్రభుత్వానికి అవసరమైన డబ్బును సమకూర్చుకోవడంలో యిలాంటి విషయాలను సత్వరం పరిష్కరించడం చాలా అవసరం. మొత్తం వాస్తవాలను పరిగణనలోకి తీసుకుని యిక్కడున్న లాయర్లు, లెజిస్లేటర్స్, మేధావులూ మీరందరూ తగు రీతిగా సూచనలు యిస్తే యాక్షను తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఇంతవరకూ మేము ఏ నిర్ణయం తీసుకోలేదు. మా నిర్ణయం ఏమిటంటే ప్రభుత్వానికి ఆదాయం రావాలి. ఈ ప్రభుత్వం యొక్క భూమి పేద వారికి చెందాలని మా ఉద్దేశ్యం. భీమునిపట్నం సహకార గృహనిర్మాణ సంఘం లిమిటెడు వారు, భీమునిపట్నం మండలం, నేరెళ్ళవలస గ్రామంలో సర్వే నెంబరు 49లో వున్న 400 ఎకరాల ప్రభుత్వ భూమిని తమకు ఇవ్వ

ఇవ్వవలసిందిగా 1970లో మొదటిసారిగా కలెక్టరుగారికి అప్లికేషన్స్ పెట్టుకున్నారు. అలాగే విశాఖపట్నం కలెక్టరు 11.10.1971న ఎకరా ఒకటికి 220 రూపాయల మార్కెటు వ్యాల్యూకు యివ్వవలసిందిగా రెవిన్యూ బోర్డును కోరడం జరిగింది. అయితే రెవిన్యూ బోర్డు వారు 10.9.1976లో ఎకరాకు 250 రూపాయల విలువ చాలా తక్కువగా వున్నదనీ, చుట్టు ప్రక్కల గల భూమి విలువ 1,364 రూపాయలు వుందనీ, అంతేగాకుండా సంఘం లోని సభ్యులందరు అప్పటో్నే, అప్పటికే సంపన్నులు కనుక వారికి భూమిని యివ్వ కూడదని అబ్జక్ట్ చేయడం జరిగింది 5.1.1971న అప్పటి బోర్డు సభ్యులు ఆ భూమిని తనిఖీ చేయడం జరిగింది. ఆనాటి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్ ఛైర్మన్ ఈ భూమి టౌనుకు చాలా దూరంలో వుంది కనుక దానికి అవసరమైన సౌకర్యాలు కల్పించలేము కనుక ఈ భూమికి బదులుగా మరో భూమిని తీసుకోవలసిందిగా సజస్టు చేశారు అయితే మన విద్యాసాగరరావుగారు చెప్పినట్లుగా 27.2.1979లో తూర్పు నావికాదళ చీఫ్ ఒక లెటర్ రాశారు అందులో ఈ సొసైటీకి యివ్వబడే భూమి మాకు యివ్వండని అడగడం జరిగింది. దానిపైన ఈ సర్వే నెంబర్‌లో 1180 ఎకరాల భూమి వుంది కనుక దానిని తమకు యిచ్చి, ఉత్తర భాగాన వున్న 374 ఎకరాల భూమిని ఈ సొసైటీ వారికి ఇవ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. ఆ విధంగా యింకొక చోట వున్న భూమిని వీరికి యివ్వడానికి ఒప్పుకోవడం జరిగింది. అయితే ఈ 400 ఎకరాలనుండ 29.2.1980న ఈ సంఘానికి ఎకరా 3 వేల రూపాయల చొప్పున సిఫారసు చేస్తూ ఆనాటి ఎం.ఆర్.ఓ. తహసీల్దారుకు రికమెండ్ చేయడం జరిగింది. ఆర్.డి.ఓ. 3 వేల రూపాయలు కాదు వేయి రూపాయలు చాలనీ దానికి విలువకట్టడం జరిగింది. ఆనాటి కలెక్టరు 3–12–1982న యిది మార్కెటు వ్యాల్యూకంటే తక్కువగా వుంది, కనుక ఈ విషయం మనకు తెలియదు, ప్రభుత్వమే డిసైడ్ చేయాలని, దానిని ఫైనలైజ్ చేయకుండా వదలడం జరిగింది. ప్రభుత్వ రేట్ అంటూ 1000 రూపాయల రేట్‌తో మొత్తం ల్యాండంతా వారు హ్యాండోవర్ చేసుకోవడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా హ్యాండ్‌ఓవర్ చేసిన ల్యాండు 21.9.82 తేదీన మూడునెలల లోపల ఈ ల్యాండు డెవలప్‌చేయమని ఆర్డర్సు ఇష్యూ చేయడంజరిగింది. ఆ విధంగా ల్యాండు డెవలప్ చేయలేదు కాబట్టి 9–6–91 తేదీన ఈ ల్యాండు మీరు డెవలప్ చేయలేదు కాబట్టి దీనిపైన యాక్షన్ తీసుకొంటామని కలెక్టరుగారు నోటీసు పంపించారు. ఆ నోటీసు పైన సొసైటీ వారు కోర్టుకు పోవడం జరిగింది. కోర్టులో మొట్టమొదటి సారిగా 15–11–92 తేదీన హైకోర్టులో ఒక ఉత్తర్వు ఇస్తూ దీనిపైన ఏ మాత్రం కన్‌స్ట్రక్షన్స్ కట్టకూడదని, ఎవరైనా కనస్ట్రక్షన్స్ కట్టినా దానిని తొలగించడానికి కలెక్టరుగారికి, అర్బన్ డెవలప్‌మెంట అథారిటీ వైస్ ఛైర్మన్‌గారికి అధికారం ఉందని ఆదేశాలు ఇచ్చారని చెప్పి మీకు తెలియజేసుకొంటున్నాను. మళ్లీ ఒక రిట్‌పిటీషన్ ఫైలు చేస్తూ నెం. 1147/92 యథాస్థితి 1980లో మాకు హ్యాండోవర్ చేశారు, కంటిన్యూ చేయమని చెప్పి సొసైటీవారు ఇంకో రిట్ పిటీషన్ ఫైలు చేయడం జరిగింది. ఆ రిట్ పైన 7–4–93 తారీఖున కోర్టు జడ్జిమెంటు ఇచ్చింది. దాని ప్రకారం ఈ కేసులోని వాస్తవాలను

11.00 ఉ.

పరిస్థితులను పూర్తిగా పరిశీలించిన మీదట ప్రభుత్వం సంఘానికి కేటాయించడం సముచితం అని 7-4-93 తేదీన హైకోర్టు డెసిషన్ ఇవ్వడం జరిగింది. అయితే సంఘంతో సంప్రదించిన పిదప అవసరం అని భావించినట్లయితే నియమనిబంధనలు నిర్ణయించడానికి ప్రభుత్వానికి హక్కు ఉందని హైకోర్టు చెప్పడం జరిగింది. అంతిమంగా ఎకరం ఒక్కంటికి 1000/- రూపాయలని భూమి ధర రుజువు చేయడానికి ఎలాంటి ఆధారాలు లేవు. ప్రభుత్వం సంఘంతో సంప్రదించి ఒక సబబైన మార్కెటు విలువ నిర్ణయించడానికి ప్రభుత్వానికి హక్కు ఉందని డెఫినెట్గా చెప్పడం జరిగింది. 3 లక్షల 74 వేల రూపాయలు చెల్లించి మొత్తం 13 సంవత్సరాల నుంచి వాళ్ల ఆధీనంలో ఉంది. ఈ భూమి డెవలప్ చేయడం కోసం 70 లక్షల రూపాయలు ఖర్చు పెట్టినారని కోర్టు అబ్జర్వేషన్లో చెప్పడం జరిగింది. అంతే కాకుండా భూమి కేటాయింపులలో తదుపరి జరిగిన జాప్యం కూడా సంఘం సభ్యులకు మరింత ఇబ్బందిగా ఉందని 6 నెలలు లోపల దీనిని పూర్తి చేయాలని చెప్పి కోర్టు అభిప్రాయ పడింది. ఇక్కడనే కోర్టు మాట్లాడుతూ ప్రతివాదులు ప్రామిసరీ ఇస్టోపల్ సిద్ధాంతానికి కట్టుబడి ఉండాలని కూడా కోర్టు అభిప్రాయపడింది. ఎవరైతే అనుభవం ఉందని సంఘంతో ల్యాండు కన్సిడరేషన్ తీసుకొని దీని పైన ఫైనలుగా మార్కెట్టు వ్యాల్యూ డిసైడ్ చేయమని చెప్పి కోర్టు చెప్పింది. 16-7-93 తేదీ నాడు ఎవరైతే గవర్నమెంటు ప్లీడరు ఉన్నారో ఆయన ఇది అపీలుకు పోవలసిన పని లేదని అపీలుకు పోతే మనకు నష్టం వస్తుందని చెప్పడం జరిగిందని మీకు తెలియజేస్తున్నాను. దీనిని బేస్ చేసుకొని కలెక్టరుగారు 27-8-93 తేదీన ఒక లక్షా 55 వేల రూపాయలు మార్కెటు వ్యాల్యుగా డిసైడ్ చేశారు. అయితే ఇక్కడ నుంచే మళ్లీ వీళ్లు కోర్టుకు వెళ్లడం జరిగింది. కోర్టు ధిక్కారం నేరం క్రింద ఎందుకంటే వాళ్లను సంప్రదించి డిసైడ్ చేయమని చెప్పిందని మాతో సంప్రదించకుండా వన్ సైడ్ యాక్షన్ కలెక్టరుగారు తీసుకొన్నారని చెప్పి కంటెంప్టు క్రింద కోర్టుకు వెళ్లారని చెప్పి మీకు తెలియచేస్తున్నాను. 1-3-94 తేదీన కోర్టు ఇంకో జడ్జిమెంటు ఇవ్వడం జరిగింది. ఈ సంఘం, ప్రతినిధివర్గం నాలుగు వారాల లోపల ప్రభుత్వానికి తమ ప్రతిపాదనలు సమర్పించిన పిదప ప్రభుత్వం సంఘంతో సంప్రదించి తుది నిర్ణయం తీసుకోవాలని కోర్టు డైరెక్షన్ ఇచ్చిందని మీకు తెలియచేస్తున్నాను. దీనిని బేస్ చేసుకొని 29-8-94 తేదీన ప్రభుత్వానికి సొసైటీ వారు వినతి పత్రం ఇచ్చారు. దాని పైన డిస్కస్ చేయడం జరిగింది. 1989 నుంచి ల్యాండ్ మాత్రం పొసెషన్లో ఉంది అప్పుడు 4 వేల రూపాయలు మార్కెట్ వ్యాల్యూ ఉంది అని ఆ వ్యాల్యు ప్రకారం చెప్పడం జరిగింది. దీని పైన ప్రభుత్వం వారు కలెక్టరుగారిని అడగడం జరిగింది. కలెక్టరుగారి క్లియర్గా చెబుతూ అప్పుడు 4 వేల రూపాయలు ఉన్న మాట వాస్తవమే. ప్రక్కనున్న భూముల డాక్యుమెంట్సు లేవు కనుక మనం ఏ విధంగా ఆలోచించినా ఎకరం లక్షా 50 వేల రూపాయలుగా వున్న రేటు సబబు అని కలక్టరుగారు మళ్లీ కన్ఫర్మ్ చేశారు. మళ్లీ ఇవి అన్నీ ప్రతిపాదనలు రావడం రెవెన్యూ, ముఖ్య కార్యదర్శి ఇవి అన్నీ పరిశీలించినప్పుడు ఇక్కడ

కొంచెము డిసిషన్ తీసుకోవడం జరిగింది. టోటల్‌గా ఆ రోజు తీసుకున్న మార్కెటు వ్యాల్యు తీసుకొని రిమైనింగు ఎమౌంటుకు ఎంత డబ్బులు చెల్లించాలో ఆ డబ్బులకు 15 శాతం వడ్డీ తీసుకొనేటట్లు ఆ విధంగా సొసైటీతో సంప్రదింపులు చేయాలని కలక్టరుగారు తెలిపిన విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను. అదే మొన్న పేపర్లో వచ్చింది. ఇవి ప్రభుత్వ దృష్టికి రావడం, వస్తూనే వెంటనే మేము పంపించాము. ముఖ్యమంత్రిగారు కూడా దాని మీద ఎండార్సుమెంటు ఇవ్వడం జరిగింది. ఎట్టి పరిస్థితులలోను కూడా ఫర్దర్ యాక్షన్ తీసుకోవద్దు అని వెంటనే కలక్టరును కోరాము. దాని ప్రకారం ఇంతవరకు ఏమీ యాక్షన్ తీసుకోలేదని తెలియజేస్తున్నాను. మామూలుగా అయితే 374 ఎకరాలు కాబట్టి ఈ ల్యాండు గురించి ప్రభుత్వాన్ని సంప్రదించి పిదప మంత్రిమండలి ఆమోదం లేకుండా ఎవ్వరికి ఇవ్వడానికి వీలులేదు. అయితే ఆ రోజు కలక్టరుగారు దానిని బై పాస్ చేసి హ్యాండు ఓవర్ చేయడం జరిగింది. ఆ విధంగా మొదట్లోనే దీని మీద కొంత ఇది జరిగిందని మీకు తెలియ చేసుకొంటున్నాను. అందులో ఏమీ లేదని క్లియర్‌గా చెప్పడం జరిగింది. నిన్న మొన్నటిది కాదు, ఇది 7-4-93 తేదీన కోర్టు తీర్పు ఇచ్చినప్పటి నుంచి ఫైలు క్రిందికి పైకి కదులుతూ వుంది. మొట్టమొదట వీళ్లు కోర్టుకు పోయే వరకు ప్రభుత్వానికి కూడా తెలియదు. వీళ్లు కోర్టుకు వెళ్లిన తరువాత అర్బన్ డెవలప్‌మెంటు అథారిటీని పార్టీ చేయడం, ప్రభుత్వాన్ని పార్టీ చేయడం జరిగింది. ఆ రోజు ప్రభుత్వాన్ని పార్టీగా చేసినప్పుడే ప్రభుత్వ దృష్టికి వచ్చిందని మీకు తెలియచేసుకొంటున్నాను. మేము ఈ యిష్యూలో చాలా ఓపెన్ మైండుతో ఉన్నాము. ముఖ్యమంత్రిగారితో డిస్కస్ చేశాము. మీరు అనుకొన్న ప్రకారం దీనిని ఎవరికో సంపన్నులకు ఇవ్వాలనే ఉద్దేశ్యం ఈ ప్రభుత్వానికి లేనే లేదు. ఈ రోజు మెంబర్సు వివరాలు అన్నీ కావాలని చెప్పారు. ఆ వివరాలు అన్నీ నా దగ్గర ఉన్నాయి. అందులో బ్రేకప్‌తో చెబుతున్నాను. ఆల్ ఇండియా ఆఫీసర్సు అని కొంత మంది అంటున్నారు అది వాస్తవం కాదు. మొత్తం 44 మంది ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అందరూ కలసి ఉన్నారు. అదర్ వి.ఐ.పిలు 9 మంది ఉన్నారు. వి.ఐ.పిలు అన్నీ కేటగిరీలకు చెందిన వారు 42 మంది ఉన్నారు. స్టేటు గజిటెడ్ ఆఫీసర్లు 250 మంది ఉన్నారు. స్టేటు ఎన్.జి.ఓ. లు 2,650 మంది ఉన్నారు. పబ్లిక్ సెక్టార్ ఆఫీసర్లు 171 మంది ఉన్నారు పబ్లిక్ సెక్టారు స్టాఫ్ 553 మంది ఉన్నారు. టీచింగ్ ప్రొఫెసర్సు 58 మంది ఉన్నారు. టీచింగ్ లెక్చరర్సు, రీడర్సు 144 మంది ఉన్నారు. టీచర్సు 61 మంది ఉన్నారు. నాన్ టీచింగ్ స్టాఫ్ 29 మంది ఉన్నారు. డాక్టర్సు 190 మంది ఉన్నారు. అడ్వకేట్సు 50 మంది ఉన్నారు. జడ్జీలు 17 మంది వేరియస్ స్టేజస్‌లో ఉన్నారు బిజినెస్, అగ్రికల్చర్, హౌస్‌వైఫ్స్ అంతా కలిపి 1437 మంది ఉన్నారు. ప్రైవేటు ఆర్గనైజేషన్సులో పని చేసే వారు 487 మంది ఉన్నారు. సొసైటీలో రెండు ప్లాట్లు కల్గిన వారు 229 మంది ఉన్నారు. ఇవి అన్నీ కలిపి 3,771 మొత్తం మెంబర్లు ఉన్నారు. ఈ విధంగా 394 ఎకరాలు కొనడం జరిగింది. అందరూ హౌస్ కమిటీ అడిగారు. హౌస్ కమిటీ వేస్తే మరి 6 నెలలో, సంవత్సరమో జాప్యం పడుతుంది అది కాకుండా ఫ్యాక్ట్స్ అన్నీ మన దగ్గర

ఉన్నాయి, లేకపోతే హౌస కమిటీ కావాలి. ఫ్యాక్ట్స్ అన్నీ ఉన్నాయి. ఇప్పుడు డిసిషెన్ మాత్రమే తీసుకోవాలి. దయచేసి మీరు అర్థం చేసుకోండి. మీరు ఏ విధంగా చెబితే, హౌస్ ఏ విధంగా కోరితే ప్రభుత్వం ఆ విధంగా డిసిషెన్ తీసుకోడానికి సిద్ధంగా వుంది. దీంట్లో అరమరికల లేవు. అపోహాలు వద్దు. మీరు చెప్పండి మేము డిసిషను తీసుకొంటాము. మా నాయకుడు డైరెక్షన్ ఇచ్చారు. ఏదో కావాలని పేర్లు చెప్పడానికి నేను సిద్ధంగా లేను ఎందుకంటే వాస్తవాలు అన్నీ దీంట్లో ఉన్నాయి. ఇక్కడ రాజకీయాలు చేయదలచుకోలేదు. అందరి పేర్లు కూడా ఇందులో వివరంగా చదువుకోవచ్చు. టేబుల్ మీద పెడుతున్నాను. దీని పైన కాంక్రీట్ డిసిషన్ ఇస్తే దాని పైన ప్రభుత్వం వెంటనే చర్య తీసుకొంటుందని మీ అందరికి తెలియచేసుకొంటున్నాను.

11.10 ఉ. శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఇది అత్యంత ప్రాధాన్యతగల అంశం కాబట్టి మేము 304 క్రింద అడిగాము. దీనిలో నేను ఫస్టు సిగ్నెటరీని 25 సంవత్సరాలు దీర్ఘ కాలిక చరిత్రగల ఇస్యూ ఇది. చాలాసార్లు ప్రభుత్వాలు మారాయి, చాలా మంది ముఖ్య మంత్రులు వచ్చారు. చాలా మంది ఆఫీసర్లు వచ్చారు. ఆనాడు సభ్యత్వము కోసము అప్లయి చేసిన వారిలో చాలా మంది రిటైర్ద్ అయిపోయి వుంటారు. కొందరు చచ్చిపోయి వుంటారు. దీనికింత ప్రాధాన్యత ఎందుకు వచ్చిందని అంటే, 25 సంవత్సరాల క్రిందట వున్న విశాఖపట్టణం ఇప్పుడున్న విశాఖపట్టణం-it is altogether different. హౌస్ కమిటీ కాకపోతే మమ్మలను సలహాలిమ్మని అడిగారు. మంత్రిగారు చాలా డిటెయిల్స్ ఇచ్చారు, సంతోషం. ఆ వివరాలు హౌస్‌లో పెడితే ప్రజలందరకు తెలిస్తే బాగుంటుందనే అభిప్రాయంతో వున్నాను. ఒకచోట సొస్తైటీలో మెంబర్‌షిప్ తీసుకొని, స్తైట్ తీసుకొని, మరొక సొస్తైటీలో నేమ్ ప్లేస్‌లో రెండూ తీసుకొన్న వాళ్ళున్నారు. హైదరాబాదులో వుండి, విశాఖపట్టణంలో వుండి, అలాగే విజయవాడలో వుండి ఇట్లా స్తైట్ వున్నవాళ్ళ వున్నారు. Even according to the societies Act, they cannot avail the opportunity at more than one place. ఇది ఎంత గమ్మత్తుగా వుందో చూడండి. శివౌరందంబోకు, ఇసుక దిబ్బలు కలిగిన స్థలం, అటువంటి స్థలాన్ని అంత బాగా పనికివచ్చేట్లుగా 25 సంవత్సరాలు తరువాత తయ్యారయింది, అంటే ప్రతి యొక్కరూ దానివెంటే వున్నారు. ఎక్కడయినా సొస్తైటీలో వున్న వారికి ఒకచోటే స్తైట్ పొందటానికి అర్హత వుంది. పెద్ద పెద్ద వాళ్ళంతా అందులో వున్నారు. ప్రతియొకటి వారి దగ్గరుంది. ప్రభుత్వానికి నష్టం జరగకుండా, బాగా ఆదాయం వచ్చేవిధంగా చూడాలి. మరొకటి, మార్కెట్ వ్యాల్యూ ప్రకారం - కోర్టు ధిక్కరణకు గురించి కాకుండా, 1970లో ఎంత మంది మెంబర్లున్నారు? When the Society was registered, how many members were there? ఇప్పుడు, 3,700 మెంబర్లని అంటున్నారు. Because the value has increased సబ్సీక్వెంట్‌గాఎప్పుడెప్పుడు పెంచారు? అనే వివరాలు మా అందరకు

కావలసి వుంది. ప్రతి ఐదు సంవత్సరాలకు బాగా పెరుగుతూ వచ్చింది. ఈ మధ్య ఇంకా బాగా పెరిగి వుంటుంది. మీరేమి చర్యలు తీసుకున్నా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చి ప్రజలు అపార్థం చేసుకోకుండా వుండాలి. మేము ఏమి చర్యలు కావాలని కోరినా బలపరుస్తామని వారంటున్నారు. We are ready even for cancellation or for alteration or for payment of market value whatever it is.. వారు ఎంత హృదయపూర్వకంగా వున్నారో, మేము అంతే వున్నాము. కానీ, పౌరంబోకు, ఇసుక దిబ్బల్లాగా, రు. 250 లకో, లక్షకో, వెయ్యికో పోయే విధంగా కాకుండా, ప్రజలు అపార్థం చేసుకొనే విధంగా కాకుండా చర్యలు తీసుకొమ్మని కోరుతున్నాను

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నాగేశ్వరరావుగారు చెప్పినట్లుగా 1969-70 నుండి వరుసగా నా దగ్గర ఫిగర్స్ వున్నాయి. చదవమంటే చదువుతాను.

Mr. Speaker:- You place it on the table of the House.

Sri N. Chandrababu Naidu:- I am placing before the House. 1969-70లో 20 మంది మెంబర్స్‌తో స్టార్ట్ అయింది. 1970-71 లో 1615 మంది వున్నారు. 71-72 లో 1677 అయింది. 72-73లో 1689, 73-74లో 1697 మంది వున్నారు. కావాలంటే ...

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- వివరాలు టేబుల్‌మీద పెట్టండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మొత్తం వివరాల దీనిలో వున్నాయి. మీరందరూ. క్యాన్సిల్ చేయమంటే క్యాన్సిల్ చేయటానికి సిద్ధంగా వున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మీరు వివరాలు విపులంగా చెప్పినందుకు కృతజ్ఞతలు తెలుపుకొంటున్నాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఏమి చెప్పినా ఆ ప్రకారం ఆర్డర్ వేయడానికి సిద్ధంగా వున్నాను. ఆక్షన్ వేయాలంటే ఆక్షన్ వేస్తాను. ఈ హౌస్ యొక్క ఎండార్స్‌మెంట్‌ని బట్టి చర్యలు తీసుకొనడానికి సిద్ధంగా వున్నాను. మార్కెట్ వ్యాల్యూ ప్రకారం అమ్మమంటే ఆ విధంగానైనా చేస్తాను. లేదా దీనికి ఎమెండ్‌మెంట్ తెమ్మంటే, అమెండ్‌మెంట్‌కు మనకు అవకాశముంటే లీగల్‌గా మనము కోర్టుకు వెళ్ళడానికి అమెండ్‌మెంట్ విషయంలో సపరేట్ యాక్ట్ తెస్తాం. ఏమి కావాలో చెప్పండి. నా దగ్గర

వాస్తవాలున్నాయి హౌస్ కమిటీని వేసినట్లయితే మరల 6 నెలలో, సంవత్సరమో పడి, కాలయాపనకు ఆస్కారమేర్పడుతుంది. అందుకు మేము సిద్ధంగా లేము. ఈరోజే యాక్షన్ తీసుకోవాలి. అవసరమయితే ఇంకా 3 గంటల టైం తీసుకొని డిస్కస్ చేయండి.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– అధ్యక్షా, నేను హౌస్ కమిటీని కోరడం లేదు. ముఖ్యంగా దీనికి సంబంధించినంతవరకు మంత్రిగారు వినాలి. వివరాలన్నీ సభ ముందు వుంచండి. విశాఖపట్టణంలాంటి – ఒక మిత్రుడు కోట్ చేశారు. గత సంవత్సరములో చిన్న ఘటన జరిగింది. స్థలం లేక పేదవాండ్లు కొండలపైకి జనం ఎక్కారు. విశాఖపట్టణంలాంటి మహా సిటీలో కొండలపై పేదలు ఇండ్లు కట్టారు. ఇప్పుడున్న ప్రధాన మంత్రిగారు పీకేయ మని పెద్ద గొడవ చేస్తూ ఆయన హడావిడి చేశారు. ఇప్పుడు పరిశీలిస్తున్న భూమి చాలా విలువైన భూమి. ప్రభుత్వానికి ఆదాయం రావాలి. కోర్టుకు సరియైన డైరెక్షన్ వుండేట్లు ఆలోచన చేయండి. సభా సంఘం పేరుతో ఆలస్యము జరగడానికి వీలులేదు. ఆ పద్ధతిలో అంగీకరించడానికి మేము సిద్ధంగా వున్నాము, పేద వారికి ప్రయారిటీ ఇవ్వ దలచుకుంటే, గుడిసెలు లేని వారికి ముందు ప్రయారిటీ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. ప్రభుత్వము ఏమి నిర్ణయం తీసుకున్నా, ప్రభుత్వానికి ఆదాయం వచ్చేట్లు చూడాలని మనవి చేస్తున్నాను. ప్రభుత్వమే పరిష్కారము చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):– అధ్యక్షా, గౌరవనీయ మంత్రివర్యులు చెప్పారు. గౌరవ మంత్రిగారు ఏమన్నారంటే "మీరు ఏమి చెబితే ఆ విధంగా చేయటానికి మేము సిద్ధంగా వున్నాము", అని అంటున్నారు. ఈ ప్రభుత్వము వచ్చి మూడున్నర నెలలయింది వారు జి.ఓ. ఇస్యూ చేశారు. ఏ ఉద్దేశముతో ఆ జి.ఓ.ను ఇస్యూ చేశారు? నేను వారిని కోరేది ఏమిటంటే; మీరు ఇటువంటి పనులు ఎందుకు చేస్తారు? మరల, క్యాన్సిల్ చేయాలా వద్దా అని మా తలకాయలపై ఎందుకు పెడతారు? ఈ తప్పుడు జి.ఓ.లు ఎందుకు ఇస్తారు? క్యాన్సిల్ చేయడం ఎందుకు. ప్రభుత్వ ఎంప్లాయీస్ విషయంలో ఇదే విధంగా అయింది. బోగస్ కార్డుల విషయంలో ఇదే విధంగా అయ్యింది. ఇప్పుడు దీని విషయంలో జి.ఓ.ను ఎందుకు ఇచ్చారు? దీని బ్యాక్‌గ్రౌండ్ ఏమిటి? ఇవన్నీ నిజానిజాలు బయటికి రావలెనని మేము అసెంబ్లీలో ప్రశ్న వేశాము. దీన్ని మీరు ఎలా చేశారు. అందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను క్యాన్సిల్ చేయమని, క్యాన్సిల్ చేస్తామని అనటం సరియైనది కాదు. దీని మీద హౌస్ కమిటీని వేయండి అసలు విషయం బయటకు రావాలి. ధైర్యముంటే హౌస్ కమిటీని వేయండి. ఏమి చేయాలో ఆ కమిటీయే నిర్ణయం చేస్తుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మంత్రివర్యులు ఎప్పుడయితే ప్రతిపక్ష పార్టీ నుండి, వెంట్రుకవాసి భేదాభిప్రాయాలు వుంటే దాన్ని అవకాశంగా తీసుకొని, వారు గోల్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులంతా ఏకాభిప్రాయంతో ఏది

చెబితే అది చేస్తామని మంత్రిగారు అంటున్నారు. అంటే మాలో ఏకాభిప్రాయం లేదనే ఆలోచనతో, మేమంతా ఏమి చేయటానికైనా సిద్ధంగా వున్నామని, మీరే ఏమి చెప్పడం లేదు మీరొక కొలిక్కి రండి అని అంటున్నారు. ఎవరి అభిప్రాయం ఏమైనా, మా పార్టీ తరఫున మీరు ఏమి నిర్ణయం చేసినా దానికి కట్టుబడి వుంటాము, అయితే మీరు ఏదైనా మంచి నిర్ణయం చేస్తారని అనటం లేదు ఇందులో రెండు రిట్ పిటిషన్లు పెట్టారు. ఇందులో చాలా క్లెవర్‌గా చదువుకొన్న వారు కాబట్టి, కోర్టులను, ప్రభుత్వ అధికారులను వక్రమార్గాల్లోకి మళ్లించే వీలుంది. కాబట్టి ఒకదానిలో బేసికట్లీ రెవిన్యూ బోర్డు అథారిటీస్ – వాళ్లు పేద వాళ్లు కాదు, వెనుకబడిన తరుగతులకు చెందిన వాళ్లు కాదు, చాలా తెలివిగల వాళ్లు, చాలా వెలితిగలవాళ్లు, వారికి అవసరం లేదు అనే అభిప్రాయానికి వచ్చారు. దాన్ని ఎక్స్ప్లాయిట్ చేయడంలో గవర్నమెంట్ ప్లీడర్ గానీ, వివిధ స్థాయిల్లో అవనీతి కార్యక్రమాలకు పాల్పడ్డారు కాబట్టి, ప్రభుత్వాలు ఏవి వున్నా, తాము కేసును సమర్థవంతంగా డిఫెండ్ చేసుకోకపోవడంవల్ల, ఈనాడు అన్ని కోట్లు విలువచేసే భూమి వారి దారాదత్తం చేసే పరిస్థితి కలిగింది. దాన్ని అధిగమించడానికి మీరు కొన్ని చర్యలు తీసుకోవాలి. అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ, విశాఖపట్టణం వాళ్లు చాలా స్పష్టంగా చెప్పారు. ఎవరి తీర్పు గాని, హైకోర్టు తీర్పు గాని ఏది వున్నా, ఈనాడు, దే ఆర్ వెరీ క్లియర్ – మేము ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ కల్పించలేము అని అన్నారు.

(ఇంటరప్షన్స్)

you have not obtained anything. సొసైటీ వాళ్లు అందులో కన్‌స్ట్రక్షన్ గాని, రోడ్లు వేస్తామని గానీ ఏదయితే ఎగ్రిమెంట్ అయ్యారో అవి ఏవీ చేయలేదు. కాబట్టి మేము క్యాన్సిల్ చేస్తామని 3 నెలల అవకాశం ఇచ్చి ప్రభుత్వం షోకాజ్ నోటీసు ఇవ్వడం జరిగింది. దానిపైన రిట్ పిటిషన్‌లో స్టేటస్‌కో ఇచ్చారు. స్టేటస్‌కో ఇచ్చిన దానికి ధిక్కరించి సొసైటీవారు ఇళ్లుకడుతూ ఉంటే వాటిని డిజిమెంటల్ చేయవచ్చునని 11.20 ఉ.
హైకోర్టు ప్రభుత్వాన్ని ఆదేశించింది స్పష్టంగా. అయినా మీరు ఏమీ చేయలేదు. మళ్లీ వారు క్లెవర్‌గా ఇంకొక రిట్ పిటిషన్ వేశారు టు క్లెయిమ్ ది టైటిల్. అది ఏదో మీరు చెప్పారు లీగల్ ప్రాబ్లమ్ అదీ అని. వారు క్లెయిమ్ చేయడం కోసం వేరే ఒక రిట్ పిటిషన్ వేస్తే మన గవర్నమెంటు ప్లీడర్‌గారు ఆ సమయములో ఏదో ఇది సరయినది కాదు, అపీలు చేసే పరిస్థితిలో లేదని వారికి He has definitely facilitated them to file another petition to take possession. ఈ పరిస్థితిలో మేము అనేది ఒకటే. వారు ఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా, ఏమి చేసినా కూడా వారు లీగల్‌గా, బేసికల్‌గా ఇది మొదట పొసెషన్ ఇవ్వడంలో తప్పు ఉంది. పొసెషన్ ఇచ్చినారు కాబట్టి మీరు దీనిని కేన్సిల్ చేయండి. ఇందులో [illegible]. జనార్ధన్‌రెడ్డిగారు అంటున్నారు – మీరు ఏదో

నోటీసులు ఇచ్చారు దాని తరువాత చేద్దాము, మార్కెట్ వాల్యూ చూద్దాము మళ్ళీ ఏమి చేద్దాము అంటే ఒక షాష్ ఓపెన్ చేసినట్లు ఉంటుంది. ఒకసారి ప్రభుత్వం డిటర్‌మెన్డ్‌గా ఉండి Let us cancel అని చంద్రబాబునాయుడుగారి మనస్సులో వచ్చినట్లయితే దానికి అనుగుణంగా ఆలోచన ఆలోచిస్తారే కాని మీ ప్రతిపక్ష నాయకులు అందరు ఏది చెబితే అది చేయడానికి సిద్ధముగా ఉన్నాము అంటే మేము చెప్పేది లేదు వారు ఏది చేస్తే బాగుంటుంది అనే పద్ధతిలో మీ ద్వారా మంత్రిగారిని కేన్సిల్ చేయండని చెపుతున్నాను. కేన్సిల్ చేయడం కోసం సుగమమైన మార్గం కావాలంటే హవుస్ కమిటీ అవసరం అనుకుంటే వేయండి. ఒకవేళ సమర్థవంతముగా కేన్సిల్ చేద్దామనే ఆలోచన ఉంటే మీరు శాసనసభలో ప్రకటించండి. కేన్సిలేషన్ కోసం మీరు చర్యలు తీసుకోండి. Because in this Society, there is escalation of Members. That itself is sufficient ground to cancel the Society. అవన్నీ సీజ్ చేయవచ్చు. సొసైటీని కేన్సిల్ చేయవచ్చు. లాండ్ పొసెషన్ తీసుకోవచ్చు, లీగల్‌గా అవాంతరం లేదు. ప్రభుత్వం చేయదలచుకొంటే చేయరానిది ఏమీ లేదు. హైదరాబాదు నడిబొడ్డున ఉన్న అజామాబాదు ఇండస్ట్రియల్ ఏరియా ఏన్నో సంవత్సరాల నుంచి ఉన్న దానిని మీరు కేన్సిల్ చేసి తీసుకున్నారు. దీనికి వీలైతే సెపరేట్ బిల్లు పెట్టవచ్చు. ఏదో కోర్టులో ఉంది అని భయపడడం కాదు. మనకు మంచిది అనుకున్నప్పుడు మంచి సలహాలు వస్తాయి. కాబట్టి ఖచ్చితముగా అవసరం ఉంటే ఒక లెజిస్లేషన్ తీసుకురావచ్చు. మీ ఉద్దేశం ప్రకటించమని మంత్రిగారికి మనవిచేస్తున్నాను. మీరు లాండ్ కేన్సిల్ చేయడానికి సిద్ధముగా ఉన్నారాలేదా అనేది చెప్పండి. ఒకవేళ కేన్సిల్ చేయడానికి సిద్ధముగా ఉన్నట్లయితే అన్ని సలహాలు కావాలంటే హవుస్ కమిటీ పెడితే మేమందరం సలహాలు ఇవ్వడానికి సిద్ధముగా ఉన్నాము. ఒకవేళ లీగాలిటీస్ అనుకుంటే మీరు ఒక చట్టాన్ని ఈ శాసనసభ ముగిసే లోపల తీసుకురావచ్చు. నోటీసు లేకుండా బిల్స్ కొన్ని కోట్లాది రూపాయలకు సంబంధించిన బిల్లులు ప్రవేశపెడుతున్నారు ఇది పెట్టవచ్చు. You can even bring a legislation to protect hundreds of acres worth crores of rupees.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:- ఈ సమస్య కాజ్ ఆఫ్ ఏక్షన్ 1970లో వచ్చింది. 1970 నుంచి 1995కి వచ్చాము అయితే 1970లో అన్యాక్రాంతం ప్రభుత్వానికి తెలియజేయకుండా చేయడం అప్పుడు జరిగినటువంటి మిస్టేక్. అప్పుడు ఏ ప్రభుత్వం ఉన్నది దాని గురించి చర్చించవడం కాదు. ఆ రోజు నాకు తెలుసు. 1970లో ఎవరికి ఇచ్చినా సరే వెళ్ళలేని పరిస్థితి అప్పుడు. 1970 పరిస్థితి నేను చెపుతున్నాను. ఈ రోజు ఆ సొసైటీ అంతా కూడా లెవెల్ చేసుకున్నారు, ఆ విధంగా సొసైటీలో అనేక వర్గాల వారు ఉన్నారు. ఈ రోజు ఎమ్.ఎల్.ఏ.లకు సొసైటీలు పెడుతున్నారు. ఎమ్.ఎల్.ఏ.లు అందరికీ కూడా ఇస్తున్నారు. ఒక సొసైటీ పెట్టిన తరువాత ఒకవేళ స్థలం ఉండడానికి లేదు అనే

ఉద్దేశములో మనము కూడా పేదవారం కాదు. స్థలం ఖరీదు ఎక్కువ అయినప్పుడు ఈ రోజు ఉన్నటువంటి మార్కెట్ వ్యాల్యూ ఏమిటో చూడాలి, పరిష్కరించాలని కోర్టు కూడా డైరక్షన్ ఇచ్చింది. ఈ రోజు కోర్టు డైరక్షన్‌ను దృష్టిలో పెట్టుకొని అక్కడ మార్కెట్ వాల్యూ దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా ప్రభుత్వంనకు నష్టం లేకుండా - ఇంతకు మునుపు జరిగింది. అసలు కేబినెట్ డెసిషన్ లేకుండా 375 ఎకరాల స్థలం, ప్రభుత్వానికి 1992లో కోర్టులో రిట్ పిటిషన్ వేసి పార్టీగా చేర్చేవరకు ప్రభుత్వానికి తెలియదు అంటే 375 ఎకరాల స్థలం అన్యాక్రాంతం జరగడం తప్పు. కాబట్టి, నేను మనవిచేసేది ఏమిటంటే ప్రభుత్వం దీనిని బాగా ఆలోచించి ప్రభుత్వానికి నష్టం లేకుండా ఏమి చేస్తే బాగుంటుంది అనేది ఇప్పుడు ఉన్న పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి వై. సీతాదేవి:- 7-4-1993 హైకోర్టు తన డైరక్షన్, అభిప్రాయం ఇచ్చింది చాలా చిన్న కేసులలో ఎస్.ఎల్.పి.లు వేస్తున్నారు సుప్రీంకోర్టులో, ఈవేళ దీని మీద ఎస్.ఎల్.పి. ఎందుకు వేయలేదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. ఎందుకంటే డైరక్షన్ అయితే ఇచ్చింది కాని It is not bindingపనికి రాని వాటికి ఎస్.ఎల్.పీల ద్వారా చిన్న చిన్న వారిని, పెద్ద పెద్ద వారిని, రైతులను ఎన్నో ఇబ్బందులు పెట్టిన ఈ ప్రభుత్వం ఈ రోజు ఎస్.ఎల్.పి. ఎందుకు వేయలేదు. ఎస్.ఎల్.పి. వేస్తే you would have got a different decision.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ ఇవన్నీ కూడా చాలా క్లియర్‌గా చెపుతూ హౌస్ కమిటీ కాకుండా ఇమ్మీడియెట్‌గా ఏక్షన్ తీసుకోమని వారు చెప్పడం జరిగింది. జనార్ధన్‌రెడ్డిగారు మాట్లాడుతూ హౌస్ కమిటీ వేయాలి అని గవర్నమెంట్‌ను క్రిటిస్టైజ్ చేస్తున్నారు. నేను అడుగుతున్నాను. మేము చిత్తశుద్ధితో ఉన్నాము కాబట్టి మా ఉద్దేశాలు బయటపెట్టాము ఏ ఏక్షన్ తీసుకోవాలనే దానిలో సిద్ధముగా ఉన్నాము. ఇదే ఫ్లోర్‌లో మీరు గవర్నమెంటులో ఉన్నప్పుడు మేము అడిగితే ఇన్‌ఫర్‌మేషన్ కూడా ఇవ్వకుండా దాచిపెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయని మీకు తెలియ జేస్తున్నాను. దానిని వదలి పెట్టండి, దాని గురించి నేను మాట్లాడడం లేదు. దీనిలో ఉన్న పేర్లు కూడా చెప్పలేదు. మీకే వదలిపెడుతున్నాను. రాజకీయం చేయడం లేదు. మీరు పరిస్థితిని చూసుకోవచ్చు. తరువాత మాట్లాడదాము.

(ఇంటరప్షన్స్)

పబ్లిక్‌గా పెడుతున్నాము. విద్యాసాగరరావుగారు మాట్లాడుతూ ఒకటి చెప్పారు. ఏదో మాలో మాకు డిఫరెన్సెస్ క్రియేట్ చేసినట్లు చేసి ప్రభుత్వం ఏదో తప్పించుకోవాలని ఆలోచిస్తున్నారు

అన్నారు. అది వాస్తవం కాదు. నేను ఒకటి చెప్పాను. ప్రభుత్వ ప్రాపర్టీని కాపాడడం కోసం, ఇది పేదవారికి చెందిన భూమంటే, భూమే కాకుండా ఈ డబ్బులు వచ్చినా పేదలకే రావాలి. కాబట్టి ప్రభుత్వం దృఢ నిశ్చయముతో ఉంది. దానికి సందేహం అవసరం లేదు. నేను హవుస్ కమిటీ ఎందుకు వద్దన్నాను అంటే - హవుస్ కమిటీలు చాలా చూశాము కొల్లేరు గురించి ఇదే హవుస్‌లో ఎమోషనల్‌గా ఒక నెలలో రిపోర్టు ఇస్తారు అంటే ఆ రిపోర్టు రాకుండా పోయిన సందర్భములు మన దగ్గర ఉన్నాయి. ఆ విధంగా జరగడానికి వీలులేదు ఈ విషయంలో. అందుకని క్లియర్‌గా ఉన్నాను. నాకు ఏ మాత్రం అరమరికలు లేవని విద్యాసాగరరావుగారు అడిగితే చెప్పాను. మూడుసార్లు కోర్టుకి పోయారు. ఆ జడ్జి మెంట్ కాపీలు మొత్తం లిస్టు క్రానలాజికల్ హిస్టరీ మీరు అందిస్తాను. ఆల్ పొలిటికల్ పార్టీస్ మీరు స్టడీ చేయండి లీగల్‌గా మీరు అడ్వకేట్స్‌తో మాట్లాడి ఫైనల్‌గా కేన్సిల్ చేసే దానికి ఏ విధంగా చేయాలో మీరు సజెస్టు చేయండి. అవసరం అయితే ఒక బిల్లు తెచ్చి, ఇదే హవుస్‌లో, ఇదే సెషన్‌లో పెట్టి We will cancel it అని మీకు తెలియజేసు కుంటున్నాను. నా ఆవేదన, వీల్కైనంత తొందరలో కావాలి. ఇదే సెషన్‌లో కావాలి. ఆ విధంగా మనము చేసుకోవడం కోసం నేను మీ ద్వారా ఇవన్నీ వారికి పంపిస్తున్నానని తెలియజేస్తున్నాను. సీతాదేవిగారు బాధపడుతున్నారు. ఆమె అనుభవం ఆ మాదిరిగా ఉంది. రెవెన్యూ డిపార్టుమెంటు కాని కొన్ని డిపార్టుమెంట్స్ కాని, నేను అందుకే మాట్లాడితే మీరు అంతా ఈయన ఐడియలిస్టిక్‌గా మాట్లాడుతున్నారు అని తిరిగి నన్ను అంటున్నారు. డిపార్టు మెంట్స్ చాలా వరకు ఫంక్షన్ చేయడం లేదు. ఫంక్షన్ చేయకుండా ఉండడమే కాదు, ఈ రోజు ఏ డిపార్టుమెంట్‌లో ఏమి జరుగుతోందో మాకే కాదు, మీకే కాదు, ఎవరికీ కూడా తెలియని పరిస్థితులు ఉన్నాయి. ఆ విధంగా రానురాను, ఒక విధంగా చెప్పాలంటే డిపార్టు మెంట్స్ ఫంక్షన్ చేయడం పోయింది. ఎవరు ఏమి చేస్తున్నారో తెలియని పరిస్థితి వస్తోంది. ఇవన్నీ కూడా మనము స్ట్రీమ్‌లైన్ చేసుకోవలసిన బాధ్యత మనందరి పైన ఉందని తెలియజేస్తున్నాను. అందుకే మొన్న స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిపార్టుమెంట్‌ను స్ట్రీమ్‌లైన్ చేయడం జరిగింది. ఆ విధంగా రెవెన్యూ డిపార్టుమెంటును స్ట్రీమ్‌లైన్ చేయాలని ఆలోచిస్తున్నాము. ఆ విధంగా అడ్మినిస్ట్రేషన్ మొత్తం సిస్టమ్స్ మార్చి, ఫంక్షనింగ్ మార్చాలని చెప్పి ఆలోచిస్తున్నాము. అవి రెవెన్యూ డిమాండ్‌లో కొన్ని విషయాలు మీకు చెపుతాను అని మీకు తెలియజేసుకుంటున్నాను. ఎస్.ఎల్.పి వేయలేదని అడిగారు. వారు ఏమన్నారంటే సొసైటీతో మాట్లాడి మీరు ఫిక్స్ చేసి తరువాత కొంత ఏదైనా ఉంటే చేయమన్నారు. దాని కోసం ఇవన్నీ వచ్చాయి. ఇంత లోపల గవర్నమెంటు దృష్టికి రావడం జరిగింది. ఎవరినీ షీల్డ్ చేసే పరిస్థితి ఈ ప్రభుత్వానికి లేదు. ఎంత గొప్పవారయినా తప్ప కుండా ఏక్షన్ తేసుకుంటామని నేను సీతాదేవిగారికి తెలియజేస్తున్నాను. మీ ద్వారా నేను మొత్తం ఇన్ఫర్‌మేషన్ పంపిస్తాను. మీరు ఎంత తొందరగా రెడీ అయితే ఆ రోజే నేను మీటింగు పెట్టుకొని We will take action మీకు తెలియజేసుకుంటున్నాను. దీని

కంటె నేను చెప్పవలసింది ఏమీ లేదు. మీరు డిసైడ్ చేసిన తక్షణమే ఏక్షన్ తీసుకోవలసిందిగా కోరుతూ మీ దగ్గర సెలవు తీసుకుంటున్నాను.

(ఇంటర్రప్షన్స్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: నాకు 24 అవర్స్ టైం ఇవ్వండి. జడ్జిమెంట్స్ 11.30 మొదలైనవన్నీ తమకు పంపిస్తాను.. ఉ.

(అంతరాయము)

నాకు 2 డేస్ టైం ఇవ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, వారు మాకు జడ్జిమెంట్స్ ఇస్తామంటున్నారు, బి.జె.పి. వాళ్ళం వకీలును పెట్టుకొంటాం, సి.పి.ఐ. వారు వకీలును పెట్టుకొంటారు. మేమంతా వకీళ్ళను పెట్టుకొంటాం. అయితే అది కాదు ప్రశ్న. ఎందుకంటే ఇది మా వ్యక్తిగత విషయం కాదు. ఈ అంశం శాసనసభలో చర్చకు వచ్చింది కాబట్టి కేన్సిల్ చేయడానికి మేము కమిట్ అయ్యామని వారు చెపితే బాగుంటుంది. అయితే ఏ విధంగా చేయాలన్నది చర్చించడానికి శాసనసభ్యులం ఒక కమిటీ రూపకంగా కలిస్తే బాగుంటుంది తప్ప ఇష్టం వచ్చినట్లు కలవడానికి మేము సిద్ధంగా లేము. ఎందుకంటే ఒక్కొక్క పార్టీ సిద్ధాంతం వేరు, శాసనసభలో ఫ్లోర పార్టీషన్ ఉంది. ఇది రాష్ట్రానికి సంబంధించిన సమస్య కాబట్టి మేమంతా కలవడానికి సిద్ధమే. కాని స్పీకర్‌గారి దగ్గరలో, ముఖ్యమంత్రిగారి దగ్గరో, మంత్రిగారి దగ్గరో కమిటీ రూపంలో కలుస్తాం. అంతే తప్ప మేము జడ్జిమెంట్ కాపీలను ఇస్తాం, మీరు మీ వకీళ్ళను సంప్రదించండి అని వారు అంటే నాకు 10 రోజులు పట్టవచ్చు, ఇంకొకరికి రెండు రోజులు పట్టవచ్చు, మరొకరికి ఒక రోజే పట్టవచ్చు. అదీకాక ముగ్గురు వకీళ్ళ ఒపీనియన్ తీసుకొంటే ముగ్గురూ మూడు రకాలుగా చెప్పవచ్చు. ఇవన్నీ సమస్యలు ఉంటాయి. కాబట్టి ఫ్లోర్ లీడర్స్‌తో ఒక కమిటీని వేసి స్పీకర్‌గారి ఛాంబర్‌లో కూర్చోమనండి, లేక మంత్రిగారి ఛాంబర్‌లో కూర్చోమనండి. ఇక అంతకంటే ముందు ప్రజలకు ఈ శాసనసభ ద్వారా ఒక హామీ ఇవ్వండి, ప్రభుత్వం ఈ భూములను కేన్సిలు చేయడానికి సిద్ధంగా ఉంది అని హామీ ఇవ్వండి. వారికి కేన్సిల్ చేసి ఓపెన్ ఆక్షన్ పెడితే ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. అందువల్ల ముందు ఆ కమిట్‌మెంట్ ఇచ్చి తరువాత స్పీకర్ ఛాంబరులో మేమంతా కలిస్తే బాగుంటుంది

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, వారు చెప్పినట్లుగా కమిటీ వేయవచ్చు అయితే కమిటీ వేసినా డిసెంట్ వ్రాసేవాళ్ళు కూడా ఉండవచ్చు. ఎందుకంటే డిసెంట్ వ్రాయడం చాలా హౌస్ కమిటీలలో చూశాం ...

శ్రీ సిహెచ్. విద్యాసాగర్‌రావు:- కేన్సిల్ చేస్తామనేది ముందు చెప్పండి ........ He has got his own reservations.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- విద్యాసాగర్‌రావుగారు కావాలని డ్రైవర్ట్ చేస్తున్నారు, కేన్సిల్ చేయడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మొట్టమొదటే చెప్పాను. అయితే ఏ విధంగా చేయాలో మిమ్మల్ని చెప్పమన్నాం. మేము చర్య తీసుకొనేందుకు మా హాండ్స్‌ను స్ట్రెంగ్తెన్ చేయడానికే మీ అమూల్యమైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నాను. We are prepared, Government is determined to take action.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మొడాలిటీస్ కావాలి కదా? వారు సభా సమక్షంలో వివరాలు పెడుతామన్నారు, మా సలహా కూడా కావాలన్నారు. ఒక రోజే కాదు, వారం రోజులు మీ ఛాంబర్‌లో కూర్చోబెట్టి మాకు సమాచారం ఇవ్వండి, We will say We will strengthen the hands of the Government.

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- అన్ని పక్షాలవారు కేన్సిల్ చేయమనే అడుగుతున్నారు. అయితే అందులో లీగల్‌గా కొన్ని ఇబ్బందులు ఉన్నాయని మంత్రిగారు చెపుతూ ఈ సెషన్‌లోనే బిల్లు తెస్తామంటున్నారు ఆ పని చేయండి. మేమంతా మాట్లాడి మీకు చెప్పాలంటే 10 రోజులో, 20 రోజులో పట్టవచ్చు. అలా డిలే కాకుండా you get the Bill within a week.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రవీంద్రారెడ్డిగారు అర్థం చేసుకోవాలి, నేను మొత్తం ఇన్ఫర్మేషన్ పంపిస్తాను, మీకు వెంకటరెడ్డిగారిలాంటి అడ్వొకేట్స్ ఉన్నారు, బిల్లు తెచ్చేముందు అలాంటి వారి సజెషన్స్ కూడా తీసుకోండి అన్నాను....

డాక్టర్ డి.ఎల్. రవీంద్రారెడ్డి:- మీ దగ్గర అడ్వొకేట్ జనరల్ ఉండగా, ఇతర అడ్వొకేట్స్ ఉండగా మేమంతా ఎందుకు?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీ సజెషన్స్ కూడా ఇవ్వండి, మేము కూడా మాట్లాడుతాం, మీరు కూడా సజెషన్స్ ఇవ్వండి.

(అంతరాయం)

ఇవ్వకపోతే మీ ఇష్టం, ఇమ్మని కోరుతున్నాం ...

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– మొడాలిటీస్ లేకుండా ఇది సాధ్యం కాదు. అందువల్ల విద్యాసాగర్‌రావుగారు చెప్పినట్లుగా స్పీకర్‌గారి సమక్షంలో మీటింగ్ ఏర్పాటు చేయండి. నేను సమస్యను డైవర్ట్ చేయడం లేదు హౌస్ ముందు సమాచారాన్ని పెట్టి మేము ఇచ్చిన సలహాలను పాటిస్తామని మంత్రిగారు స్పష్టంగా చెప్పినందుకు సంతోషం. అయితే దీనికి ఒక క్రమం కావాలంటే ఒకరి సమక్షంలో కూర్చుని మెటీరియల్ అంతా స్టడీ చేస్తే సలహా ఇవ్వగలుగుతారు, అది బాగా వుంటుందని మా అభిప్రాయం. అందువల్ల మీ సమక్షంలో సమావేశం ఏర్పాటు చేయమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– వెంకటరెడ్డిగారు అడ్వొకేట్ కాబట్టి వారికి పేపర్స్ పంపిస్తామని మంత్రిగారు అన్నారు.....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీ దగ్గరకు పంపిస్తాను....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఆయన దగ్గరకు వచ్చినా, నా దగ్గరకు వచ్చినా ఒకటే. నేను మనవిచేసేది ప్రభుత్వానికి అడ్వొకేట్ – జనరల్ ఉన్నారు. అలాగే ఇతర న్యాయవాదులు చాలా మంది ఉన్నారు. అందువల్ల స్పీకర్‌గారి ఛాంబరులో ఫ్లోర్ లీడర్స్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి వారిని కూడా పిలిపిస్తే చర్చించవచ్చు. దీనిని కేన్సిల్ చేయాలనేదే మా ఉద్దేశం. కేన్సిల్ చేయడం పకడ్బందీగా చేయకపోతే మళ్ళీ వారు కోర్టుకు పోయి స్టే తెచ్చే అవకాశం ఉంటుంది. అలా కాకుండా చూడాలి. ఈ ప్రశ్న వేసిన ఉద్దేశమే అది. డబ్బులు వున్న వారికే ఈ 360 ఎకరాలలో స్థలాలు ఇవ్వడం జరుగుతోంది. అలా కాకుండా పేదవారికి ఇవ్వాలన్న ఉద్దేశంతోనే ఈ ప్రశ్న వేశాము. ఏ విధంగా కేన్సిల్ చేయాలన్న విషయమ్మై చర్చించడానికి మీ ఛాంబర్‌లో మీటింగ్ పెట్టండి, అందుకు మంత్రిగారు ఒప్పుకుంటే సంతోషమే.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మిమ్మల్ని సలహాలు ఇవ్వమన్నాం. కావాలంటే సి.ఎం.గారి దగ్గర మీటింగ్ పెట్టి ఫైనల్ డిసిషన్ తీసుకొని బిల్ తేవచ్చు. అధ్యక్షుల వారి సమక్షంలో డిస్కస్ చేసి ఫైనలైజ్ చేసుకోవచ్చు .....

## సభా సమక్షములో ఉంచిన పత్రము

**Audit Report of A.P. State Financial Corporation for 1992-93:**

"A copy of the Audit Report on the Accounts of the Andhra Pradesh State Financial Corporation for the Financial Year 1992-93, in compliance with Section 37 (7) of the State Financial Corporations Act, 1951."

ప్రకటన

విశాఖ, భీమిలి సముద్ర తీరమందున్న 375 ఎకరాల భూమిని ఐ.ఎ.ఎస్. అధికారులకు విక్రయించుటను గూర్చి

Mr. Speaker:- The papers on the 304 regarding allotment of 375 acres of land at the Bheemili Sea Coast will be supplied to all the Members and a meeting will be held in the Chambers of the Hon'ble Chief Minister and if necessary, the next meeting will be held in the Chambers of the Speaker.

Sri N. Chandrababu Naidu:- Sir, ఆల్ మెంబర్స్ అన్నారు. ఆల్ మెంబర్స్ కాదు. ఓన్లీ ఫ్లోర్ లీడర్స్.

Mr. Speaker:- Only Floor Leaders. ఆల్ మెంబర్స్ అంటే మళ్ళీ అసెంబ్లీ అవుతుంది. One man representing one political party.

1995-96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయ వ్యయపట్టిక) గ్రాంట్లకొరకు అభ్యర్థన

| | | |
|---|---|---|
| అభ్యర్థన నెం. | V | – రెవిన్యూ మరియు జిల్లా పరిపాలన |
| అభ్యర్థన నెం. | VI | – స్టాంపులు, రిజిస్ట్రేషను |
| అభ్యర్థన నెం. | XXVIII | – సహాయం, పునరావాసం |
| అభ్యర్థన నెం. | XXIX | – ప్రకృతి వైపరీత్యాల గురించి సహాయం |
| అభ్యర్థన నెం. | XLVI | – సర్వే, గణాంకములు |
| అభ్యర్థన నెం. | VIII | – వాణిజ్య పన్నుల నిర్వహణ |
| అభ్యర్థన నెం. | VII | – అబ్కారీ పరిపాలన |
| అభ్యర్థన నెం. | XXX | – దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ |

(ప్రతిపాదించబడినవి)

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 192;49,87,000/- under Demand No. V - Revenue and District Administration."

"That the Government be granted a sum not exceeding Rs. 19,86,22,000/- under Demand No. VI - Stamps and Registration."

"That the Government be granted a sum not exceeding Rs. 66,41,000/- under Demand No. XXVIII - Relief and Rehabilitation."

"That the Government be granted a sum not exceeding Rs. 86,40,21,000/- under Demand No. XXIX - Relief on Account of Natural Calamaties."

"That the Government be granted a sum not exceeding Rs. 11,52,19,000/- under Demand No. XLVI - Survey and Statistics."

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 89,22,88,000/- under Demnd No. VIII - Commercial Taxes Administration."

Sri T. Devender Gowd:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 44,34,22,000/- under Demand No. VII - Excise Administration."

Sri Simhadri Satyanarayana Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 8,58,51,000/- under Demand No XXX - Administration of Religious Endowments."

Mr. Speaker:- Demands moved. All cut-motions are deemed to have been moved

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

For not providing Pattadar Pass Book to all Ryots in the State.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

For not mentioning about the land reforms in the State which concerned with lakhs of landless persons in the State..

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదకు జిల్లాలో భూసంస్కరణ చట్టంకు 19 వేల కేసులు పరిష్కారం కాకుండ వుండుటము, పేద ప్రజలకు భూములు లభించుటలో జాప్యం చేయుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా మండలం జిన్నారము భూసంస్కరణల ద్వారా లభించిన గడ్డిపోతారము వెట్ల పోతారము వాయిపాలలో భూమిలేని పేదవారలకు భూములు పంపిణీ చేయ్యనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

మెదక్ జిల్లా మండలములో గ్రామం బొల్లారము మెంజింలో 36 ఎకరముల భూమి గృహములు లేనివారలకు కార్మికుల గృహములు కేటాయించిన భూములు గ్రామ సర్పంచు శ్రీ ప్రతాపరెడ్డి విక్రయించుటకు లక్షలాది డబ్బులు సంపాదించుతు వున్నప్పటికిని జిల్లా యంత్రాంగము మౌనము వహించుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలో మండల అధికారులు రెవెన్యూ అధికారులు ఆర్.ఒ.ఆర్. రికార్డులలో కోట్లాది డబ్బులు లంచాలు పుచ్చుకోవటము. రైతులను తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురిచేయుటకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

సుప్రీం కోర్టు తీర్పు అనుగుణంగా భూసంస్కరణ చట్టమునకు సవరణ తీసుకువచ్చి 12 లక్షల ఎకరముల భూములు పేదవారలకు పంపిణి చేయ్యటంలో సంపూర్ణంగా విఫలమైనందుకు నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు మండలము పాలకొల్లు టౌన్‌లో మంజూరైన కమ్యూనిటి హాలు 25 లక్షల రూపాయలు మంజూరైనది కాని 10 లక్షల అవసరముంటుందని రివైజుడు ఎస్టిమేటు పంపినను ఇంతవరకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ మండలము చినమల్లం గ్రామములో ఇండ్ల స్థలముల కొరకు ప్రయివేటు రైతు భూమి (హరిజనులు, బలహీనవర్గాలకు) ఎక్వైర్ చేయమని కోరినను యింతవరకు ఎక్వైర్ చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మండలము దేవ గ్రామములో హరిజనులు, బలహీనవర్గాలకు యిండ్ల స్థలములకు దేవస్థానం, ప్రయివేటు రైతుల భూమి ఎక్వైర్ చేయుటకు చర్య తీసుకోనందుకు నిరసనగా.

Sri Vanka Satyanarayana:- Sir, I beg to move

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం, ఉండి గ్రామంలో ఉన్న హైవే రోడ్డు ప్రక్కనున్న, 30 సంవత్సరముల నుండి కాపురంవుంటున్న పేదల యిండ్లు చిన్న దుకాణాలు తొలగించినందులకు నిరసనగా.

Sri N. Narsimha Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గములో ప్రభుత్వ భూములు, అర్హులైన పేదలకు పంచ కుండా వున్న దానికి నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహిం పట్నం నియోజకవర్గములోని మిగులు భూములను ప్రభుత్వము స్వాధీన పర్చుకొనక, భూమిలేని పేదలకు పంచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహింపట్నం నియోజకవర్గములోని రక్షిత కౌలుదారుల భూములను లబ్దిదారులకు దక్కకుండా భూస్వాములు చేస్తున్న దౌర్జన్యాలను అరికట్ట నందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలోని రైతాంగానికి పాస్‌బుక్ టైటిల్ డీడ్ ఇవ్వకుండా సంవత్సరాల తరబడి జాప్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలోని సాకిరే ఇనాందార్లకు పట్టాలు చేసి టైటిల్ డీడ్ పాస్‌బుక్ ఇచ్చుటలో జాప్యం జరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రాష్ట్రంలోని ప్రభుత్వభూములను పేదలకు ఇవ్వకుండా, పెద్దవారికైనా మార్కెట్ ఇస్తామని ప్రకటించినదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

ప్రభుత్వ భూములను స్వాధీనం కల్గివుండి అర్హత గలిగిన పేదలకు పట్టాలివ్వకుండా ఆపివేసిన దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

గ్రామ సేవకులను పార్ట్‌టైం ఉద్యోగులుగా వేతనం ఇస్తూ, పూర్తికాలం పని యిస్తున్న దానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

నల్లగొండ మండలం అన్నేపర్తి గ్రామంలో ప్రభుత్వభూమి సర్వే నెంబరు 44 లోని 200 ఎకరాలు ఆ గ్రామ పేద బలహీనవర్గాలకు పంచనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములోని అర్విగూడ గ్రామం, ద్వైతాంగానికే దస్త్ర గద్ద భూములను పట్టాలు చేయనందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

బినామీ పేర్లతో భూములను స్వాధీనం కలిగియున్న కేసులను విచారించకుండా, నూతనంగా ఏర్పడ్డ ప్రాజెక్టుల క్రింది భూములకు సీలింగ్ చట్టం వర్తించకుండా చేసిన దానికి నిరసనగా.

Sri Kunja Bojji:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

వి ఆర్ పురం కూనవరం మండలం ఆర్.ఓలు 5 సంవత్సరాలు పైబడి అక్కడ వుంటు అవినీతికి పాల్పడుతున్నా చర్య తీసుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

భద్రాచలం నియోజకవర్గంలోని చర్ల మండలం, వి.ఎ.ఓ. శ్రీ పోడియం సత్య నారాయణ పాస్ పుస్తకాలు ఇచ్చే సమయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూన్న దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

భద్రాచలం మండలంలో బోట్లకుంట, విష్ణాపురం, వినాయకపురం, నల్లగుంట మొదలగు గ్రామాల్లో గిరిజనులు 2వ క్రింద సాగు చేస్తూన్న భూములకు సర్వే చేసి పట్టాలివ్వని దానికి నిరసనగా.

Sri D. Chinamallaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

రెవెన్యూలో పేదలకు యిచ్చిన ప్రభుత్వ భూములను ఇందూర్తి నియోజకవర్గములోని గెరవల్లి, బస్కాపురం, కోహెడ, ఇందూర్తి, తదితర గ్రామాలలో పట్టాలు యిచ్చినవాటిని హద్దులు ఏర్పరుచబడనందులకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గములోని ప్రభుత్వ భూములు ఏజూబరా, జంగారెడ్డి గూడెం గ్రామాలలోని పేదలైన వ్యవసాయ కార్మికులకు పంచనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

కృష్ణా జిల్లాలో కొన్ని మండల రెవెన్యూ కార్యాలయాలకు శాస్వత భవనముల వసతి లేనందున నిరసనగా,

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

విజయవాడ నగరంలో గెస్ట్‌హౌస్ కార్యకలాపాలు, అధికారులకు వసతి తదితర సౌకర్యాలు శవ పంచాయితీల నిమిత్తం ప్రత్యేక యం.ఆర్.ఓ. అర్బన్ ఏర్పాటు చేయనందులకు నిరసనగా.

Sri B. Bal Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని ప్రభుత్వ స్థలాలలో పేదవార్కి (పేద) పట్టాలు ఇచ్చే ఇండ్ల యింతవరకు కట్టించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని హకీం పేటలోని జేమాల్ కుంట ప్రభుత్వ స్థలమును భూ ఆక్రమధారులు ఆక్రమించుకొనుచున్నారు వారిని యింతవరకు తొలగించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని హకీంపేటలో, జూబ్లీ హిల్స్‌లోని సుమారు షేక్‌పేట్ విలేజి క్రింద 350 ఎకరముల భూమిని భూ ఆక్రమధారులు ఆక్రమించు కొనుచున్నా దానిని ఇంతవరకు అరికట్టనందులకు ప్రభుత్వం స్వాధీన పర్చుకొనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలో గోల్కొండ టూమ్స్ (సమాధులు) ఎదురుగా మిల్ట్రీల్యాండ సుమారు 30 ఎకరములు భూ ఆక్రమణదారులు ఆక్రమణులను తొలగించనందులకు నిరసన తెల్పుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలో అక్బర్‌పురాలోని శాతం చేఱువు సుమారు 70 ఎకరముల భూమిని భూ ఆక్రమణదారులు ఆక్రమించుకొని ఇండ్ల కట్టు కొనుచున్నా వాటిని ఇంతవరకు తొలగించనందులకు నిరసన తెలియజేయుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలో సర్వే నెంబర్ 191 గుడ్డిమల్కాపురంలో పేదవారికి జీంసింగ్ దేవాలయ స్థలములో వున్న వారికి పట్టాలు యిస్తామని యింతవరకు వారికి పట్టాలు మరియు ఇండ్లు కట్టించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన నియోజకవర్గంలో సర్వే నెంబర్. 335/1 గుడ్డిమల్కాపురం విలేజ్ హరిజన సంఘం వారికి పట్టాలు ఇవ్వనందులకు మరియు వారికి హౌసింగ్ స్కీమ్ క్రింద ఇండ్లు కట్టించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని చంద్రాయణగుట్ట నియోజకవర్గంలో నల్లవాగులోని బొందలగడ్డ హిందువుల బొందలగడ్డలను కూలకొట్టి అక్రమంగా భూ ఆక్రమణదారులు ఇండ్లు కట్టు కొనుచున్నా వాటిని ఇంతవరకు తొలగించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని గోల్కొండ కోటలోని హటారీ సిడీలో భూ ఆక్రమణదారులు ఆక్రమించుకొని అక్రమముగా ఇండ్లు కట్టుకొనుచున్నారు వాటిని ఇంతవరకు తొలగించనందులకు నిరసన తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని ఆసిఫ్‌నగర్ నియోజకవర్గములోని దేవునికుంటా ఆసిఫ్‌నగర్ బొందల గడ్డలో భూ ఆక్రమణదారులు ఆక్రమించి ఇండ్లు కట్టుకొనుచున్నారు వాటిని యింతవరకు తొలగించనందులకు నిరసనగా తెలుపుచున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని తుమ్మలకుంట సర్వే నెంబర్ 91 చిన్న కుంటా 102/1 పల్‌వరాకుంటా 102/1 సర్వే నెంబర్‌లలో సుమారు 20 ఎకరములు భూ ఆక్రమదారులు ఆక్రమించుకొన్నా వారిని యింతవరకు తొలగించనందులకు నిరసన తెలుపు చున్నాము.

To reduce the allotment of Rs. 192,49,87,000/- for Revenue and District Administration by Rs. 100/-

హైదరాబాద్‌లోని కార్వాన్ నియోజకవర్గంలోని భీజిగుట్ట సుమారు 66 ఎకరములు సీలింగులో యున్నది కావున భూ ఆక్రమదారులు ఆక్రమించుకొనుచున్నారు వారిని ఇంతవరకు తొలగించనందులకు నిరసన తెల్పుచున్నాము.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 19,86,20,000/- for Stamps and Registration by Rs. 100/-

గ్రామాల్లో, పట్టణాల్లో రోడ్లు మార్కెట్లు వ్యాపార కేంద్రాలకు చేరులోవున్న భూములకు, మారుమూల భూములకు ఒకే రేటు నిర్ణయించి రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయ పూనుకొంటున్నందుకు నిరసనగా.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 19,86,20,000/- for Stamps and Registration by Rs. 100/-

రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులలో బహాటంగా సాగుతన్న అవినీతిని అరికట్ట కుండా పోయిన దానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 19,86,20,000/- for Stamps and Registration by Rs. 100/-

బడ్జెటులో స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ చార్జీలు పెంచిన దానికి నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 19,86,20,000/- for Stamps and Registration by Rs. 100/-

మన రాష్ట్రములో పేదవారిప్పై కూడ స్టాంపు మరియు రిజిస్ట్రేషన్ డ్యూటీ పెంచు తున్నందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 44,34,22,000/- for Excise Administration by Rs. 100/-

అబ్కారీ కల్లు గీతవృత్తిని అభివృద్ధి చేయుటకు వనాలు. తాటి ఈత చెట్లు పెంచుటకు ప్రభుత్వ భూమి వున్నచోట ప్రభుత్వ భూమి లేని చోట కనీసం గ్రామానికి 10 ఎకరాలు కొనియిచ్చి చెట్లు పెంచుకొనె అవకాశము కల్పించబడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 44,34,22,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత కార్మికులు పనిచేయు సందర్భములో అకస్మాత్తుగా చెట్టుపై నుండి పడి మరణించిన వారికి శాశ్వత వికలాంగులైన వారికి 50 వేలు, 25 వేలు, 15 వేలు వరకు పెంచబడలేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 44,34,22,000/- for Excise Administration by Rs. 100/-

కల్లు గీత సొసైటీలకు శాశ్వత లైసన్స్ పద్ధతిని ప్రవేశపెట్టబడనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 44,34,22,000/- for Excise Administration by Rs. 100/-

కల్లును నిషేధపు లిస్టులోనుండి తొలగించబడనందుకు నిరసనగా.

Dr. K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 44,34,22,000/- for Excise Administration by Rs. 100/-

• ఎక్సైజ్ సిబ్బందికై విజయనగరంలో క్రీడా, ప్రోత్సాహక కార్యకలాపాలకు కేటయింపులు లేనందున.

Sri N. Raghava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,92,88,000/- fo Commercial Taxes Administration by Rs. 100/

పన్ను పెంచినదానికన్నా, ధరలు పెంచినప్పటికి పన్ను దించినప్పటికి ధరలు దించకుండా వున్నప్పటికీ పట్టించుకోని దానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 89,92,88,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

మార్కెట్‌లలో కొనకుండా మిల్లులలో ఖరీదు చేసి సగభాగం జిన్‌నెస్ క్రింద చూపుతున్నా పట్టుకొని దానికి నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,92,88,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

నల్లగొండ జిల్లా కేంద్రం అయిన నల్లగొండ పట్టణంలో వాణిజ్య పన్నుల శాఖ అధ్వర్యంలో స్వంత భవనములు సమకూర్చుకోనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 89,92,88,000/- for Commercial Taxes Administration by Rs. 100/-

విజయవాడ నగరంలో వాణిజ్య శాఖ సిబ్బంది సంక్షేమ కార్యక్రమాలకు ప్రత్యేక కేటాయింపులు లేనందున నిరసనగా.

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 66,41,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

For not providing and mentioning about the drought conditions of the State.

Sri P. Nageswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 66,41,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

మెదక్ జిల్లా కరువు ప్రాంతముగా ప్రకటించనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 66,41,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలములోని కొంగరరావిర్యాల గ్రామంలో హరిజన చంద్రయ్య యిల్లు కాలిపోయి సంవత్సరము దాటినా హరిజన చంద్రయ్యకు సహాయం అందించనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 66,41,000/- for Relief and Rehabilitation by Rs. 100/-

విజయవాడ నగరంలో పునరావాస కేంద్రంకు ప్రత్యేక కేటాయింపులు లేనందున నిరసనగా.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,40,21,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా తుఫాను, గోదావరి వరదలకు నష్టం జరుగుచున్నా లంక గ్రామాలకు అయోధ్య లంక కనకాయలంక, కోడేరు లంక, పెద్దలంక, పెద్దమల్ల లంక నేమరల్ కలామాటీస్ నిదుల నుండి పక్కా గృహాలు నిర్మించమని కోరినను యింతవరకు వేయనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 86,40,21,000/- for Relief on Account of Natural Calamities by Rs. 100/-

నల్లగొండ నియోజకవర్గంలోని కనగల్లు మండలంలో గత అక్టోబరులో కురిసిన బారీ వర్షాలకు నష్టపోయిన రైతులకు, నష్టపరిహారము చెల్లించనందుకు, కూలిపోయిన ఇండ్లకు పక్కా ఇండ్లు నిర్మించనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 8,58,51,000/- fcr Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలములో కొంగరరావిర్యాల గ్రామంలో దేవాలయభూములలో రాళ్ళ కొట్టుచు భూములను దుర్వినియోగము చేయుచున్నా చర్య చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 8,58,51,000/- for Administration of Religious Endowments by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపట్నం నియోజకవర్గములోని దేవాదాయ భూములను భూస్వాములు ఆక్రమించుచున్నా చర్య చేపట్టనందుకు నిరసనగా.

trying to deviate the subject, but I think it is relevant to point out here. నిన్ననే శ్రీ సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ యీ విషయం ప్రస్తావన చేశారు. రిహాబిలిటేషన్ వర్కు సరిగా జరగలేదని, వరల్డు బ్యాంకు సంస్థలు చెప్పడం జరిగింది. ముంపుకు గురైన ప్రాంతాల్లో గాని, మిగతా వారికి గాని సరైన రిహాబిలిటేషన్ కల్పించడానికి లోక్ అదాలత్ లాంటి వ్యవస్థను ప్రవేశపెట్టడానికి మీరు ఏమైనా ఆలోచన చేశారా? క్విక్ జస్టిస్ లభిస్తుంది వారికి. అంతేకాకుండా మిడిల్‌మెన్, ఎడ్వకేట్స్ వుండకుండా చూడాలి. అయితే ఒకటి ఉన్నది - తెలుగుగంగకు సంబంధించి కాంపన్‌సేషన్ యివ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది. Now relief on account of natural calamities -- అనే డిమాండు మీద ఒక విషయాన్ని మనవిచేస్తున్నాను. I would like the Government to come out and say what is the present arrangement as far as the Government of India is concerned whenever there is a a natural calamity. What are the recommendations of the Finance Commission? My understanding is that whenever there is a calamity the State Government goes ahead irrespective of what is provided in the Budget... It goes ahead and takes all relief measures that the necessary .. it is subject to correction, it is not my intention to mislead the House. My understanding is that 75% of this is compensated by the Centre. ఇక్కడ ఏ ప్రభుత్వం వున్నా, అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా సెంటరు నుంచి సరైన అసిస్టెన్సు లభించడం లేదనే మాట అనేక సందర్భాల్లో వస్తున్నది. I would like to know if there are any specific recommendations to this effect made by the 10th Finance Commission. గత ప్రభుత్వం రిలీఫ్ అండ్ కలామిటీస్ ఫండ్సుతో 43 కోట్ల రూపాయలతో ప్రత్యేకంగా కేటాయించింది. అందులో 31 కోట్ల రూపాయలతో గత సంవత్సరం డ్రింకింగు వాటర్ స్కీమ్స్‌కు రూరల్, కొంత అర్బన్ ఏరియాలో చేసింది. మన రాష్ట్రంలో 1100 కి.మీ. కోస్టు లైన్ వుంది. అక్కడ ఏ విధంగా సైక్లోన్ వస్తుందో అదేవిధంగా రాయలసీమ, తెలంగాణా ప్రాంతంలో కరువు వస్తుంది. I think this is a regular and continuous feature which we are seeing unfortunately over the years. The Government has sent a Memorandum to the Government of India in November last asking for Rs. 344 crores for relief operations under various sectors. I think this will have to be pursued. Now coming to Religious Endowments.. Government is considering setting up an Advisory Council for the State. I do not know what are the objectives of this I do not know if the Hon'ble Endowments Minister is here... ఆ ఉద్దేశ్యంతో అడ్వయిజరీ కౌన్సిల్ ప్రభుత్వం ఆలోచిస్తుందా అనే విషయం కూడా ప్రభుత్వం స్పష్టంగా తెలియచేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను. అదేకాకుండా

కామన్ గుడ్ ఫండు అనే ఫెసిలిటీ యీ రాష్ట్రంలో ఉన్నది; దాన్ని ఎక్కువ చేయవలసిన పరిస్థితి ఈ రోజు వున్నది; We have to propogate this. గతంలో వి హావ్ స్పడేడ్ పెట్రోనేజ్; యీ విధంగా లేకపోతే బాగుండదు అనే విషయం నేను మనవిచేస్తున్నాను I think it is a very happy thing to note ...మన రాష్ట్రంలో మక్కా మసీదుగాని, రాయల్ మాస్కు ఇన్‌డి పబ్లిక్ గార్డెన్స్ రిలిజియస్ చారిటబుల్ ట్రస్టు వారు దీన్ని కంట్రోలు చేస్తున్నారు; I think this is a very happy thing to note... యీ విధంగా టెంపుల్ లాండు విషయానికి వస్తే – అనేక సందర్భాలలో గత సభలో సభ్యులు చెప్పిన విషయాలున్నాయి; వాటివల్ల వచ్చే ఆదాయం గాని భూములను గాని సరైన విధంగా ఉపయోగించాలని తెలియ చేస్తున్నాను; అర్బన్ ఏరియాస్‌లో, ప్రత్యేకంగా హైదరాబాదులో టెంపుల్స్ చాలా వున్నాయి; వాటి ప్రాపర్టీ గురించి నేను మీ ద్వారా మంత్రిగారికి చెప్పదలచుకున్నాను; ఐ వాంట్ సచ్ ఇన్‌ఫర్‌మేషన్ ఫ్రం హిం; ఎక్కడెక్కడో స్టే ఆర్డర్స్ వల్ల టెంపుల్ కమిటీస్ పని చేయడం లేదు; ఆ స్టేలను వెకేట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. అలాగే ఆ ఆస్తులను కాపాడవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను; నేను ముందు ప్రస్తావన చేశాను; సెన్సస్ అండ్ స్టాటిస్టిక్సు గురించి అది ప్లానింగుకు సంబంధించిన డిమాండు; ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టవలసిన డిమాండు; అయితే, ఫైనాన్సు మినిస్టరుగారు దాన్ని ముఖ్యమంత్రిగారి తరఫున కాకుండా వారే స్వయంగా ప్రతిపాదించారు – ప్రవేశపెట్టారు; పోర్టుఫోలియోలో ఏదైనా మార్పు జరిగిందాయని మే ద్వారా వారిని అడుగుతున్నాను; మాకు తెలిసినంతవరకూ ఇప్పటివరకూ అటువంటి మార్పు జరగలేదు పత్రికల్లో గతంలో యీ ప్రస్తావన వచ్చింది; పోర్టు ఫోలియోలో ఫైనాన్స్ నుండి ప్లానింగును విడదీశారనే మాట వచ్చింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు సెన్సస్ జరుపుతారు. That is again not something very relevent to the census and statistics of the Demands that we are discussing today. సెన్సస్ అధికారులతో గతంలో కూడా మాట్లాడాను; మనకు కేవలం యస్‌సి, యస్‌టి వారికి సంబంధించిన వివరాలు తప్ప టిసిలలో వుండే తెగలను గురించి, మైనారిటీలలో వుండే తెగలను గురించి ఎక్కడా సెన్సస్‌లో ప్రస్తావన వుండదు, I think this information is needed and it is relevant in the context of the recent developments and in the context of reservations for the Backward Classes and various other measures that the Government.... ప్లానింగ్ ప్రోసెస్‌లో ఇది చాలా అవసరం అనే విషయం తమ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను; అందుకోసం అవసరమైతే కేంద్రం సహాయం తీసుకోవడం కూడా అవసరమని మనవిచేస్తున్నాను;

12·30 మ·

ఎ.పి.టి.యస్. అనే ప్రభుత్వపరమైన సంస్థ వుంది దానికి రు; 5 లక్షలు షేర్ క్యాపిటల్‌గా పెడుతున్నారు; ఒకవైపున ఫైనాన్స్ మినిస్టరుగారు రాష్ట్ర వ్యాప్తంగా చాలా పెద్ద ఎత్తున అన్నిటినీ కంప్యూటరైజ్ చేస్తామని చెబుతూ వున్నారు; దానికి ఎ.పి.టి.యస్. నుండి సహాయం యివ్వవలసి వుంటుంది; May be he has other intentions,

may be he will depend on the private sources. But if A.P.T.S. has to survive this kind of massive computerisation which the Hon'ble Minister has been talking about, will this Rs. 5.00 lakhs increase in snare capital is going to be sufficient? I leave it to the discretion of the Hon'ble Finance Minister. But I thought I should place it before the House.

అధ్యక్షా, మరొక విషయం ప్రభుత్వం గతంలో - ప్రభుత్వపరమైన స్టేట్‌మెంట్ అని నేను చెప్పాను - ప్రభుత్వపరమైన భూములను అమ్ముతాము అనే మాట అనేకసార్లు చెప్పడం జరిగింది. I think on this occasion, the Revenue Minister should come out with a categorical statement of what his intentions are; how to raise the resources for the Rs. 2/- a Kg rice scheme or whether this Government intends to sell Government lands, ఈ విషయంలో ప్రజలకు అనుమానంగా వుందనే మాట తమ ద్వారా మనవిచేస్తున్నాను. దీన్ని తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. అడ్మినిస్ట్రేషన్‌లో యింటర్‌ఫియరెన్స్ అనే మాట ప్రస్తావన చేయక తప్పదు. గతంలో జరుగుతూ వుండిన విషయాలను దృష్టిలో పెట్టుకొని I don't want to name any specific instance. But it is a fact that there has been interference with the administration. 1983లో గౌరవ ముఖ్యమంత్రి రామారావుగారు ఈ రాష్ట్రంలో ఒక చరిత్రను సృష్టించారు. ఇప్పుడు అంతకంటే గొప్ప విజయం సాధించారు. ఆ రోజుల్లో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానికి రావడంతో ఒక క్రొత్త వాతావరణం. A new culture as set in this state. ఒక విషయం మీ దృష్టికి తీసుకురాదలచుకున్నాను. And I think, we can term this culture as 'Yellow Shirt Culture'. Whether we like it or not, whether our friends in the Treasury Benches would accept it or not, it is a fact that the State has suffered because of the 'Yellow Shirt Culture' పచ్చ చొక్కాల సంస్కృతి ...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంక్లూడ్ చేయండి.

శ్రీ ఎం. శశిధర్‌రెడ్డి:- పచ్చ చొక్కాల సంస్కృతి అనగానే కన్‌క్లూడ్ చేస్తే బాగుండదు అధ్యక్షా. నేను తక్కువ సమయమే తీసుకుంటాను. 1989లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడకు పోయినా మాకు పని జరిగేది కాదు. అదే ఒక తెలుగు దేశం కార్యకర్త వెళ్లి చెబితే యంఆర్‌వో నుంచి ఇంజనీర్ దాకా వినేవారు. We have felt so helplessness.

(ఇంటరప్షన్స్)

ఇదే పరిస్థితి వుండేది. It is not good whether it is Yellow Shirt Culture or if it is White Shirt Culture. ఏదయినా మంచిది కాదనే మాట మనం గుర్తించవలసిన అవసరం వున్నది. రాయచోటి ఎంఎల్ఏ నారాయణరెడ్డి, ఏ విధంగా ఎలక్షన్ ప్రాసెస్‌లో అన్నీ ఫార్మాలిటీస్ అయిపోయిన తరువాత, నామినేషన్ కొరకు లాస్టు డేట్ అయిపోయి, నామినేషన్ రిజెక్టు అయిన తరువాత, అక్కడ వుండే యండివో చేత వ్రాయించి రికార్డులో పెట్టించారో ఆ విషయం ఉదాహరణకు మెన్షన్ చేస్తున్నాను.

(బెల్)

ఈ విధంగా సింబల్ యిచ్చిన తరువాత, నామినేషన్ చెల్లదు అని చెప్పిన తరువాత మరలా యిచ్చిన విషయం, తరువాత వారిని ట్రాన్స్‌ఫర్ చేసిన విషయం తమ దృష్టికి తేసుకు వస్తున్నాను. మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఈ యొక్క ఎల్లో షర్టు కల్చర్ ఆపాలని కోరుతున్నాను.

(మైక్ డిస్‌కనెక్టు చేయబడింది.)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, వారికి మైక్ యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కల్చర్ గురించి వద్దు, డిమాండ్స్ గురించి ఒక్క నిమిషంలో మాట్లాడి ముగించండి.

శ్రీ యం. శశిధర్‌రెడ్డి:- 1983లో జరిగిన ఎన్నికలలో ఒక మహా నటుడిని రాజకీయ నాయకుడిగా తీర్చిదిద్దడానికి ఆనాడు జరిగిన ఉద్యమం చాలా గొప్పది. మనలో మనకు బేదాభిప్రాయాలున్నా ప్రజలు యిచ్చిన తీర్పును గౌరవించాలి. మాకు ఆ సంస్కృతి వుంది. మేము అది ప్రజలు యిచ్చిన తీర్పుగా గౌరవించి సంతోషపడ్డాము. ప్రజల అభిప్రాయం ఆ విధంగా వుంది. ప్రజలు ఎంతో ఆదరంతో వారిని ఎన్నుకున్నారు. 1983 నుండి నేటి వరకు నాకు ఒక కోరిక వుంది. రామారావుగారు యింకా పైకి ఎదగాలి. We were hoping that Sri Rama Rao garu should grow up from a politician to a statesman. Unfortunately, .... ఆనాటి నుండి ఈనాటి వరకు వారు పొలిటీషియన్‌గానే వున్నారు. వారికి సలహా యిస్తున్నాను. వారికి మీరందరూ సహకరించండి. రామారావుగారిని యింకా పైకి ఎదగనేయండి. Let him become a statement. Let him not look to the next elections, but let him look to the next generation. మేమా, వారా ఎవరు అధికారంలో వుంటారనేది ముఖ్య విషయం కాదు మనం చేసే ఆలోచనలు, తీసుకునే నిర్ణయాలు ప్రజలకు ఉపయోగకరంగా వుండే విధంగా, ప్రజలను దృష్టిలో వుంచుకొని చేయాలి. My humble request through you to all the members of the Ruling Party ...

రామారావుగారిని స్టేట్స్‌మెన్‌గా ఎదగనీయండి. You will benefit and we will also appreciate this. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, దాదాపు 8 పద్దులు ప్రవేశపెట్టి వాటి మీద ఒకేసారి మాట్లాడడానికి అవకాశం కలిగించారు. ఎన్ని రోజులు అసెంబ్లీ జరిగినా ఈ పద్దులకు న్యాయం జరగడం లేదనేది నా 16 సంవత్సరాల అనుభవంతో ఈ సందర్భంగా చెబుతున్నాను. తమరైనా ప్రతి పద్దుకు న్యాయం జరిగే విధంగా చేయవలసిందిగా కోరుతున్నాను. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే విధంగా మన బడ్జెట్‌లో అనేక అంశాలను పొందు పరచవలసిన అవసరం వున్నది. దీన్ని మనం పరిశీలిస్తే ఒక్క నీటిపారుదలకు తప్ప మిగిలిన వాటికి కేటాయింపులు అంతంతమాత్రంగానే వున్నాయి. నేను ఆ వివరాలలోకి వెళ్లను. కొన్ని విషయాలకు మాత్రమే పరిమితమై మాట్లాడదలచుకున్నాను. రెవిన్యూ పద్దును గురించి పరిశీలించినట్లయితే, ఆంధ్ర రాష్ట్రానికి యావద్భారత దేశంలో 8వ స్థానం లభిస్తోంది. తమిళనాడుకు మొదటి స్థానం, పశ్చిమ బెంగాలుకు రెండవ స్థానం, కర్నాటకకు మూడవ స్థానం, కేరళకు నాలుగవ స్థానం, గుజరాత్‌కు ఐదవ స్థానం, పంజాబుకు 6వ స్థానం, మహారాష్ట్రకు ఏడవ స్థానం, 8వ స్థానం ఆంధ్రప్రదేశ్‌కు లభిస్తోంది. స్వాతంత్ర్యం సాధించి 46 సంవత్సరాలు గడిచినా, అన్నదాత అని పేరుగాంచిన ఆంధ్రరాష్ట్రానికి నేటివరకు రెవిన్యూ సముపార్జనలో 8వ స్థానం మాత్రమే వుంది. మిగులు భూములను పంచకుండా, బంజరుభూములను పంచకుండా, ప్రభుత్వ పడావ్ భూములను పంచకుండా, వేటికీ కావలసిన డెవలప్‌మెంట్ చేయకుండా రెవిన్యూ పెరుగుతుంది అనుకోవడానికి ఆస్కారం లేదు. 1972లో 16 లక్షల ఎకరాల మిగులు భూములు వున్నట్లుగా నాటి ముఖ్యమంత్రి, నేటి ప్రధాన మంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు చెప్పారు. కానీ పంపకంలో ఎంత దూరం అంటే

[illegible]

అన్నట్లుగా కొంత అక్కడ, కొంత యిక్కడ తీసి, చట్టాలలో లొసుగులు పెట్టి చివరకు 8 లక్షల ఎకరాల మిగులు భూమి తేలుతుందన్నారు అధ్యక్షా. ఎనిమిది లక్షల ఎకరాల్లో ఎంత భూమిని పంపకం చేశారయ్యా అంటే, 5 లక్షల ఎకరాలు అని చెప్పారు. ఈ

12.40 మ

అయిదు లక్షల ఎకరాల్లో లక్షా, డెబ్బై ఎకరాల భూమి విషయం కోర్టులో పెండింగ్‌లో ఉందని చెపుతున్నారు. ఏ. కోర్టులో ఎన్ని సంవత్సరాలు పెండింగ్‌లో ఉంది ఎవరూ చెప్పలేకపోతున్నారు. అంతా పెండింగ్ పెండింగ్.. అధ్యక్షా, దాని గురించి ఎన్నిసార్లు పరామర్శించినా, విమర్శించినా ఈనాటి వరకు కోర్టులో కేసులు పరిష్కారం కావడం లేదు. కోర్టుల్లోని కేసులను మనం పరిష్కరించుకోలేని స్థితిలో మనం ఉంటే ఇక ఈ అసెంబ్లీ ఎందుకు, శాసనసభ్యులు ఎందుకు కోర్టుల్లో కేసులను పరిశీలిస్తున్నామని ప్రభుత్వం చెపుతుంది, పరిశీలన ... పరిశీలన. పరిశీలన పరిశీలనగానే మిగిలిపోతున్నది కాని పరిష్కారం మార్గం గురించి ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీనిపై ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం ఉంది. 1982వ సంవత్సరంలో సుప్రీంకోర్టు మిగులు భూముల

విషయంలో ఒక సలహా ఇచ్చింది. తెల్ల కాగితాల మీద వ్రాసుకొన్న అగ్రిమెంట్‌లు చెల్లవనీ. కాబట్టి అక్రమ పద్ధతుల్లో వ్రాసుకొన్న ఒప్పందాలను అరికట్టి, వాటిని సవరించండి అని, రాష్ట్రంలో మిగులు భూములను తేల్చండి అని సుప్రీంకోర్టు చెబితే, ఇప్పటి వరకు తేల్చింది లేదు. 1992 సంవత్సరంలో రెవెన్యూ మంత్రుల సమావేశంలో కూడ ప్రధానమంత్రి పి.వి. నరసింహారావుగారు చెప్పారు - ఈనాడు అన్ని గ్రామాలకు చెరువులు, ప్రాజెక్టులు వచ్చాయి. భూములకు నీరు పారుతున్నది. కాబట్టి మళ్లీ భూములను వర్గీకరణ చేసి, భూములను పంచండి అని. దాని ప్రకారం 15 లక్షల ఎకరాల వరకు మిగులు భూమి తేలుతుంది. అయితే ఇంత భూమి ఎవరి చేతుల్లో వుంది? ఏమైపోయింది? దానికి అతీగతి లేదు. అడిగే నాథుడు లేడు. ఎవరూ పట్టించుకోకుండా, భూమిని పంచకుండా, సుప్రీంకోర్టు నిర్ణయాన్ని కూడ అమలుపరచకుండా, పి.వి. నరసింహారావు చెప్పిన విషయాన్ని అమలుచేయకుండా, ఆ విషయాలను రెవెన్యూ మినిస్టర్స్ రెవెన్యూ పద్దుల్లో చూపకుండా, భూమిని వర్గీకరించకుండా, పంచకుండా ఎట్లా ప్రభుత్వ రెవెన్యూ పెరుగుతుంది? ఇవి ఏమి చేయకపోతే ఈ రాష్ట్రం దేశంలో ఇప్పుడు ఉన్న 8వ స్థానం నుండి ఇంకా పైకి పోయే పరిస్థితి ఏర్పడుతుంది.

అధ్యక్షా, సర్వే సెటిల్‌మెంట్ ఉంది. అంటే ఎవరి భూములు ఎవరితో తెలియ చేసేందుకు సర్వే చేయడం, ఎవరి భూములు వారి ఖాతాలోనే ఉండేటట్లుగా చేయడం, అందుకు అవసరమైన పహాణీలు, నక్షాలు తయారుచేయడం. కాని అధ్యక్షా, నక్షాల పరిస్థితి చూస్తే, చాల అధ్వాన్నంగా ఉన్నాయి. మొన్న నేను కరీంనగర్‌కు వెళ్లి చూస్తే, మొత్తం పహాణీలు, నక్షాలు చెదలు పట్టి, చెత్త చెత్తగా తయారయి, ఏ నక్షాలు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉంది. ఆంధ్రలో ఒక పద్ధతిలో ఈ పహాణీలు, నక్షాలు ఉంటే, తెలంగాణాలో ఇంకొక పద్ధతిలో ఉంటాయి. ఇంతవరకు తెలంగాణా ప్రాంతంలో భూముల రీ-సర్వే జరగలేదు. గ్రామాల్లోని అనేక భూములు కబ్జాలో ఉండి పోయాయి. ఏయే భూములు కబ్జాల్లో ఉన్నాయో తెలుసుకోలేని పరిస్థితి ఉంది. 46 సంవత్సరాలు తరువాత కూడా తెలంగాణా ప్రాంతంలో భూములను రీ-సర్వే చేయించేందుకు, ఎవరి భూములను వారి చేతుల్లో పెట్టేందుకు ఈ ప్రభుత్వం శక్తిసామర్థ్యాలను చూపించలేక పోతున్నది అటువంటప్పుడు ప్రభుత్వం కోట్ల రూపాయల రెవెన్యూను ఏ విధంగా సంపాదిస్తుంది? పహాణీలను, నక్షాలను కట్టలు కడుతుంటే, తెగిపోతున్నాయి, చిరిగిపోతున్నాయి. అడంగల్ కూడ ఇవ్వలేని పరిస్థితి ఉంది. అంటే లెక్కలన్నీ నిరాధారమైపోతున్నాయి. తెలంగాణా ప్రాంతం యొక్క దురదృష్టం ఈ విధంగా ఉన్నది.

పోతే అధ్యక్షా, రెవెన్యూ భూములే కాకుండా ఇంకొక విధమైన భూముల గురించి చెప్పదలచుకొన్నాను. అవి ఏమిటంటే దేవాదాయ, ధర్మాదాయ భూములు. దేవాలయాలకు చెందిన భూమి ఎంత ఉంది అంటే 3 లక్షల 11 వేల 170 ఎకరాలు ఉంది. దీనిపైన వచ్చే కౌలు రేటు ఎంత అంటే, రూ. 2,44,85,615 లు. అంటే లెక్కల ప్రకారం ప్రభుత్వానికి వస్తున్నది నామినల్‌గా కేవలం రెండు కోట్లు మాత్రమే. కాని

వాస్తవానికి 200 కోట్ల రూ.లు రావలసి ఉంటుంది. అయితే మిగతా ఆదాయం అంతా ఎక్కడకు పోతున్నది? ఎవరి చేతుల్లోకి పోతున్నది? లెక్కల్లో కౌలుదార్లు ఉన్నప్పటికీ, మధ్యదళారీలు సాగుచేసుకొంటూ, నామినల్‌గా కౌలు చెల్లిస్తున్నారు. ఈ విధంగా దేవుడి సొమ్ము కాజేస్తూ ఉంటే ప్రభుత్వం ఏమి చేస్తున్నది? దీనిపైన గట్టి నిఘా వేసి, ఎవరెవరి చేతుల్లో దేవస్థానపు భూములు ఉన్నాయో నిగ్గు తేల్చవలసిన అవసరం ఉంది. దాని వల్ల వాస్తవ కౌలుదార్లకు న్యాయం చేసిన వారవుతారు.

హైదరాబాద్ నగరంలో కూడ అనేక దేవాలయ భూములను అమ్ముకొన్న మహానుభావులు ఉన్నారు. ఆ మహానుభావుల పైన తీసుకొన్న చర్య ఏమిటి? దేవుడు ఉన్నాడో లేదో అని మాట్లాడితే, మేము నాస్తికులంటారు. కాని దేవుడు కూడ అటువంటి మహానుభావులను క్షమించేస్తున్నాడు. నోరు మూసుకొని ఊరుకొంటున్నాడు. దేవుడు కనపడడు. కాని ప్రభుత్వం ఏమి చేస్తున్నది? తగినటువంటి చర్య లేకపోతే ప్రభుత్వానికి ఆదాయం ఎలా వస్తుంది? దుర్మార్గులకు, దోపిడీదారులకు ఈ ప్రభుత్వం కొమ్ము కాస్తున్నదా అని మనకు మనం ప్రశ్న వేసుకోవలసి వస్తున్నది. ఈ ప్రభుత్వం మిత్రపక్షాల ప్రభుత్వం కాబట్టి, ఈ ప్రభుత్వం అయినా ఇటువంటి దుర్మార్గులపైన చర్య తీసుకోవాలి. దేవుడు సొమ్ము దేవుడికి చెందేలాగా చర్యలు తీసుకోవాలి. ప్రజలు చాల సుదీర్ఘంగా ఆలోచిస్తున్నారు ప్రజల్లో చాల మార్పులు వస్తున్నాయి. ఈ మధ్యనే చూశాం. మూడు నెలల క్రితం గెలిస్తే మూడు నెలల తరువాత తిరిగి తగిన స్థానాలకు వెళ్ళే పరిస్థితి వచ్చింది. ప్రజలు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు, ఆలోచిస్తున్నారు కాబట్టి దుర్మార్గులను, దుష్టులను ఎండగట్టే పద్ధతిలో చర్యలు తీసుకోండి లేకపోతే ఆదాయం పడిపోతుంది. రాక్షసత్వం మిగిలి పోతుంది. కాబట్టి దేవాలయ భూములపై నిఘా వేసి, కబ్జా కాకుండా ఒక నిర్దిష్టమైన కార్యక్రమాన్ని తీసుకోండి. అధ్యక్షా, హైదరాబాద్‌లోని బషీరాబాగ్ చౌరస్తా వద్ద రోడ్డు చాల విశాలంగా ఉండాలి అంతకుముందు అక్కడ కేవలం ఒక చిన్న గుడి ఉంటె, దాని చుట్టు ప్రక్కల ఉన్న భూమిని అంతా ఆక్రమించి, ఈ రోజు అక్కడ ఆ దేవాలయం రోడ్డుకు అడ్డంగా ఉంది. దేవుడు ఏమి చెప్పాడు? భూములను ఆక్రమించుకోమని చెప్పాడా? ఈ మహానుభావులకి ఏ దేవుడు సలహా ఇచ్చాడు భూములను ఆక్రమించుకోమని. దానిని మనం గమనించాలి దానిని గమనించకుండా పోతున్నాం. దేవుడి పేరు మీద మోసం జరుగుతున్నది. దేవుడికి అన్యాయం జరుగుతూ ఉంటే, దేవుడిని నమ్ముకున్న ప్రజలకు అన్యాయం జరుగుతూ ఉంటే, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని పుణ్యం కట్టుకోవలసిన పరిస్థితి ఉంది.

పోతే అధ్యక్షా, మన రాష్ట్రంలో ఫారెస్టు ల్యాండ్ చాల ఉంది. వాటి వివరాలు చెప్ప వలసిన అవసరం ఉంది. లెక్కలు చాల ఉన్నాయి. కాని టైమ్ చాలనందువల్ల మీరు బెల్ కొట్టకముందే నేను ముగించవలసి ఉన్నందున కొన్ని వివరాలు మాత్రమే చెపుతాను.

మన రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ఫారెస్టు ల్యాండ్ ఉంది. ఇదంతా ఏమైపోయింది ఎవరు తిన్నారు? చెట్లు పెంచడానికి కేంద్రప్రభుత్వం ఒక జి.ఓ. ఇష్యూ చేస్తే, దానికి

భిన్నంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం మన రాష్ట్రంలో ఒక జీ.వో.ను ఇష్యూ చేసింది. పర్యావరణ రక్షణ పేరుతో ప్రపంచ బ్యాంక్ నుండి 40 కోట్ల రూపాయలు వస్తే, చెట్లను పెంచకుండా, అడవులను పెంచకుండా, ఫెన్సింగ్ వేయకుండా, నీరు పోయకుండా, నీరు పోయకుండా, ఆ 40 కోట్ల రూపాయలను గుటకాయ స్వాహా చేశారు. ఇట్లా డబ్బులు కాజేస్తూ ఉంటే, ప్రజాప్రతినిధులైన మేము ఇక్కడ హాయిగా కూర్చొని ఎంజాయ్ చేయ డానికి రాలేదు. వాటినన్నింటిని ఖచ్చితంగా, నిశితంగా పరిశీలించి, విమర్శించకపోతే, వాతావరణ కాలుష్యం పెరిగిపోతుంది. ఈ విధంగా ఇతర దేశాల నుండి వచ్చే సహాయాన్ని కాజేస్తున్న విషయాలను బయటకు వెలికితీయకుండా, తగిన చర్యలు తీసుకోకుండా ఉంటే ఎట్లా అభివృద్ధి సాధ్యమవుతుంది? అడవులను పెంచే విషయంలో, కాలుష్య నివారణ విషయంలో ప్రజల్ని కార్మికుల్ని భాగస్వాముల్ని చేయండి. పోడు వ్యవసాయం చేసు కొనేందుకు పేద ప్రజలకు అవకాశం కల్పించి, 10 సంవత్సరాల తరువాత వచ్చే ఆదాయాన్ని పేద ప్రజలకు సగం ఇవ్వండి. ప్రభుత్వం సగం తీసుకోండి. తీసుకొన్న సగ భాగం నుండి తిరిగి చెట్లను పెంచేందుకు ఉపయోగించండి. అటువంటి బాధ్యత ఫారెస్టు డిపార్ట్‌మెంట్ 12.50 తీసుకోవాలి. ఇటువంటి రాష్ట్రప్రభుత్వ జీ ఓ.లను వ్యతిరేకిస్తూ ఆంధ్రరాష్ట్ర వ్యవసాయము. కార్మిక సంఘాల పేరిట ఆందోళన చేస్తే దాని మీద యింతవరకూ కదలిక లేదు. ప్రభుత్వం ఏ మాత్రం స్పందించిన పాపాన పోలేదు. ఇది మిత్రపక్షాల ప్రభుత్వం. కార్మికుల సంక్షేమానికి పాటుపడే ప్రభుత్వంగా రుజువు చేసుకోవాలి. అడవులను రక్షించాలి. పేదలకు భూములను పంచాలి. రెవెన్యూ పెరగడానికి కూడా ఆస్కారం వుంటుంది.

ఎక్సైజు శాఖ వుంది. ఒక మాట చెప్పాలి. సంపూర్ణమద్యనిషేధం పెట్టారు. అది సరిగ్గా అమలు జరుగుతోందా లేదా అన్న పాయింటు మీద ఒక మాట చెప్పాలి. ఎక్కడికక్కడ యిది దొరికే విధంగా వున్నందున ప్రభుత్వం వైఫల్యం చెందింది. అనేక చోట్ల గుడుంబాలు చేస్తున్నారు. సారాయిని పట్టుకోమని నా నియోజకవర్గం హుస్నాబాదులోను, మంథని లోను అప్లికేషన్లు యిచ్చినా అదేమి పాపమో నిద్రావస్థలో వున్నారు. పట్టరు, ముట్టరు అన్న ధోరణిలో వున్నారు. ప్రజలు స్పందిస్తున్నారు తప్ప యంత్రాంగం స్పందించడం లేదు. మంత్రిగారు దీని విషయమై క్షుణ్ణంగా ఆలోచించాలి. దాని మీద చర్య తీసు కోవాలి. కల్లు మీద 60 లక్షల మంది ఆధారపడి జీవిస్తున్నారు దీని మీద, కమ్మరి, కుమ్మరి, చాకలి, వడ్డెర, ఎరుకల, యానాది వంటి వారు 20 – 30 లక్షల మంది జీవిస్తున్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వారి గురించి ఆలోచించాలి. తల్లి పెట్టకపోయినా పెట్టే చోటు చూపాలని, ఆ వృత్తి వారిని రక్షించాలని రాష్ట్ర గీత పని వారి తరఫున నేను చెప్పాను. ఇప్పుడు శాసనసభ్యుడిగా చెబుతున్నాను. సన్నాయి నొక్కులు నొక్కుతూ కల్తీ కల్లు పేరుతో దీనిని తీసివేయాలని చూస్తున్నారు. కల్తీకి నేను కూడా ఒప్పుకొను. కల్తీ చేసిన వారిని ప్రాసిక్యూట్ చేయండి. జైలుకు పంపించండి. శిక్ష విధించండి. 60 – 80 లక్షల మంది బ్రతుకులను కాపాడాలని మనవిచేస్తున్నాను. 54 కోట్లు, 60 కోట్లు వారికి యిచ్చి, సదుపాయాలు చూస్తే వారికి వన రక్షణ లేదు. భూస్వాములు వారిపై దాడి చేస్తున్నారు. చెట్లు ముట్టుకోడానికి వీలు లేదని చెబుతున్నారు. చెట్లు కొట్టి వేస్తున్నారు లేకపోతే వంద రూపాయలిస్తే గాని రానివ్వమని చెబుతున్నారు. పర్యావరణ రక్షణ కూడా

చూడకుండా పెట్టి కొట్టివేస్తున్నారు. భూస్వాములను, పేదవారిని ప్రభుత్వం సమన్వయం చేయాలి. వారిని ఐక్యం చేయాలి. గీత కార్మికుడు చనిపోతే 25 వేల రూపాయలు యివ్వ డానికి విజయభాస్కరరెడ్డిగారు నిర్ణయించారు. సంతోషం. కాని కాళ్ళు చేతులూ విరిగి పోయిన వారికి, శాశ్వత వికలాంగులైన వారికి సహాయం అందడం లేదు. రెండు సంవత్స రాలుగా యిది అమలు కావడం లేదు. లంచాలు గుంజుతున్నారు. నెలల తరబడి తిరగ వలసి వస్తోంది. ఈ ప్రభుత్వ హయాములో దీని విషయమై కట్టుదిట్టమైన చర్యలు తీసు కోవాలి. సహకార సంఘాలు పెట్టారు. లక్షలాది రూపాయలు కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుల్లో కులుకుతున్నాయి. వాళ్ళు ఒక్క నయాపైసా కూడా లోన్లు యివ్వరు. అన్ని సహకార సంఘాలకు లైసెన్సులు లేవు. దీనిని ప్రతి సంవత్సరం లైసెన్సులు యిచ్చే పద్ధతి పెట్టారు. అవినీతిపరులు సొమ్ము చేసుకోవడానికి ప్రతి ఏడూ ఈ పద్ధతి పెట్టారు. ప్రభుత్వం దీని మీద చర్య తీసుకోవాలి ఫైనాన్సు కార్పొరేషను పెట్టారు. ఆ కార్పొరేషను దేనికి ఉపయోగపడుతోంది? కోకోకోలా వంటి పానీయంగా, కల్తీలేని పానీయంగా మార్చి, కల్లును అమ్మడానికి చూస్తున్నారు. అంటే ఈ 3 సంవత్సరాల్లో ఈ కార్పొరేషను ఆఫీసులో ఉద్యోగాలు, సరంజామా తప్ప ఒక్క నయాపైసా కార్యక్రమం జరగలేదు. కార్పొరేషనుకు డబ్బు కేటాయింపులో లోపం జరుగుతోంది. కార్పొరేషనుకు ఎన్నికలు జరిపి, అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. అలా చేయడం వల్ల అనేక మంది యువకు లకు అవకాశం కలుగుతుంది ఆర్థిక కార్పొరేషను పేరుపెట్టి నామినల్‌గా ఒక మనిషిని పెట్ట కూడదు. ఎన్నికలు జరగాలి. అభివృద్ధి చేయడానికి ఆలోచించాలి. కల్లుతో బెల్లం, చక్కెర, పిప్పరమెంట్లు, బిస్కట్లు వంటి కుటీర పరిశ్రమలు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది. కొత్త పద్ధతిలో అవకాశాలు ఆలోచించి చేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

పన్నులు విపరీతంగా పెంచడం వల్ల ధరలు పెరుగుతున్నాయి. ఇలా పన్నులు విధించడం వల్ల రాష్ట్రంలో పేద వారికి ఒక హేయమైన భావం కలుగుతోంది. అక్కడ బియ్యం యిచ్చి, యిక్కడ పన్నులు వేస్తున్నారు. తగిన ప్రచారం కల్పించి, ఉన్న వారి మీద పన్నులు విధించి, లేని వారిని మినహాయించాలి ఆర్థిక శాఖామంత్రిగారు సవ్యంగా చెప్పారు. పన్నులు విధించకుండా ప్రభుత్వాన్ని నడుపుతామని. మాటలకు ఆచరణకు చాలా తేడా వుంది. మేము, ప్రజలు మీ వెనుక వుంటాము. పన్నులు ఎగవేయకుండా ఆదాయాన్ని రాబట్టడానికి చర్యలు తీసుకోండి. ఈ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, రెవెన్యూ, ప్రకృతి వైపరీత్యాలు, వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషను, ఎక్సైజు డిమాండ్ల మీద మాట్లాడవలసివుంది. దయచేసి మధ్యలో డిస్టర్బు చేయవద్దని, తక్కువ సమయమే తీసుకుంటానని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, రెవెన్యూ పరిపాలనకు సంబంధించి ఎంతో ప్రాధాన్యత వుంది. ముఖ్యంగా గ్రామీణ ప్రజానీకానికి నూటికి 70 శాతం ప్రజలకు, రైతులకు, వ్యవసాయ కూలీలకు రెవెన్యూ పరిపాలన, పోలీసు వ్యవస్థ ఈ రెండే ప్రభుత్వం అంటే అనే భావం వుంటుంది. గ్రామీణ ప్రజలకు ప్రత్యక్షంగా రెవెన్యూ, పోలీసు ఈ రెండు వ్యవస్థలే

కనిపిస్తాయి. ఈ రెండూ ఎంత సమర్థవంతంగా, నీతివంతంగా పనిచేస్తే ప్రభుత్వానికి అంత పేరు వస్తుంది. కానీ 47 సంవత్సరాల చరిత్రలో ఇది పూర్తిగా కరువయింది రెవిన్యూ పరిపాలన గానీ, పోలీసు పరిపాలన గానీ నూటికి 90 శాతం సామాన్య ప్రజలకు అందుబాటులో లేకుండా, ప్రభుత్వం అంటే పట్టుకొని పీడించే శాఖలుగా మారాయని చెప్పక తప్పదు. నేను కాదు, అక్కడ వున్న ప్రభుత్వం వైపు సభ్యులు గానీ, ఇక్కడ వున్న ప్రతి పక్ష సభ్యులు గానీ ఎవరయినా అంగీకరిస్తారు. ప్రభుత్వ యంత్రాంగంలో ఉన్న అన్ని పరిపాలనా అంగాలలోనూ, ఈ రెండు అంగాలు చాలా కీలకమయినవి, ఇవి సమర్థవంతంగా పనిచేయడానికి ప్రత్యేకచర్యలు తీసుకోవాలని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను కానీ ఇదే కరువయింది. ప్రజలకు ఇవి దూరం కాకుండా ఉండాలని కోరుతూ, ప్రభుత్వ యంత్రాంగంలో ముఖ్యంగా అధికారులతో ప్రభుత్వ పక్ష జోక్యం తక్కువగా ఉండాలని మనవిచేస్తున్నాను.

గత ప్రభుత్వ హయాములో చూశాను. ఉదాహరణలు కూడా చెబుతాను. ముఖ్య మంత్రుల దగ్గరనుండి జోక్యం చేసుకొని చట్టం చట్టమంతా హరించుకు పోయిన సంఘట నలు ఉన్నాయి. చట్టాలను చెదపురుగులు తినివేసినట్లు తయారుకావడం మనం చూస్తూనే వున్నాము. ఇది నా తీవ్రమైన ఆరోపణ. చట్టాలు తెచ్చినా, అమలుపరిచే యంత్రాంగం మీద మన జోక్యం తక్కువగా వుండాలి. నేను పేపర్లో చూశాను. అది కరక్టు కాకపోతే సరిదిద్దడానికి నాకేమీ అభ్యంతరం లేదు. ప్రభుత్వం జోక్యం చేసుకోవడం వలన ఒక అధికారి మార్చబడ్డాడు ప్రభుత్వ యంత్రాంగంపైన రాజకీయ జోక్యం తక్కువగా వుండాలి.

ఇకపోతే పై అధికారి, క్రింద వున్న అధికారిని వేధించే చర్యలు వున్నాయి. ఉదా హరణకు చాలా వుంటాయి గానీ సమయం ఎక్కువ తీసుకొని చెప్పదలచలేదు. ఉదాహరణకు రెవిన్యూ డిపార్టుమెంట్‌కు సంబంధించినంతవరకు, సామాన్యుడు వాళ్లను ఒక సర్టిఫికెట్ కోరితే దొరకదు. రోజుల తరబడి తిరిగినా దొరకదు. లంచగొండితనం చాలా పెద్ద స్థాయిలో పేరుకుపోయింది. ఒక ఎస్.సి. వెళ్లి నేను ఎస్.సి.ని అని చెబితే, అక్కడ పేరువున్నా, వి.ఏ.వో సంతకం వున్నా, ఇవ్వకుండా 5, 6 సార్లు తిప్పుతారు. ఇది ఈనాటికీ ఆచరణలో జరుగుతోంది. నేడు పెద్ద స్థాయిలో ఉన్న ఆఫీసర్లు, నిజాయితీ పరులైన ఎం.ఆర్.వో.లను, ఆర్.ఐ.లను తమకు ఉపయోగపడలేదనే పేరుతో వాళ్లను తరచు ట్రాన్స్‌ఫర్లకు గురిచేస్తే పరిపాలన స్తంభించడానికి ఆస్కారం కలుగుతోంది. ఇంకా చెప్పాలంటే ప్రభుత్వ యంత్రాంగంలో కొంతమంది అతివిజయులు వున్నారు. ఉదాహరణకు రామారావుగారి ప్రభుత్వం గతంలో అధికారంలోకి రావడంతో భూమి శిస్తు రద్దు చేశారు. రైతాంగం అంతా సంతోషించారు. నీటితీరువా విధించారు. దీనిని మూడు రకాలుగా వర్గీ కరించారు. 5 మాసాలపైన వరుసగా నీటిసోర్సు ఉండడం. 5 మాసాల లోపు నీటి సోర్సు ఉండడం వీటితోపాటు ప్రికేరియస్ రిసోర్సు. దీనికి నీటితీరువా విధించడానికి కొన్ని గైడ్‌లైన్స్ వున్నాయి.

మొదటి క్యాటగరీకి అదనపు నీటితీరువా వేశారు. 100 ఎకరాల పైన భూమికి నీరు అందించే చెరువుకు గానీ, మధ్యతరగతి ప్రాజెక్టుకు గానీ ఒక రకమయిన నీటితీరువా.

మూడు మాసాలు గ్యారంటీ లేని నీటిసోర్స్ ఉన్న చోట నీటితీరువాకు కొన్ని గైడ్‌లైన్స్ పెట్టారు ఎక్కడయితే వాగులు, వంకల క్రింద నీరు వృథాగా పోతుంటే, ఈ సోర్స్‌ను అడ్డుకోలేని చోట కూడా రైతులు ఆయిల్ ఇంజన్ పెట్టుకొని, కరంటు మోటార్ ద్వారా సేద్యం చేసుకుంటుంటే, వాళ్లపైన 5 మాసాల గ్యారంటీగా ఇచ్చే మొదటితరగతి నీటి తీరువా పద్ధతిలో వసూలు చేశారు. గత ప్రభుత్వ హయాంలోనే ఆంధ్రప్రాంతంలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణంలలో జరిగిన అక్రమ వసూళ్లు ప్రభుత్వ దృష్టికి తెస్తే, అవి ఆపడం జరిగింది. అవి ఇంకా ఈనాటికీ సరికాలేదు. నా నియోజకవర్గంలో కూడా ఇటు వంటివి వున్నాయి. రాష్ట్రం అంతా నీటితీరువా వసూలు చేసే సందర్భంలో తమరు నిర్ణయించే గైడ్‌లైన్స్ వృథాగా పోతున్నాయి. దీనిని అరికట్టాలని మీ ద్వారా రెవిన్యూ మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ రాష్ట్రం కరువుకు గురయింది. అనేక కారణాల వలన నీటితీరువా చెల్లించలేని 14 జిల్లాలలో ఉన్నాయి. ఇంతక్రితం 4 జిల్లాలలో ఇట్లాగే ఎఫెక్ట్ అయితే అక్కడ పాత బాకీల పేరుతో గోళ్లూడగొట్టి వసూలు చేసింది ప్రభుత్వం. మహబూబ్‌నగర జిల్లా నల్గొండ వరంగల్ జిల్లాలలో ఇటువంటి వసూలుకు పూనుకుంటే ఆందోళన చేయడం జరిగింది. ఈ రోజుకూ అటువంటి పరిస్థితే కొనసాగుతోంది. దీనిని అరికట్టవలసిన అవసరం ఉందని మనవిచేస్తున్నాను.

ఇకపోతే బడ్జెటులో రెవిన్యూ బడ్జెటు వివరాలు ఇస్తూ, మంత్రిగారు ఒకమాట చెప్పారు. యాభైనాలుగున్నర కోట్లు వసూలు చేయ వీలులేని పన్నులు వున్నాయని చెప్పారు. ఏ రకమయినవో దీంట్లో వివరాలు ఇస్తే బాగుండేది. మీరు ఇచ్చినదాని ప్రకారం మారుమూల ప్రాంతాలలో కాలువదిగువన వున్న భూములకు గానీ, నీటితీరువా వసూలు చేయడానికి అవకాశం లేని చోట, క్షామం వచ్చివుంటే పట్వారీలు గానీ, వి.ఏ.వోలు గానీ వ్రాయరు. అటువంటి చోట బాకీ పేరుకుపోయి వుంటుంది అది ప్రభుత్వ నోటీసుకు వచ్చినా వసూలు చేయడానికి వీలులేని చోటు అంటున్నారో నాకు తెలియదు పెద్ద ప్రాజెక్టుల నుండి చిన్న చెరువుల వరకు మరమ్మత్తు లేదు. వీటిని సరైన నియమ నిబంధనలు లేవు. చెరువు వుంటే మరమ్మత్తులకు, జీతాలతో కలిపి గతంలో రు 15 ఉండేది. జీతభత్యాలకు పోను 50 పైసలు మిగిలేది. రామారావుగారికి చెటితే రు. 20 చేశారు. మరల పి.ఆర్.సి. వచ్చింది. జీతాలకు 19.50 కాగా మరల 50 పైసలు మాత్రమే మిగులుతోంది. మరమ్మత్తులకు సంబంధించినంతవరకూ జీతభత్యాలతో ముడిపెట్టకుండా ప్రత్యేకమయిన గ్రాంటుల ఇవ్వాలి. లేకపోతే కాలువలు మరమ్మత్తు కావు. చెరువులు కావు.

ఉదాహరణకు నాగార్జునసాగర్ మీద చాలా చర్చ జరిగింది. ఇప్పటికి మూడు కమిటీలు వేశారు. 25 సంవత్సరాల పైన నడిచింది. ఇంకా రెండు కాలువల క్రింద మూడు నాలుగు లక్షల ఎకరాలు సేద్యపుభూమికి, దిగువన నీరు అందడంలేదు. మరమ్మత్తులు కాకపోవడం, వాటికి నిధులు కేటాయించక పోవడం, సుమారు 156 కోట్ల రూపాయలు ఆ రెండు కాలువలను బాగుచేయించడానికి కావాలని వేసిన కమిటీలు చెబుతున్నాయి.

అదేవిధంగా అన్నిప్రాజెక్టులకు సంబంధించినంతవరకు చెప్పారు. కాని మీరు మాత్రంవారికి పోవడానికి అవసరమైన చర్యలు తీసుకోరు ఎగా రెవిన్యూ డిపార్టుమెంటు వారికి ఎవరైనా మీకు నీరు రావడం లేదు అని చెబితే, వారికి బాధ్యత పట్టదు. అంత బాధ్యత లేని రెవిన్యూ డిపార్టుమెంటుకు పన్ను వసూలు చేసే హక్కులేదు. గతంలో నాగార్జునసాగర్ కమాండ్ ఏరియాలో నీరు ఇవ్వడానికి నిర్ణయం చేస్తే సమావేశంలో మేము స్పెసిఫిక్‌గా చెప్పాము. చివరి పొలాలకు నీరు అందించాలంటే రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు పోలీసుల సహాయంతో దీనిని అమలు జరపాలని నాకు తెలుసు – ఒక చోట ఇరిగేషను అధికారి ... ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఒక పోలీసు అధికారి సహాయంతో ఒక ఊరికి వెళ్లినప్పుడు, ఆ ఇద్దరినీ కలిపి గదిలోపెట్టి తాళము వేసి అక్కడి ప్రజలు కాలువ బద్దలు కొట్టి తమకు కావలసిన నీరు తీసుకున్నారు. ఇది గతంలో మీ ప్రభుత్వ హయాంలోనే జరిగింది. ఆ ఊరు పేరు నేను చెప్పనక్కర లేదు. దిగువ పొలాలకు నీరు అందాలంటే ఈ రకమైన అజమాయిషీ ఉంటే తప్ప వారికి నీరు అందదు. 1·1C మ·

ముఖ్యమంత్రిగారు నిన్న ప్రకటించారు. ఏప్రిల్ నెలాఖరు వరకు నీరు ఇస్తామని. చాలా సంతోషం. కాని శ్రీశైలం నుంచి నీరు రాలేదు. అది దిగువకు పోవడానికి అజమాయిషీ లేదు. ఇంక 'లష్కర్స్' ఉన్నారు. వారు చీఫ్ ఇంజనీర్స్ కంటె గొప్పవారు. అందువల్ల నీరు అందించలేని మీకు నీటి తీరువా వసూలు చేసే హక్కు లేదని నేను ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. మీరు ఆ రకమైన చర్యలు పటిష్టంగా తీసుకోకపోతే చాలా కష్టమని మనవిచేస్తున్నాను.

ఇంక వి.ఎ.ఒ.ల విషయం. రామారావుగారు మొట్టమొదటిసారిగా వచ్చినప్పుడు, వంశ పారంపర్యంగా, వారసత్వ హక్కుతో ఉంటున్న పటేల్ పట్వారీలను తొలగించినప్పుడు ప్రజలు సంతోషించారు. రైతాంగం స్వరాజ్యం వచ్చినట్లు చాలా సంతోషించారు. చాలా రోజులు వారు లేరు. వారి స్థానంలో వి.ఎ.ఒ.లను ప్రవేశపెట్టారు ఇవి ట్రాన్స్‌ఫరబుల్‌గా ఉండాలి, వారికి ఒక స్కేలు ఇవ్వాలి లేకపోతే చాలా కష్టం, గతంలోని పాత వ్యవస్థ ఎలా ఉందో, దానికి తాత అవుతుందని మేము చెప్పాము. వాటికి నేను ఎన్నో ఉదాహరణలు చెప్పగలను.

ఖమ్మం జిల్లాలో శిస్తు వసూలు చేసి ప్రభుత్వానికి జమ కట్టకుండా ఎగవేసిన వారిని నేను అనేకమంది గురించి చెప్పగలను. చట్టబద్ధంగా ఒక రైతు పహాణీ రికార్డు తీసుకోవాలంటే, నెలల తరబడి తిరగాల్సి వస్తుంది. ఒక రైతు స్వాధీనంలో ఉన్న భూమి రికార్డు అడంగల్ వ్రాయరు. భూమి హక్కుల రికార్డు వ్రాయమని అన్నారు. రికార్డు అనేది మన దగ్గర ఉంది కాని అది పూర్తిగా లేదు. పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తామన్నారు. దానికి కొన్ని గైడ్‌లైన్స్ పెట్టారు. అవి గాలికి పోయాయి. తరువాత ఇచ్చిన గైడ లైన్స్ పాటించడం లేదు. రిజిస్ట్రేషను లేని భూములు తెలంగాణా ప్రాంతంలో చాలా ఉన్నాయి. వాటిని చట్టబద్ధం చేయడం కోసం హక్కుల రికార్డును వ్రాసి, పొలాల యొక్క విలువనుబట్టి పన్ను వసూలు చేసే పద్ధతి పెట్టారు ఇంకా ఇప్పటికీ పట్టాదారు పాసు పుస్తకాలు చాలా మందికి ఇవ్వలేదు. ఈ పద్ధతిలో మీరు త్వరగా వారికి పట్టాదారు పాసు

పుస్తకాలు చాలా మందికి ఇవ్వలేదు. ఈ పద్ధతిలో మీరు త్వరగా వారికి పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వలేరని మనవిచేయదలచుకున్నాను. సమగ్రమైన పట్టాదారు పాసు పుస్తకాలు ఇస్తే తప్ప రైతాంగానికి ఉపయోగం లేదు. ఈ వి.ఎ.ఓ. పోస్టులు ట్రాన్స్‌ఫరబుల పోస్టులు కానందువల్ల పాత పట్వారీలను మరిపిస్తున్నారు. ఇందుకు నేను ఎన్నో ఉదాహరణలు చెప్పగలను.

కాబట్టి మీరు ఇప్పటికైనా మేలుకోండి. వారికి ఒక స్కేలు ఇచ్చి, ట్రాన్స్‌ఫరబుల్ పోస్టులుగా మారిస్తే తప్ప ఉపయోగముండదు. పాత పట్వారీపోస్టులు రద్దు చేశామంటే, ఈ వి.ఎ.ఓ. వ్యవస్థ పునరుద్ధరించాక వారు పాత పద్ధతిలోని పట్వారీలను మరపిస్తున్నారు. దయచేసి ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలని మనవిచేస్తున్నాను.

తరువాత, మన రాష్ట్రంలో 55,000 మంది గ్రామ సేవకులు ఉన్నారు. మీరు చెప్పిన లెక్క ప్రకారం, ఇందులో 90 శాతం మంది వెనుకబడిన కులాలకు చెందిన వారున్నారు. వీరిని పార్ట్‌టైమ్ వర్కర్స్‌గా పెట్టారు. కాని నిజానికి వీరు పార్ట్ టైమ్ వర్కర్స్ కాదు. వి.ఎ.ఓ., ఎం.ఆర్.ఓ., ఆర్.ఐ.ల వెంట వీరు 24 గంటలూ తిరగాలి. వీరికి జీతం ఒక నెలలో రాదు. వీరికి సరిగా జీతాలు ఇవ్వరు. మూడు నెలలకు ఒకసారి ఇస్తారు. ఎం.ఆర్.ఓ.గారి ఇంటి దగ్గరో, ఆర్.ఐ.గారి ఇంటి దగ్గరో గైర్‌హాజరు అయ్యాడంటే, వారు మస్టర్ వెయ్యరు. వారిని నష్టపరుస్తున్నారు. గత ప్రభుత్వం వారికి ఇచ్చే జీతం 300 రూపాయలు పెంచుతామని చెప్పి కేవలం రు. 100 పెంచారు. వారు పార్ట్ టైమ్ వర్కర్స్‌గా ఉన్నారు. ఆ పని మంచిది కాదని చెబుతున్నాను. వారు 24 గంటలూ పని చేస్తున్నారు. వారిని ఫుల్‌టైమ్‌గా తీసుకోండి.

నేను పది సంవత్సరాలుగా ఈ శాసనసభలో ఉన్నాను. అంతకు ముందు చాలా మంది పెద్దలు ఉన్నారు. నేను మూడవసారి మళ్ళీ ఎన్నికయ్యాను. ప్రతి సందర్భంలో బలహీన వర్గాల అభివృద్ధి కోసం ... జవహర్‌లాల్ నెహ్రూ నాటి నుంచి కూడా మన దేశం వ్యవసాయక దేశం కాబట్టి 80 శాతం మంది ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి జీవించే వారు కాబట్టి భూసంస్కరణలు అత్యంత కీలకమైనవని చెప్పారు. వాటిని ఖచ్చితంగా అమలు పరచాలని చెప్పారు పంచపాండవులలాగా తయారైంది. దాని పరిస్థితి. నేను ఎక్కువ వివరాలు చెప్పను. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు మొట్టమొదట తెలంగాణాలో పోట్లాడి సాధించుకున్న కౌలుదారీ చట్టం ఉంది ఎక్కడా రైతు సాయుధుడై పోరాటం చేస్తే తప్ప భూమి దక్కలేదు.

బూర్గుల రామకృష్ణారావుగారి గవర్నమెంటులో ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. దానికి అనేక తూట్లు వచ్చాయి. ఎక్కడ రైతు తన హక్కుల కోసం పోట్లాటలు చేశాడో అక్కడ మాత్రమే ఈ హక్కులు లభించాయి. ఇంక ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి ఒక చట్టాన్ని తీసుకువచ్చారు దాని ప్రకారం ఎక్కడా ఒక సెంటు భూమి పంచడానికి లేదు దాని తరువాత మళ్ళీ 1973లో దీనిని సవరించి ఒక చట్టాన్ని తీసుకువచ్చారు. దానిని 1975

నుంచి అమలుపరచడానికి పూనుకుంది పి.వి. నరసింహారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మన రాష్ట్రంలో ఈ సవరించబడిన భూ సంస్కరణల చట్టం ప్రకారం దాదాపు మన దగ్గర 22 లక్షల ఎకరాల మిగులు భూమి తేలుతుందని చెప్పారు. ఆ తరువాత దానిని 12,87,000 ఎకరాలకు కుదించారు. అందులో చివరకు వచ్చేటప్పటికి 7,25,000 ఎకరాలకు దిగిపోయింది. కారణం హైకోర్టుకు పోయిన తరువాత, బినామీ ట్రాన్సాక్షన్స్ చెల్లుబాటయున్ హైకోర్టు తీర్పు చెప్పిన తరువాత 7,25,000 ఎకరాలకు ఇది దిగిపోయింది. దీనిపై సుప్రీం కోర్టు మీ ప్రభుత్వం ఉండగా తీర్పు ఇచ్చింది. బినామీ ట్రాన్సాక్షన్స్ చెల్లవు, ఈ సీలింగ్సు చట్టానికి సవరణ తీసుకొచ్చి ఆ భూమిని పేదలకు ఇవ్వాలని సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చింది. మహేంద్రనాథ్‌గారు 1983లో రెవిన్యూ మంత్రిగా ఉన్నపుడు సీలింగు చట్టానికి సవరణ తీసుకొచ్చి, మిగులు భూమిని పంచుతామని చెప్పారు. 1985 తరువాత మేమందరము పదే పదే చెప్పాము. ఈనాటి వరకు దాని అతీ గతీ లేదు. ఈనాడు దాని పరిస్థితి ఎట్లా తయారైందంటే, 7,25,000 ఎకరాలు కూడా పోయి, 5,43,000 ఎకరాలు మాత్రమే పంచినట్లు చెప్పుకున్నారు. మంత్రిగారు చెప్పింది ఏమిటంటే, 5,77,000 ఎకరాలు 1995 జనవరి నాటికి పంచబడిందని వారు ఇచ్చిన వివరాలలో చెప్పారు. 1,75,000 ఎకరాల భూమి విషయంలో డిస్ప్యూట్ ఉందని చెప్పారు. మీరు ఆ సీలింగు చట్టానికి సవరణ తీసుకువస్తే, ఆ సీలింగు చట్టం ప్రకారం .. గత సంవత్సరం ఇక్కడ హైదరాబాదులో ఐ.ఎ.ఎస్. అధికారులూ, పెద్ద మేధావులు వీరందరూ కలిపి ఒక పెద్ద సదస్సు జరిపారు. ఆనాడు మాతోపాటు ఈనాడు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీవారు కూడా వచ్చారు. ఈ భూమి పేదవారిచేతికి రానంతవరకూ 1 20 మ రాష్ట్రంకానీ, దేశంకాని అభివృద్ధి చెందదు ఈనాడు ఇటువంటి భూమిని తీసినట్లయితే దాదాపు 25 లక్షల ఎకరాలవరకూ పంచడానికి అవకాశం దొరుకుతుంది దాదాపు 8 లక్షల కుటుంబాలకు మాగ్జిమమ్ రెండున్నర ఎకరం చొప్పున ప్రభుత్వ నిబంధనలమేరకు పంచవచ్చు, 5 ఎకరాల మెరకగానీ, రెండున్నర ఎకరాల మాగాణిగాని పంచవచ్చును, ఈ విధంగా చూసినట్లయితే ఈ 8 లక్షల మందికి నిరుద్యోగ సమస్య పరిష్కారమవుతుంది దున్నేవారి చేతుల్లోనే భూమి ఉంటుంది, తెలుగు మాగాణి సమారాధన అనే ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగినప్పుడు రామారావుగారు అప్పుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దీనిని ప్రకటించి చల్లపల్లిరాజాగారిది భూమి 3,000 ఎకరాలు పంచడం జరిగింది, ఇది వాస్తవం, మన రాష్ట్రం వ్యవసాయక రాష్ట్రం, దున్నేవాడి చేతుల్లో భూమి ఉన్నట్లయితే వారు చక్కని పంటలు పండిస్తారు, వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది, తద్వారా అనేక పరిశ్రమలు రావడానికి ఆస్కారం ఉంది, దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం అత్యంత కీలకమయినది ఇంతకు ముందు చేస్తామని అన్నారు, అప్పుడు చేయలేదు, తరువాత వచ్చిన ప్రభుత్వం అంతకన్నా చేయలేదు, పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రి అయిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రులందరితో 1991 అక్టోబరు నెలలో సమావేశం జరిపి 31 మార్చి 1992 నాటికి పొలాలను పంచవలసిన అవసరం ఉందని అన్నారు, తరువాత 31 మార్చి, 1992న కూర్చొని పంచాలి అని తీర్మానం చేసుకున్నారు, ఎన్నికలు వచ్చేసరికి ఇదంతా ఎజెండాలో వస్తుంది. కుంభకర్ణుడిలా నిద్రపోయే ప్రభుత్వానికి ఆ సందర్భంలో మాత్రం మెలకువ వస్తుంది, అంటే ఎన్నికల వచ్చేసరికి

భూములు పంచుతామని అంటారు పగటి వేషగాళ్ళు వస్తూ ఉంటారు, వారు చెరువులు పూడ్చిస్తాము బావులు, త్రవ్విస్తామని చెబుతూ ఉంటారు. ఆ విధంగా ఇక్కడ తయారయింది స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 47 సంవత్సరాల్లో జరిగింది ఏమిటని అడుగుతున్నాను. కానీ మేము 5 సంవత్సరాలు ఉన్నామని మీరు అనవచ్చు. మనసు ఉండాలే కానీ అవకాశాలు చాలా ఉన్నాయి. చట్టం తీసుకువచ్చి పంచవచ్చు. ఇప్పటికయినా (కాంగ్రెస్) వారి అడుగుజాడలలో మీరు నడవకుండా, సామాన్య ప్రజలకు పట్టెడు కూడు పెట్టాలని అన్నారు, దానికోసమయినా ఈ భూములను పంచిపెట్టాలని తమ ద్వారా రెవెన్యూ శాఖామాత్యులకు తెలియజేస్తున్నాను. పంచపాండవులు అంటు ముగ్గురని చెప్పి రెండు వేళ్ళు చూపించి చివరకు ఒక్కరే అన్నట్లుగా ఈ భూసంస్కరణల చట్టం తయారయ్యే పరిస్థితి ఉంది. ఇప్పటికయినా ఈ భూసంస్కరణల చట్టాల బూజును దులిపి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఏ ఏ గ్రామంలో ఏ ఏ భూస్వామి వద్ద ఎంత భూమి స్వాధీనంలో ఉందనేది ఒక పుస్తకం ద్వారా మేము ఆనాడు తెలపడం జరిగింది. అప్పుడున్న స్పీకర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి పుస్తకాలు ఇవ్వడం జరిగింది. మహబూబ్‌నగర్‌జిల్లాలో కేసులు కూడా పెట్టడం జరిగింది. ఈ విషయాల్లో రెవెన్యూ అధికారులు, పోలీసు యంత్రాంగం భూస్వాములకు తోడపడడం వల్ల ఏ చర్యా తీసుకోలేదు. నల్గొండ జిల్లాలో కూడా ఎన్నో కేసులు పెట్టారు. ప్రభుత్వ పట్టాలు ఉండి భూస్వాములు ఆక్రమించుకున్న బంజారు భూములు కూడా ఆఖరికి వీరి స్వాధీనంలో లేవు. భూమి పంచాము అన్న దానిలో కనీసం 22 నుండి 25 శాతం వరకూ లబ్ధిదారుల స్వాధీనంలో లేదని చెబుతున్నాను. ఏ ఏ జిల్లాలలో ఎన్ని కేసులు ఉన్నాయో కావాలంటే వివరాలు నేను చెప్పగలను. కాబట్టి ఇప్పటికయినా ప్రభుత్వం పేదలకు న్యాయం జరపడానికి ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. పోలీసులు కానీ, రెవెన్యూ అధికారులుకానీ ఈ భూములకు సంబంధించిన విషయంలో భూస్వాముల కొమ్ముకాయవద్దని దానికై స్పష్టమయిన ఆదేశాలు ఇవ్వవలసిందిగా తమ ద్వారా రెవెన్యూ మంత్రిగారిని కోరు తున్నాను. ఇకపోతే దొంగ డిక్లరేషన్స్ చాలా ఉన్నాయి. జనార్ధన్‌రెడ్డిగారి మంత్రివర్గం ఉన్నప్పుడు ఇదే శాసనసభలో భార్యాభర్తలిరువురి పేర్ల మీద డిక్లరేషన్స్ గురించి అను కోవడం జరిగింది. ఆనాడు మంత్రిగారు ఛాలెంజ్ కూడా చేశారు. దానిని తేలుస్తామని అన్నారు. 9వ శాసనసభ అయిపోయింది. 10వ శాసనసభలో ఉన్నాము. వారి పేరు అందరికీ తెలుసు, నేను చెప్పవలసిన అవసరం లేదు. అది ఈనాటికీ తేలలేదు. ఈ విధంగా ఉన్నవారు చాలా మంది ఉన్నారు. ఈ విషయంలో ప్రభుత్వం ఖచ్చితమయిన నిర్ణయం ఎందుకు తీసుకోవడం లేదు? రామారావుగారు ముఖ్యమంత్రి అయిన వెంటనే ప్రభుత్వ భూములకు సంబంధించినంతవరకు 75 శాతానికి మేము అమ్ముతాము అని అన్నారు. కానీ నా అభిప్రాయం ప్రకారం అమ్మవద్దని చెబుతున్నాను. పేదవారికి భూములు పంచిపెడతా మని వాగ్దానాలు చేశాము కాబట్టి దానిని నిలుపుకోవలసిన అవశ్యకత ఉంది కాబట్టి ఈ విషయం చెప్పడం జరిగింది. ఇక అర్బన్ ల్యాండ్ సీలింగ్ ఒక పెద్ద భాగవతం. ఇది సరిగ్గా అమలుజరగడం 1985లో తెలుగుదేశ ప్రభుత్వం వారు ఈ భూబకాసురులకోసం ఒక్క చట్టం తీసుకువచ్చారు. అందులో 6 జిల్లాలను చేర్చారు (1) రంగారెడ్డి (2) హైదరాబాదు (3) వరంగల్ (4) కరీంనగర్ (5) గుంటూరు (6) విశాఖపట్టణం ఇక్కడ ఉంటే

భూబకాసురుల భూములను స్వాధీనం చేసుకోవాలని కోర్టు కూడా చెప్పడం జరిగింది దీనికి గాను ట్రిబ్యునల్‌ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అందులోని కేసులలో ఒకే ఒక్క కేసుకు తీర్పు వచ్చింది అది వరంగల్ జిల్లాలోని కీ.శే. హయగ్రీవాచారిగారి భార్య పేరుతో అక్రమంగా ఉన్నది. చాలా మంచి తీర్పు వచ్చిందని ప్రజలంతా హర్షించారు అది మా పార్టీ సెక్రటరీగారు వేసినదావా. గత ప్రభుత్వం స్టే ఇచ్చి దానిని ఆదుకోలేదు. ఈ భూబకాసురులు చాలా పెద్ద పెద్ద వారు. ఈ సమావేశాల్లో నేను చెప్పడం కూడా జరిగింది. శ్రీ జలగం ప్రసాదరావుగారు, మాజీమంత్రి కేసు నెం. 32/88, 128/99 కొండా లక్ష్మణ్ బాపూజీగారు కేసు నెం. 61/90, శ్రీమతి విజయనిర్మల, సినిమా యాక్టర్ కృష్ణగారి భార్య కేసు నెం. 120/89. అదేవిధంగా మాగంటి రవీంద్రనాద్ చౌదరీ, శ్రీమతి జయసుధ 120/89, శ్రీ కె. రామచంద్రారెడ్డి, మాజీ ఐ.జి.పి. 39/89, ఎమ్ రామచంద్రారెడ్డి 100/89. శ్రీమతి వెంకటనర్సమ్మ, శ్రీ హయగ్రీవాచారిగారి బార్య, ఎలా ఎన్నో కేసులు నడుస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ట్రిబ్యునల్ జడ్జిలను వరుస క్రమంగా నిర్మాణం చేయాలి అని చెప్పి కాంగ్రెస్ వారు నిర్మాణం చేయలేదు. మేము శాసనసభలో గోల చేస్తే ట్రిబ్యునల్ వేశారు. ఇంతవరకు దానిని పట్టించుకొన్న వారు లేరు. ఖాళీ అయిన పోస్టులను భర్తీ చేసినవారు లేరు. ఆ రకంగా 3490 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. వీళ్ల లెఖ్ఖ ప్రకారం 6745 ఎకరాలు ఈ దురాక్రమణదారుల క్రింద గానీ, విడిగా గానీ ఉంది. మీరు సీలింగ్ అమలు పరుస్తున్నారా? అయిదు ఎకరాల పొలం వరకు అమ్ముకోండని మీరు ఒక జి.ఓ. ఇచ్చారు. ప్రభుత్వం పర్మిషన్ లేకుండా అమ్ముకో వచ్చునని మరొక జి.ఓ. ఇచ్చారు. వందల, కోట్ల రూపాయల ఆస్థులు ఈ రకంగా ఉన్నాయి. పేద వారు గుడిసె వేసుకొంటే మాత్రం వీకి అవతల పారేస్తారు. ఇది ఏ రకమైన సాంఘీక న్యాయం అని అడుగుతున్నాను. ఆ ప్రకారంగా వివరాలు చెపుతూ పోతూ ఉంటే ఇంకా చాలా ఉంటాయి. నవంబరు మాసములో వచ్చిన తుఫాను వల్ల ఆనాడు చాలా నష్టం జరిగింది. దాదాపు 1730 కోట్ల రూపాయల నష్టము సంభవిస్తే ప్రభుత్వం వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది కేవలం 343 -కోట్లు మాత్రమే. ప్రజలను ఉద్ధరించేది కేంద్ర ప్రభుత్వం అని అంటున్నామే కానీ ఏ ఒక్క దానికి స్పందించడం లేదు. ఒక్కపైసా కూడా ఇవ్వడం లేదు. ఈ రాష్ట్ర ప్రభుత్వము మాత్రం 43 కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపు కొంది. మా అంచనా ప్రకారం 1534 కోట్ల పంట నష్టము జరిగితే దాంట్లో 211 కోట్ల దాకా వరదల వల్ల నష్టం సంభవించినది. అసలు కేంద్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పందన లేదు. చివరి నిమిషం వరకు గత రాష్ట్ర ప్రభుత్వం సమాచారం అందించలేదు. కేంద్ర ప్రభుత్వం వారు సమాధానం చెప్పలేదు. దాని గురించి అసలు మాట్లాడడమే లేదు. అలాంటి పరిస్థితులే భవిష్యత్తులో మీరు అనుసరించ కూడదు. మీరు అదే విధంగా పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

1.30 మ.

మిస్టర్ స్పీకర్:- కానీయండి, తొందరగా.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంచి నీటి సమస్య ఉంది. మీరు కేవలం 24 కోట్ల రూపాయలు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు. రాష్ట్రంలో మంచినీటి ఎద్దడిని నివారించుటకు

బోర్లు, మొదలైన వాటికి 845 కోట్ల రూపాయలు అవసరమౌతాయని గత ప్రభుత్వ పంచాయితీరాజ్ మంత్రి శ్రీ శ్రీ శ్రీ గౌరవ సమరసింహారెడ్డిగారు చెప్పారు నేను గౌరవంగా చెపుతున్నాను అంతే. ఈ 845 కోట్ల రూపాయలు ఏ మూలకు సరిపోతాయండీ? దీనికి స్పందన లేదు. ఎం.ఎల్.ఏ.లు ఏ ఏ చోట బోర్లు వేయాలో వ్రాసి పంపినా రెవిన్యూ శాఖ వారు విచారణ చేసి బోర్లు మంజూరు చేయాలని మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే క్రొత్త ఆర్డర్ ఇచ్చారు. గత రెండు మాసముల క్రింద ఆరు బోర్స్ గురించి కలెక్టరుగార్కి వ్రాస్తే కేవలం రెండు బోర్లను వేస్తామని మొన్ననే ఆర్డర్ ఇచ్చారు, ఎం.ఆర్.ఓ. ఈ ఈ ప్రాంతాలలో బోర్స్ అవసరం లేదు అంటున్నారు. ఒక శాసనసభ్యుని యొక్క విలువ అక్కడకు పోయిందా అని అడుగుతున్నాను. ఏమి నీరు లేకుంటే ఇవ్వరా? ఒక శాసనసభ్యుడు చెపితే ప్రభుత్వం వారు అక్కడ బోర్స్ వేయాలని డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంటు బోర్డు మీటింగలో చెపితే ఆచరిస్తున్నారు. కానీ నేడు రెవిన్యూ వారి ఖర్మకు ఎం.ఎల్.ఏ. లను వదిలిపెడితే చేసేది ఏమీ లేదు. మీరు అలానే చేస్తాం అంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు. మంచినీటి సమస్య చాలా తీవ్రమైనటువంటిది. దానిని అరికట్టడానికి శ్రద్ధ తీసుకోవాలని మనవి చేస్తున్నాను. అనేక గ్రామాలలో ఫ్లోరైడ్‌తో కూడిన నీళ్లు వస్తున్నాయి మంచి నీటి గురించి మూడు, నాలుగు మైళ్లు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది. అలాంటి చోట అయినా నీరు ఇవ్వాలి. ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నాను. ఇక వాణిజ్య శాఖకి వస్తే, మంత్రిగారు యువకుడు, చాలా సమర్థుడు, మంచిగా స్టడీ చేస్తారు, చక్కగా మాట్లాడుతారు. కానీ, ఈ వాణిజ్య శాఖ పూర్తిగా అవినీతి మయం అయిపోయింది. వారు ఇచ్చిన లెఖ్ఖల ప్రకారం వాణిజ్య పన్నులు దాదాపు 475 కోట్ల రూపాయలు బాకీ ఉన్నాయని చెప్పారు. ఇది ఎలా ఉందంటే గుర్రం గుడ్డిదైనా దాణాకి మాత్రం తక్కువ ఏమీ లేదు. ప్రజల దగ్గర మంచి పన్నులు వసూలు చేశారు. అయితే వీరి దగ్గర పేరుకుపోయింది ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగుతున్నాను. మీరు ఒక మంచి ఉద్దేశ్యంతో వర్తకులతో ఒక సమావేశం ఏర్పాటు చేశారు, ఆ సమావేశానికి వచ్చిన వర్తకులు మాకు ఈ అవినీతిని ఈ అధికారులే నేర్పుతున్నారు, మీరు అడ్డి తీసుకోండి, మాకు ఇది ఇవ్వండి అని చెపు తున్నారు. మీరు దీని అరికట్టడానికి ఏమి శ్రద్ధ తీసుకొంటున్నారని అడుగుతున్నాను ఈ పన్నులు వసూలు చేయాలని, ప్రజలపై క్రొత్త పన్నులు విధించవద్దని చెపుతున్నాను. మన రాష్ట్రంలో మొత్తం 44 చెక్‌పోస్టులు ఉన్నాయి వీటిలో 31.12.94 వరకు ఎంత డబ్బు వసూలు అయ్యిందో ఒక చిన్న వివరణ కూడా మీరు ఇవ్వలేదు. ఏమీ రిపోర్టు రాదా? ఏ రోజుకి ఆ రోజు రిపోర్ట్ పంపించడం వారికి కష్టమా? అవేవి ఈ సభకి మీరు ఎందుకు చెప్పరని అడుగుతున్నాను. అదే విధంగా అంతర్రాష్ట్ర సరిహద్దు ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్టులు ఏమి చేస్తున్నాయి. అవి ఏమీ ఈ సభకి తెలియచెప్పరు. ఎంత డబ్బు వసూలు చేస్తున్నారో తెలియదు. గత ప్రభుత్వం ఏమి చేసిందో మాకు తెలియదని మీరు అనవచ్చు. పోనీ కనీసం మీరు వచ్చిన తరువాతైనా దీనిని స్ట్రీమ్ లైన్ చేశారా అంటే లేదు. మీరు

1.40 మ. ఇచ్చిన బడ్జెటు చూసుకోండి. 'Government in G.O.Ms.No. 1331, dt. 13.12.1995 has issued orders for setting up to five Integrated Checkposts in the first phase where a team of officers.

13.12.1995 రావాలంటే యింకా చాలా రోజులు వుంది. మాకు అర్థం కాదు. చెక్‌పోస్టులన్నవి 1987 నుంచే వచ్చాయి దీనిని బట్టి అవి సరిగా వుండేట్లు చూసుకోండి. ఇంతకీ అసలవి పనిచేయడం లేదా? ఇప్పటికీ దొంగ బియ్యం అన్నవి మహారాష్ట్ర, తమిళ నాడులకు పోతూనే వున్నాయి. ఈ చెక్‌పోస్టులు సరిగా పనిచేయడం లేదని యిందు మూలంగా తెలుస్తున్నది. ఈ విషయాన్ని వాణిజ్యశాఖా మంత్రిగారు గమనించి తగు శ్రద్ధ తీసుకోవలసి వుంది ఈ విషయాన్ని గమనించవలసిందిగా వారికి తమ ద్వారా తెలియ జేస్తున్నాను. స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్ విభాగానికి సంబంధించినంతవరకూ నిన్న వారు వివరాలు యిచ్చారు. మనకు చాలా డబ్బులు వస్తాయి. మీరు ఆమ్యామ్యాలుగా కాకుండా సరిగా చేస్తే చాలా డబ్బులే వస్తాయి. కనుక మీరు ఖచ్చితంగా ఈ విషయాలలో శ్రద్ధ తీసుకుని డబ్బు రాబట్టుకోవలసి వుంది ఈ రిజిస్ట్రేషన్స్‌ను కంప్యూటర్నైజేషన్ చేయండి.

ఇక అబ్కారీ చట్టం. ఇందులోని మంచి చెడులను మీరు చెప్పారు. ఈ మద్యపాన నిషేధానికి ప్రజల తోడ్పాటు అవసరమనీ, అందుకోసం వారి నుండి సహకారంకోసం ప్రజల నుండే కమిటీలను వేస్తామనీ అన్నారు. మరి మీరు ఇంతవరకూ అది వేయలేదు ఈ విషయంలో దానిని మీరు సమర్థవంతంగా, ఖచ్చితంగా అమలు జరపాలంటే ప్రజల యొక్క అజమాయిషీ ఎంతో అవసరం. ఇక దొంగ సారా తయారుకాకుండా తగు జాగ్రత్తలు మీరు తీసుకోవలసి వుంది అందుకోసం ప్రజల నుండే మీకు సహాయం అవసరం. మీకు ప్రజల నుండే వివరాలను అందించేందుకు ఇన్ఫార్మర్స్ అవసరం ఎంతైనా వుంది. వారికి మీరు ప్రోత్సాహకాలను యివ్వాలి. రక్షణ కల్పించాలి ఆ రకంగా మీరు ప్రజల సహాయ సహకారాలు లేకుండా ఈ విషయంలో మీరు సాధించేదేమీ వుండదని కనుక మీరు శ్రద్ధ వహించవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను. ఆరు డిమాండ్స్ పెట్టిన మీరు నాకు అరగంట కూడా సమయం ఇవ్వలేదు. ఏది ఏమైనా నాకే అవకాశం యిచ్చినందుకు ధన్య వాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

Mr. Deputy Speaker:- Now the House is adjourned to meet again at 8.30 A.M. tomorrow.

(The House then adjourned at 1.44 P.M. to meet again at 8.30 A.M. on Friday, the 7th April, 1995.)

పేజీ·నెం·

1995–96 సంవత్సరమునకు బడ్జెటు (ఆదాయవ్యయ పట్టిక) గ్రాంట్ల కొరకు అభ్యర్థన: .. 726

అభ్యర్థన నెం· V – రెవిన్యూ మరియు జిల్లాల పరిపాలన
అభ్యర్థన నెం· VI – స్టాంపులు, రిజిస్ట్రేషను
అభ్యర్థన నెం·–XXVIII – సహాయం, పునరావాసం
అభ్యర్థన నెం· XXIX – ప్రకృతి వైపరీత్యాల సహాయం
అభ్యర్థన నెం· XLVI – సర్వే, గణాంకములు
అభ్యర్థన నెం· VIII – వాణిజ్య పన్నుల నిర్వహణ
అభ్యర్థన నెం· VII – అబ్కారీ పరిపాలన
అభ్యర్థన నెం· XXX – దేవాదాయ, ధర్మాదాయ శాఖ నిర్వహణ

(ప్రవేశపెట్టబడినవి)